13-12Pg1exHMNWJQEV.qxd:13-12Pg1exHMNWJQEV.qxd 1/1/02 8:20 AM Page 1

మహిళ
గత వారం జీవనం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
13-12-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 312 పేజీలు: 16 వెల: 6.50

## గాఢ నిద్రలో 'ఘాట్' విషాదం

# యాత్రికుల బస్సు పల్టీ

### 9 మంది అక్కడికక్కడే మృతి

### 21 మందికి గాయాలు

బాధితులంతా చిత్తూరు, బెంగళూరు, హైదరాబాద్ వాసులు

చింతూరు సమీపంలోని 'చైనావాల్' వద్ద దుర్ఘటన

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు

మృతుల కుటుంబాలకు రూ. 7లక్షలు, గాయపడిన వారికి 2.5 లక్షల పరిహారం



శుక్రవారం మారేడుమిల్లి ఘాట్‌లో బస్సు పల్టీకొట్టిన దృశ్యం

**చింతూరు డిశంబరు 12 ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో శుక్రవారం తెల్లవారుజామున 37 మంది యాత్రికులతో కూడిన ప్రవేటు బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 9మంది యాత్రికులు ప్రమాద స్ధలంలోనే ప్రాణాలు కోల్పోగా 21 మంది గాయాలతో బయటపడ్డారు. చిత్తూరుకు చెందిన యాత్రికుల బస్సు ఎపి 39,యుయం6543 మారేడుమిల్లి మీదుగా భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దర్శనానికి వెళ్తున్న బస్సు ఘాట్ రోడ్డులో అదుపు తప్పి పల్టీలు కొట్టింది. చింతూరుకు 21 కిలోమీటర్ల దూరంలోని చైనా వాల్ అని పిలువబడే ప్రాంతంలో బస్సు అదుపుతప్పి పైఘాట్ రోడ్డునుండి క్రిందఘాట్‌రోడ్డు వైపు మూడు పల్టీలు >>2



శుక్రవారం విశాఖలో కాగ్నిజెంట్ కార్యాలయానికి భూమిపూజ చేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎంపి భరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు

# ఐటి కేంద్రంగా విశాఖ

### స్టార్టప్ కంపెనీలకు భారీ ప్రోత్సాహం

### 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనమిక్ రీజియన్

### కాగ్నిజెంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్న సిఇఒ

**విశాఖపట్నం, డిసెంబరు 12 ప్రభాతవార్త:** విశాఖలో ఐటీ ఎకో సిస్టం ఏర్పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల విశాఖ ఐటీ కేంద్రంగా అవతరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. 25 వేల మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తికానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణాన్ని కాగ్నిజెంట్ పూర్తి చేసుకోనుంది. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కాగ్నిజెంట్ కార్యకాలపాలు కొనసాగనున్నాయి. >>2

## జల సంరక్షణలో రాష్ట్రం టాప్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతి నిధి:**గ్రామాల్లో జల సంరక్షణకు సంబంధించి 'జల సంచాయ్-జన భాగిదారి' కార్యక్రమం అమల్లో జాతీయ స్థాయిలో ఏపీ మొదటి స్థానంలో నిల్చింది. మిగతా రాష్ట్రాల కంటే అత్యధికంగా ఈఏడాది 4,20,146 పనులు ప్రారంభించి,ఇప్పటి వరకు 2,99,114 పూర్తి చేసింది. మిగతా 1,21,032 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కార్యక్రమం అమలును సమీక్షించిన >>2



కుక్కల దాడిలో గాయపడిన బాలుడు

## చిన్నారిపై కుక్కల దాడి

### పరిస్థితి విషమం

### ఆత్మకూరులో దారుణం

**ఆత్మకూరు, డిసెంబరు 12 ప్రభాతవార్త:** పట్టణంలోని ఇస్లాం పేటలో నివాసముంటున్న అర్షియా పై శుక్రవారం కుక్కల దాడి చేసి తీవ్ర గాయాల పాలు కావడంతో ప్రాణపాయ స్థితిలో ఉన్న ఆ చిన్నారిని వెంటనే ఆత్మకూరు ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు కుక్కలదాడిలో తీవ్ర గాయాలైన చిన్నారికి శరీరంలో దవడ, చెవితోపాటు పలుచోట్ల తీవ్ర రక్తస్రావంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు వెళ్లినట్లు సమాచారం. ఆత్మకూరు పురపాలక సంఘంలో వీధి కుక్కలు, ఆవులతోపాటు >>2

## చిన్న మున్సిపాలిటీలకు 5కోట్ల రుణం

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతి నిధి:** జనాభా లక్ష కంటే తక్కువ కలిగిన పురపాలక సంఘాలకు ఆర్థిక సంస్థల నుంచి ప్రభుత్వం రూ.5కోట్ల చొప్పున రుణం అందించనుంది. క్రెడ్ ఎన్‌హాన్స్‌మెంట్ స్కీం (సీఈఎస్) కింద పదిపురపాలక సంఘాలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. బ్యాంకులు అందించిన రుణాన్ని ఆయా పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు, మార్కెట్‌లు, ఇతర వాణిజ్య సంబంధిత కార్యకలాపాల కోసం వినియోగించుకోవాలి. చిన్న పురపాలక సంఘాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేసేలా ఈ పథకాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాయి. చిన్న పురపాలక సంఘాలకు ఆస్థి పనన్ను,పన్నేతర ఆదాయం తక్కువగా ఉన్నందున వాటి నిర్వహణ కష్టమవుతోంది. నిధుల కొరతతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నారు. >>2

# మీ విజయం స్ఫూర్తిదాయకం

## ప్రపంచకప్ విజేతలైన అంధమహిళల క్రికెట్ జట్టుతో డి.సిఎం పవన్

### ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల నగదు, వారి కోచ్‌లకు రూ.రెండు లక్షల నజరానా

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:**దేశంపట్ల అభిమానం, స్వాభిమానమే మన ఆటగాళ్ళకు విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకుని వస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. క్రీడల్లో రాణించడానికి శారీరక వైకల్యం, అంధత్వం, లింగవివక్ష అడ్డంకి కావు అన్నారు. ఎవ్వరైన ఒక నిర్ణయంతో అడుగులు ముందుకు వేస్తే అది మన చుట్టూ ఉండే సమాజానికి మంచి చేసేదిగా ఉండాలన్నారు. మనకు తెలియకుండానే మన పక్కవారు మన ఎదుగుల కోరుకుంటారని, మన రంగాల్లో గెలుపు సాధిస్తే ఒక్క కుటుంబమే కాదు ప్రపంచం హర్షిస్తుందన్నారు. డీ సీఎం తన క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బంది ఈ భేటీ అయ్యారు ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ.5లక్షల చొప్పున చెక్ ప్రదానం చేశారు. శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళ క్రికెటర్ కీ పట్టు చీర, శాలువాతోపాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమని పవన్ కళ్యాణ్ కొనియాడారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని, మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలు తెలిపారు. ఆమె శ్రీ సత్య సాయి జిల్లా హేమావత్ పంచాయతీ తంబలహట్టి తండాకు చెందినవారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకి చెందిన క్రికెటర్ కరుణకుమారికి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణ మే చర్యలు ప్రారంభించాలన్నారు.



ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో డిసిఎం పవన్

## 18, 19న సిఎం ఢిల్లీ పర్యటన

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతి నిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వపెద్దలతో చర్చలు జరపను న్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగే ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 18వ తేదీసాయంత్రం 6 గంటలకు ముఖ్య మంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అదేరోజు రాత్రి కేంద్రంలోని కొందరు కీలక నేతలు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక 19వ తేదీన రోజంతా ఆయన ఢిల్లీలోనేఉంటారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్రమంత్రులతో వరుస భేటీ లు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధా నంగా రాష్ట్రానికి రావాల్సి న నిధులు, పెం డింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల కు అవసరమైన అనుమతులపై దృష్టి సారించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సి న సహాయం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కోరనున్నారు. దీంతో పలు పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తాయని అధి కార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ లోపల పనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# వెలిగొండ వచ్చే యేడాది పూర్తి

### పనుల రోజువారీ లక్ష్యాలు పెంచాం

### రాష్ట్రజలవనరుల మంత్రి నిమ్మల

**దోర్నాల, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా భూమి పూజ చేసుకున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులు 2026కి పూర్తి చేయాలని పట్టుదలతో పని చేస్తున్నట్లు రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించి టన్నెల్‌లో 18 కి.మీ లోపలి వరకు ఆయన ప్రయాణించి, క్లిష్టమైన లైనింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పుడు జరుగుతున్న పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ వరకు పూర్తి చేయడానికి మరో మూడు నుంచి నాలుగు వేల కోట్లు అవసరమవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఇన్ని పనులు ఉండగా ఈ ప్రాజెక్టు పూర్తయిపోయిందని జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేయడం ఎంత విడ్డూరమో ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో దగాకి మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు మోసం,దగా, జిల్లా రైతులకు తెలియాలనే రైతులతో కలసి సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. 18నెలల కాలంలోనే టన్నెల్స్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. >>2

# జనగణనకు 11,718 కోట్లు

### 2027లో రెండు విడతలుగా లెక్కింపు

### కులగణనకూడా అప్పుడే

### ఉపాధి హామీ పథకం పేరు పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్పు

### కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశవ్యాప్తంగా 2027లో చేపట్టనున్న జనగణనకు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. జనాభా లెక్కల సేకరణతోపాటు కులగణనను కూడా చేపట్టనున్నారు. రెండు విడతల్లో జరుగనున్న జన, కులగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యతన సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ భేటీ వివరాలను కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. 2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టంచేశారు. ఇక బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74 శాతం వరకు ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్నారు. తాజా నిర్ణయంతో బీమా రంగంలోకి వందశాతం ఎఫ్‌డిఐలు రానున్నాయి. పౌర అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యానికి ఉద్దేశించిన బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బొగ్గు గనుల్లో సంస్కరణలకు >>2



# పరకామణి చోరీపై ముమ్మర దర్యాప్తు

### హైకోర్టు ఆదేశాలతో సిఐడి, ఎసిబి రంగంలోకి

### ఇప్పటికే లభించిన సమాచారంతో ఆస్తుల చిట్టా గుట్టురట్టు!

**తిరుమల,డిసెంబరు 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీ కేసులో ఇప్పటికే ముమ్మరంగా దర్యాప్తుచేపట్టి, కీలక నివేదికలు హైకోర్టుకు సమర్పించిన సిఐడికి మరోసారి నిందితుడు రవికుమార్ ఆస్తులపై సమగ్రవివరాలతో విచారణ చేయాలని ఆదేశించడంతో రంగంలోకి దిగుతున్నారు. సిఐడి ,ఎసిబి అధికారులు సంయుక్తంగా నేడు(శనివారం)తిరుపతికి చేరుకునే అవకాశం ఉంది. రెండు శాఖల >>2

13-12pg2exHMNWJQEV.qxd:13-12pg2exHMNWJQEV.qxd 1/1/02 8:27 AM Page 1



# యాత్రికుల బస్సు పల్టీ

>>కొట్టింది. యాత్రికులు అందరు గాఢ నిద్రలో ఉండటంతో చాలా మంది నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు.కారు చీకటి,ఎముకలు కొరికే చలి,ఫోన్ సిగ్నల్ పనిచేయని ప్రాంతం.ఎక్కడ ఏమి ఉందో కనిపించని కారు చీకటి.ఒళ్ళంతా రక్తం,ఒకరి మీద ఒకరు పడిపోయి,ఏం జరిగిందో అర్థం కాక కేకలు వేసుకుంటూ కొందరు గాయాలతో బస్సుఅద్దాలను పగలగొట్టి రోడ్డు మీదకు చేరుకొని ఆహాకారాలు చేశారు.వారు చేసిన ఆహాకారాలు ఆ దేవుడికే తెలియాలి.అటువంటి హృదయ విదారక ఘటన.అదే సమయంలో ఒక గంట తరువాత అటుగా వచ్చిన వాహన దారులు ప్రమాదాన్ని పసిగట్టి సిగ్నల్ ప్రాంతానికి వచ్చి చింతూరు పోలీసులకు సమాచారం అందించారు.అప్పటికే సమయం ఉదయం 5గంటలు దాటింది.ప్రమాదం జరిగి సుమారు 2గంటల తరువాత కాని విషయం బాహ్య ప్రపంచానికి తెలియలేదు.విషయం తెలుసుకున్న చింతూరు పోలీసులు స్పందించి 108కు సమాచారం అందించటంతో తమ బలగాలతో హుటా హుటినా ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. క్షత గాత్రులను చింతూరుకు తరలించారు.చింతూరు ఏరియా ఆసుపత్రి మొత్తం క్షతగాత్రులతో నిండిపోయింది.అప్తులు,కుటుంబ సభ్యులను కోల్పోయిన భాదితుల రోదన వర్ణనాతీతం.చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్,చింతూరు ఎఎస్పీ బొడ్డు హేమంత్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించటానికి శ్రమించారు.ఘటన స్థలంలో మృతదేహాలను అంబులెన్స్‌లో చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ వార్త మీడియాలో చక్కర్లు కొట్టటంతో ఏపీ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్నతాధికారులను ,ముగ్గురు మంత్రులను,యయయల్,ట్రైబల్ కమీషన్‌ను ఘటన స్థలానికి పంపటంతో పాటు క్షతగాత్రులను పరామర్శించి ,వారికి అవసరమైన మెరుగైన వైద్యం అందించటానికి పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించింది.బస్సు ప్రమాదం పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోడి విచారం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంత్రులు ,ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి భాధితులను పరామర్శించటంతో పాటు వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి,రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిలు ఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.అనంతరం చింతూరు ఏరియా ఆసుపత్రికి చేరుకొని క్షత గాత్రులను పరామర్శించి అండగా ఉంటామని,మెరుగైన వైద్యసేవలు అందిస్తామని,చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.మీడియాతో హోమ్ మంత్రి,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ॥5లక్షలు,గాయపడ్డవారికి రూ॥2లక్షలు ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని,కేంద్రం తరపున మృతుల కుటుంబాలకు మరో రూ॥2లక్షలు,క్షతగాత్రులకు కేంద్ర తరపున రూ॥50వేలు అందజేస్తామని ప్రకటించారు.మృతదేహాలకు పంచనామా నిర్వహించి ఐదు అంబులెన్స్‌ల్లో మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలిస్తామని, గాయపడ్డవారికి వారి పరిస్థితి నిలకడగా ఉండటంతో చిత్తూరుకు తరలించి అక్కడి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యసేవలు అందేలా చూడటంతో పాటు వారి వారి కుటుంబాలను కలిపేలా ప్రభుత్వం భాద్యత తీసుకుంటుందని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని,మంచు కారణంగా ప్రమాదాలు జరుగుతున్న రీత్యా రాత్రి 10గం॥ల తరువాత ఘాట్



శుక్రవారం క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్‌రెడ్డి, గుమ్మడి సంధ్యారాణి

రోడ్డులో తెల్లవారు ఉదయం వరకు వాహనాలు నిలిపివేస్తామని తెలిపారు. ప్రభుత్వం, అదికారులు, వైద్యాధికారులు, స్థానికులు, మీడియా స్పందించిన తీరు పట్ల క్షతగాత్రులు హర్షం వ్యక్తం చేశారు.బాధితులను వారి సొంత జిల్లా చిత్తూరుకు తరలించటానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశాలు జారిచేశారు.

ఘటనకు సంబంధించి భాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6వ తేదిన చిత్తూరునుండి 32 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లు,ఇద్దరు వంటవాళ్ళు, ఒక ఆర్గనైజర్‌తో కలిపి మొత్తం 37 మందితో బస్సు బయలు దేరింది. చిత్తూరునుండి బయలుదేరిన యాత్రికుల బస్సు అమరవతి, కోట్టప్పకొండ, మంగళగిరి, బెజవాడ కనకదుర్గమ్మ, ద్వారకా తిరుమల, భీమ వరం, పాలకొల్లు, అంతర్వేధి, ద్రాక్షరామం, సామర్లకోట, పితాపురం, అన్న వరం, సింహాచలం, అరసవెల్లి, శ్రీకూర్మం,అరకులోయ వరకు దర్శనాలు పూర్తి చేసుకోని శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకోని భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామిని దర్శనం చేసుకోని శ్రీశైలం మీదుగా మళ్ళి చిత్తూరుకు తిరుగు ప్రయాణం కావాల్సి ఉంది.ఈ నేపథ్యంలోనే అరకు నుండి రాత్రి 11గంట ప్రాంతంలో మారేడుమిల్లి చేరుకున్న వీరి బస్సు మార్గ మద్యలో వంటలు చేసుకోని తిని తెల్లవారుజామున భద్రాచలంకు బయలుదేరారు.అల్ప ఉష్ణోగ్రతలకారణంగా విపరీతమైన మంచు కురుస్తుంది.మరో ఆరు కిలోమీటర్లు వాళ్ళు ప్రయాణం పూర్తి చేస్తే ప్రమాదకరమై మలుపులు, ఘాట్ రోడ్డు దాటవచ్చు.అంతలోనే మృత్యువు ప్రమాదం రూపంలో పొంచి ఉండి చైనావాల్ మలుపుకు పై మలుపు నుండి బస్సు అదుపు తప్పి కొండమీద నుండి పల్టీలు కొట్టుకుంటూ జారి పోయింది.అదృష్టం బాగుండి ఒక చెట్టు బస్సును ఆపివేయటంతో 9మంది ప్రాణాలు కోల్పోయి పెనుప్రమాదం తప్పింది.అదే చెట్టు బస్సును ఆపి ఉండకుంటె మృతుల సంఖ్యను ఊహిం చలేం. ఘటన స్థలాన్ని చూస్తె ఒళ్లు జలదరిస్తుంది.అటువంటి ప్రమాదంలో మిగిలిన వారు గాయాలతో బయట పడటం అదృష్టమే.

**మృతుల వివరాలు:**1.సైలా రాణి(64) తెనాలి, 2.శ్యామల(50) తిరుపతి. 3.పి.సునంధా(50) పలమనేరు, 4.శశశంకర్‌రెడ్డి (52),. 5.యస్.వి. నాగేశ్వర రావు(50) చిత్తూరు.,6.కావేరి క్రిష్ణ(55) రామలయం నగర్ బెంగుళూరు,. 7.శ్రీకళ(62) గిరింపేట .చిత్తూరు,.8.దొరబబాబు(55) మురుగంపేట, చిత్తూరు,. 9.క్రిష్ణ కుమారి (50) కె.ఆర్.పురం బెంగళూరు.

**క్షతగాత్రుల వివరాలు:**1.వై.వెంకటనర్సింహారెడ్డి.2.పాపర రమేష్‌బాబు. 3.యస్.కె.ముంతాజ్‌బేగం. 4.రాషిరెడ్డి మధుమతి. 5.బోజ్జ పద్మజా. 6.పి.మధు శ్రీను.7.టి.చంద్రగోపాల్‌రెడ్డి. 8.పోకల ప్రసాద్.9. అషరఫ్ 10.స్మర్ణలత.11.టి.గోపి రెడ్డి.12.టి.రమణమ్మ.13.పి.విజయమ్మ. 14.కె.రామ స్వామిపిళ్ళె. 15.కె.రుక్మిణిపిళ్ళె.16.కె.ఉషారాణి.17.కల్లూరిప్రత్యుష. 18.యస్. అమ్ములాబాయ్.19. వై.వెంకట నర్సింహారెడ్డి.20.పాపర జహరీ. 21.కె.నళిని,. 22.బి.భారతమ్మ,.23.సిహెచ్ చందర్‌రెడ్డి.24.టి.గోపిరెడ్డి. 25.వి.కుమారి. 26.యం.సునీత రామచంద్రం,.27.టి.వెంకటలక్ష్మి. 28.వజ్రం.

# బస్సు ప్రమాదంపై సిఎం, డిసిఎం దిగ్భ్రాంతి

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎంవో కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. భద్రాచలం నుంచి అన్నవరానికి వెళుతున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై చంద్రబాబు విచారాన్ని వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బస్సులో మొత్తం 37 మంది ప్రయాణికులు ఉన్నారని, పలువురు మృతి చెందగా, గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు తెలిపారు.ఉన్నతాధికారులు తక్షణం ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఈ ఘటనపై ఎక్స్‌వేదికగా ఆయన స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నాను. ఈ దుర్ఘటనలో 22 మంది గాయపడ్డారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని పవన్ తెలిపారు.

## జనగణనకు రూ.11,718 కోట్లు

>> కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజన'గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పనిదినాల సంఖ్యను 100 నుంచి 120 రోజులకు, ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240లకు పెంచింది. అలాగే భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**కొబ్బరికి మద్దతు ధర పెంపు**

కొబ్బరి కనీస మద్దతు ధర పెంపును ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది. ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ మిల్లింగ్ కొబ్బరికి క్వింటాల్‌కు రూ.12,027గా నిర్ణయించింది. బాల్ కొబ్బరిని క్వింటాల్‌కు రూ.12,500గా మద్దతు ధర నిర్ణయించారు. ఇది గత సీజన్‌తో పోలిస్తే మిల్లింగ్ కొబ్బరికి క్వింటాల్‌కు రూ.445,బాల్ కొబ్బరికి క్వింటాల్‌కు రూ.400 పెంచారు. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయంతో కొబ్బరి రైతులకు లాభదాయకమైన రాబడి పెరగడంతోపాటు, కొబ్బరి ఆధారిత ఉత్పత్తులకు పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్ నేపథ్యంలో సాగును విస్తరించడానికి, ఇది దోహదపడుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# రాష్ట్రం టాప్

>> కేంద్ర ప్రభుత్వం మొదటి పది రాష్ట్రాలను ఎంపిక చేసింది. వాటిలో ఏపీ మొదటి స్థానంలో నిలిచినట్లు రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు గురువారం వెల్లడించారు. భూగర్భ జలాల పెంపుదల కోసం గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వారు వివరించారు. బీహార్,గుజరాత్‌లు వరుసగా రెండు,మూడు స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. కాగా,గ్రామ,స్వరాజ్‌అభియాన్ కార్యక్రమం అమల్లోనూ జాతీయస్థాయిలో ఏపీ మొదటి స్థానంలో నిలిచినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# రాష్ట్రంలో పెరుగున్న చలి తీవ్రత

**విజయవాడ,డిసెంబరు 12,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను చలి గజగజలాడిస్తోంది. ఏజెన్సీతోపాటు మైదాన ప్రాంతాల్లోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. బుధవారం రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో కనిష్ట ఉష్ణోగ్రత 3.2 డిగ్రీలుగా నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే అత్యల్పం.మరో వైపు అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడలో 3.6,అరకులోయ-3.9, ముంచంగిపుట్టు-4.4,హుకుంపేట-5.4,చింతపల్లి-6.5,పాడేలు-6.7,పెదబయలులో 7.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి 'డాక్టర్ ఆళ్ళ అప్పలస్వామి' తెలిపారు. ఉష్ణోగ్రతలు క్షీణిస్తుండటంతో పంట పొలాల వద్ద మంచుగడ్డలు పరుచుకొని తెల్లటి పొరలు ఏర్పడుతున్నాయి. ఒడిశా,తెలంగాణ,కర్ణాటక తదితర రాష్ట్రాల్లో చలిగాలులు వీచే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. వీటి ప్రభావంతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చలి తీవ్రత పెరగనుంది. కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇక చలి తీవ్రత కోస్తాంధ్రలోను అధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 9 నుంచి 11 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నట్లు సమాచారం.

# వెలిగొండ వచ్చే యేడాది పూర్తి

>> ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్యను పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామని ఆయన అన్నారు. ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలుపెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామన్నారు. తీగలేరు కెనాల్ కు సంబంధించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టామన్నారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు కొత్త లక్ష్యాలు నిర్దేశించి వేగంగా చూస్తున్నామన్నారు. కూటమి హయాంలో పనుల పురోగతి ఇలా ఉండగా వెలిగొండ ప్రాజెక్టు కు ఉత్తుత్తి ప్రారంభం చేసి, జాతికి అంకితం చేసిన జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోయాడన్నారు .ఆర్ధిక పరిస్థితి సహకరించకపోయినా, జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారని ఆయన సోదాహరణంగా చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి, పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు అనుక్షణం మమ్మల్ని ప్రోత్సహిస్తూ పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ముందు నిర్ణయించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. 2026 నాటికి వెలిగొండ పూర్తి చేసి నల్లమల సాగర్‌ను కృష్ణాజలాలతో నింపుతామని ఆయన స్పష్టం చేశారు.



అండమాన్‌లో శుక్రవారం వినాయక్ దామోదర్ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా, మోహన్ భగవత్ తదితరులు

# గ్లోబల్ ఎకనమిక్ హాబ్‌గా విశాఖ రీజియన్

## 7 గ్రోత్ డ్రైవర్స్, 10పాలసీలతో విఇఆర్ అభివృద్ధి ప్రణాళికలు

## 2032కల్లా 135 బిలియన్ డాలర్ల ఎకానమీ, 30 లక్షల ఉద్యోగాలు లక్ష్యం

## విఇఆర్ అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబరు 12 ప్రభాతవార్త:** సమగ్ర ప్రణాళికతో విశాఖ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్) ను గ్లోబల్ ఎకనమిక్ హాబ్ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. పరిశ్రమలు, ఐటీ, టూరిజం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతులు.. ఇలా అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు. విశాఖను మురికి వాడలు లేని నగరంగా తీర్చిదిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని అధికారులకు సీఎం సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా 3ఎకనమిక్ రీజియన్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై తొలిసారి విశాఖలో శుక్రవారం మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధి, రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర రంగాలకు సంబంధించి 49 ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. 2024లో 52 బిలియన్ డాలర్ల జీడీపీతో ఉన్న వీఈఆర్‌ను 2032 నాటికి 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో వీఈఆర్ అభివృద్ధి చేద్దామని, దీంతో 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. వీఈఆర్ మాస్టర్ ప్లాన్ సమర్ధంగా అమలు చేస్తే 2047 నాటికి 750 నుంచి 800 బిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవచ్చన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రానున్న 3నెలల్లో ఏం చేయాలనే దానిపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.'విఇఆర్ కోసం వాణిజ్య పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పర్యాటకం, ఐ అండ్ ఐ, ఆర్ అండ్ బీ, ఐటీఈ అండ్ సీ, వ్యవసాయం, అటవీ, వైద్యారోగ్యం, విద్య, నైపుణ్య శిక్షణ, విద్యుత్ ఇలా శాఖల వారీగా విడివిడిగా యాక్షన్ ప్లాన్ రూపొందించారు. అవసరానికి మించి డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించకుండా ఐటీ, ఏఐ సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి" అని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. విభిన్న పంటల సాగుకు విశాఖ రీజియన్ ఎంతో అనుకూలంగా ఉంటుందనీ ఆయిల్ పామ్‌ను ప్రోత్సహిస్తూనే అంతర పంటలుగా కోకో, అరటి, మిరియాలు వంటి పంటలను పండించేలా చూడాలనీ సీఎం అన్నారు.

**ప్రత్యేక పర్యాటక కేంద్రంగా విశాఖ**

కైలాసగిరి నుంచి భీమిలి వరకు 40 చదరపు కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని రాష్ట్ర పర్యాటకానికి కోర్ సిటీగా అభివృద్ధి చేయాలని మాస్టర్ ప్లాన్‌లో రూపొందించారు. ప్రధానంగా 5 బీచ్ ఫ్రంట్‌లు, వరల్డ్ క్లాస్ థీమ్ పార్క్,వాటర్ స్పోర్ట్స్ హాబ్‌లతో అంతర్జాతీయ టూరిజం కేంద్రంగా విశాఖను తీర్చిదిద్దనున్నారు. కైలాసగిరి మాస్టర్ ప్లాన్ కింద మెగా రీ డిజైన్‌కు శ్రీకారం చుట్టనున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్రతో పాటు సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు, 9 జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

# ఐటి కేంద్రంగా విశాఖ

>> ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్ క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఇన్ హౌస్ కంపెనీగా ఉన్న కాగ్నిజెంట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోంది. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కలకత్తా, పుణెలో కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయి. ఇప్పుడు విశాఖకూ కాగ్నిజెంట్ అడుగుపెట్టింది. హ్యాపెనింగ్ సిటీ విశాఖకు రావాలని కాగ్నిజెంట్‌ను ఆహ్వానించాం. త్వరలో 25 వేల మందితో పనిచేసే కేంద్రంగా కాగ్నిజెంట్ త్వరలోనే తయారు కావాలి. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కాగ్నిజెంట్‌లో 85శాతం మంది భారతీయులే. ఆ సంస్థ సీఈఓ కూడా భారతీయుడే కావటం విశేషం. భవిష్యత్తులో విశాఖ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలి. ప్రపంచవ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా కాగ్నిజెంట్ ఎదుగుతోంది. గతంలో హైదరాబాద్‌లో నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. 3 దశాబ్దాల క్రితం చేసిన విజన్ తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం ఇస్తున్నారు. 1995లో వచ్చిన ఇంటర్నెట్ రివల్యూషన్‌తో పాటు ఐటీ ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకున్నాం. అందుకే ఐటీకి బ్యాక్ బోన్‌గా భారతీయులు నిలిచే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ఏఐ విషయంలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని భావిస్తున్నాం. ఆ దిశగానే ఏఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా తయారవుతోంది." అని సిఎం వెల్లడించారు.

**బెస్ట్ కనెక్టివిటీ... మోస్ట్ లివబుల్:** "విశాఖ నగరానికి బెస్ట్ కనెక్టివిటీ ఉండడంతోపాటు... మోస్ట్ లివబుల్ సిటీగా ఉంది. భోగాపురం విమానాశ్రయం, మెట్రో లాంటి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు వస్తాయి. ప్రపంచంలోనే మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా విశాఖ రూపుదిద్దుకుంటుంది. నౌకాదళ కేంద్రం నుంచి టూరిజం కేంద్రంగా, ఇప్పుడు టెక్ సిటీగా విశాఖ ఎదిగింది. కాగ్నిజెంట్‌తోపాటు 8 సంస్థలకు ఇవాళ భూమి పూజ చేశాం. గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయి. ఎకరా భూమి 99 పైసలకే ఐటీ కంపెనీలకు ఇవ్వటం ఓ గేమ్ ఛేంజర్. గుజరాత్‌లో టాటా నానో కారు తయారీ కేంద్రానికి కూడా 99 పైసలకే ఎకరా చొప్పున భూమి ఇచ్చారు. ఇటీవలే భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూల ద్వారా రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అలాగే ఎస్ఐపీబీల ద్వారా మరో రూ .8.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు కాబోతోంది.రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్లు ప్రపంచస్థాయి ఉత్పత్తులు తయారు చేస్తున్నాయి.పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ఎస్క్రో ఖాతాను పెడుతున్నాం. ఈ తరహాలో ఆలోచించే ప్రభుత్వాలు ఉండవు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్‌లకు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను కూడా రూపొందిస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది." అని సిఎం చంద్రబాబు వివరించారు

**8 వేలు కాదు... 25 వేలు:** కాగ్నిజెంట్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆ సంస్థ సిఇఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. విశాఖ కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. 8 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వంతో కాగ్నిజెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందుగా రవికుమార్‌తో సిఎం చంద్రబాబు కొద్దిసేపు సంభాషించారు. 8 వేల ఉద్యోగాలు కాదని, విశాఖ క్యాంపస్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని కోరాగా సిఇఓ అంగీకరించారన్నారు.

**మరో 8 సంస్థలకు శంకుస్థాపనలు:** కాగ్నిజెంట్ సంస్థతో పాటు త్వరలోనే విశాఖ నుంచి మరికొన్ని సంస్థలు కూడా కార్యాకలాపాలు మొదలు పెట్టనున్నాయి. వీటిల్లో కొన్నింటికి శుక్రవారం నాడే శంకుస్థాపనలు జరిగాయి. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్జ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ వంటి సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాత వార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఓ దళారిగా మారి వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని సీనియర్ నేత, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మండి పడ్డారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శింగనమల నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను వైసీపీ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ యజ్ఞంలా కొనసాగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటు వేసిన వాళ్లు కూడా సంతకాల సేకరణలో పాల్గొన్నారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి గతంలోనే 5 మెడికల్ కళాశాలల్లో తరగతులు ప్రారంభించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తన వర్గీయులకు మేలు చేకూర్చడం కోసం కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు.

# చిన్నారిపై కుక్కల దాడి

>> పట్టణ ప్రజల్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాయి రోడ్ల పైన ఆవులు పురవీధుల్లోకి వెళితే కుక్కల బెడదతో పట్టణ ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారు వీధి కుక్కలను పట్టుకోవాలని వరుసగా ప్రజల పై పిచ్చికుక్కలు దాడి చేస్తున్న విషయాన్ని ఇదివరకే పురపాలక సంఘం అధికారులకు ఎన్నిసార్లు ప్రజలు చెప్పినా చలనం లేకుండా పోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ పలువురు ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పట్టణంలో వరుసగా వీధి కుక్కలు, పిచ్చికుక్కలు దాడి చేసిన సంఘటనలో ఎంతోమంది చిన్నారులు ప్రజలు ఇప్పటికీ కోలుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి కుక్కల బారినుంచి భయాందోళన గురవుతున్న ప్రజలకు విముక్తి కల్పిస్తారా లేక చిన్నారిపై జరిగిన కుక్క దాడిని దృష్టిలో ఉంచుకొని ప్రాణాలు పోయినా మాకు ఎలాంటి సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా అనే వేచి చూడాల్సి ఉంది పట్టణంలో ఇస్లాం పేటలో చిన్నారిపై జరిగిన కుక్క దాడిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అధికారుల తీరుపై అగ్రహంతో రగిలిపోతున్నారు.

# 5 కోట్ల రుణం

>> ఇలాంటి పురపాలక సంఘాల కోసం 25 ఏళ్ళ క్రితం నాటి కేంద్ర ప్రభుత్వం సమగ్ర చిన్న, మధ్య తరహా పట్టణాల అభివృది (ఐడీఎస్‌ఎంటీ) పేరుతో ప్రత్యేక కార్యక్రమం అమలు చేసింది. ఇదే తరహాలో తాజాగా సీఈఎస్‌ను ప్రవేశపెట్టారు. హడ్కో గ్యారెంటీతో వివిధ జాతీయ బ్యాంకుల నుంచి మున్సిపాలిటీలకు రుణాలు అందించనున్నారు. ఈ ప్రతిపాదనలకు నెలాఖరులోగా కేంద్రం ఆమోదం లభిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.

# పరాకామణి చోరీపై ముమ్మర దర్యాప్తు

>> ఉన్నతాధికారుల బృందం వచ్చినా వేర్వేరుగా వారివారి స్థాయిల్లో ఈ కేసు విచారణ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ ఇప్పటికే తిరుపతిలో సిద్ధంచేసుకుంటున్నారు. 2023 ఏప్రిల్ 29న చోరీ జరిగి తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైతే ఆ తరువాత ఎన్నో కీలకమలుపులు, పలు పరిణామాలతో చివరకు జులైలో లోక్‌అదాలత్‌ద్వారా కేసు రాజీచేసుకోవడం వరకు జరిగిన పరిణామాలన్నీ సిఐడి వివరాలు సేకరించింది. ఈ వివరాలతో 920 అమెరికన్ డాలర్లు విలువ సుమారు లక్షల రూపాయలుగా చోరీ చేస్తే 14కోట్ల రూపాయలు ఆస్తులను టిటిడి బోర్డు పెద్దలు టిటిడికి గిఫ్ట్‌డీడ్‌లుగా స్వీకరించడం పెద్ద తతంగమనేది సిఐడి కీలక నివేదిక. దీంతో హైకోర్టు ధర్మాసనం మళ్ళీ రవికుమార్ ఆస్తులపై సమగ్రంగా విచారణ చేయాలని ఆదేశాలతో రెండవదఫా సిఐడి,ఏసిబి సిద్ధమయ్యారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణిలో విదేశీ కరెన్సీ చోరీచేసిన ఘటన మాత్రం సంచలనంగా మారింది. గత తొమ్మిదినెలలుగా ఈ కేసు హైకోర్టు ఆదేశాలతో విచారణ సాగుతోంది. నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం ఆదేశించడంతో ఇప్పుడు విదేశీ కరెన్సీ చోరీలో పాత్రదారుడ్ని తప్పించిన ఘటనలో .రాజీచేసిన కీలకం లో సూత్రధారులెవరనేది తేల్చేపనిలో ఆస్తుల వివరాలు తేల్చాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు. మొత్తం మీద నిందితుడి ఆస్తుల చిట్టా గుట్టు విప్పితే ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయి,ఎందరు ఏమేరకు లబ్ధిపొందారనేది తేలనుందనే భయం అటు టిటిడి వర్గాల్లో ఇటు పోలీస్‌వర్గాల్లో పీడిస్తోంది. అప్పట్లో జరిగిన ఈ కేసు విచారణ, పూర్తిస్థాయి దర్యాప్తు చట్టపరంగానే సాగించారా!లేక ఏదేని అక్రమాలు చోటుచేసుకున్నాయా అనేది ఇప్పుడు ఆసక్తికర పరిణామంగా మారింది. అంతేగాక 2023 ఏప్రిల్ 29న పరకామణి భవనంలో నిఘాలో ఉన్న పూర్వ ,దివంగత ఏవిఎస్ఓ వై.సతీశ్‌కుమార్ కీలకం. అయితే ఆయన గత నెలలో తిరుపతికి విచారణకు హాజరయ్యే సందర్భంలో తాడిపత్రి సమీ పంలో రైల్వేపట్టాలపై అనుమానాస్పదంగా మృతి చెందడంసంచలనమే. దీనిపై కూడా ఆయన పోస్టుమార్టమ్ రిపోర్టు సీల్డుకవర్‌లో హైకోర్టుకు సిఐడి సమర్పించనుంది. వేలరూపాయలు జీతం తీసుకునే నిందితుడు వందలకోట్ల రూపాయలు ఆస్తులు ఎలా ఆర్జించాడు,కూడబెట్టాడనేది సిఐడి,ఏసిబి విచారణలో భాగంగా ఐటి,ఇడికి సమాచారం ఇవ్వనున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించారనేది గుప్పు మన్న ఆరోపణలు. మరీ ఇప్పుడు ఏం తేలనుందనేది మాత్రం త్వరలోనే గుట్టువీడనుంది.

## వారం - వర్జ్యం

13-12-2025, శనివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
నవమి సా.4.41
హస్త పూర్తి, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.3.06-4.52
దు.ఉ.6.28-8.01
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఎంతో కాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కారమవుతాయి. వస్తు కొనుగోలు.

**వృషభం :** విద్యా వాణిజ్య రంగములలో, ఆర్ధిక విషయాలలో ప్రోత్సాహకర వాతావరణము సమకూరుతుంది.

**మిథునం:** విరాళములు, చందాలు, ఋణాలు, పన్నులు వీటి విషయాలలో ఒత్తిడి రావచ్చు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** అతిథి మర్యాదలకు అధిక ఖర్చులు చేస్తారు. సన్నిహితుల నుండి రహస్యసమాచారము అందుకుంటారు.

**సింహం:** మీ కార్యక్రమములకు, సంతానము యొక్క అభివృద్ధికి ఆటంకములను కల్పించే యత్నములు జరుగును.

**కన్య :** ముఖ్యముగా మీ ప్రతిష్టను దెబ్బతీసే యత్నములు అధికము కావచ్చును. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**తుల :** ఆత్మీయులు, శ్రేయోభిలాషులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటా బయటా అనుకూలము.

**వృశ్చికం:** ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రము ముప్పులేదు.

**ధనుస్సు:** ఋణ సంబంధమైన చికాకులు తీరతాయి. కోర్టు వ్యవహారములు మీకే అనుకూలము. కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం:** బంధువులకు సంబంధించిన కొన్ని వ్యవహారములను పర్యవేక్షించవలసి వస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** గృహములోని ఖర్చులను తగ్గించుటకు చేసే యత్నములు అను కూలించవు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం :** మీతో విభేదించిన సోదర వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-12Pg3exHMNWJQEVK.qxd:13-12Pg3exHMNWJQEVK.qxd 1/1/02 8:21 AM Page 1



## ఎపిలో 6.91 లక్షల ఎంఎస్ఎంఇ యూనిట్లకు రూ.21,702 కోట్ల క్రెడిట్ గ్యారెంటీ

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఆరేళ్లలో 6.91 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్లకు రూ.21,702 కోట్ల క్రెడిట్ గ్యారెంటీ ఇచ్చినట్లు కేంద్ర ఎంఎస్ఎంఈ సహాయమంత్రి శోభాకరంద్లాజే తెలిపారు. లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ బస్తిపాటి నాగరాజు, బీకే పార్థసారథి అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీగా తలసరి 55 లీటర్ల నీరు అందని నివాస ప్రాంతాలు 19,115 ఉన్నట్లు జలశక్తిశాఖ సహాయమంత్రి వి. సోమన్న తెలిపారు. లోక్‌సభలో వైఎస్సార్సీపీ సభ్యులు మిథున్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్‌సిటీ పథకం కింద ఎంపికయిన 4 నగరాల్లో రూ.5,739 కోట్ల విలువైన 249 ప్రాజెక్టులు పూర్తయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి టోకన్‌సాహు తెలిపారు. ఇంకా రూ.850 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు.



ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో 2025 ప్రారంభసభలో మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి..

# రాష్ట్రంలో పెట్టుబడులకు సువర్ణావకాశం

### రాష్ట్ర సమాచార మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం అనుకూలంగా ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.ఈ అవకాశాన్ని పెట్టుబడిదారులు అందిపుచ్చుకుని పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలన్నారు.ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో మూడు రోజుపాటు నిర్వహించే ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో 2025 ను శుక్రవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టేవారి కోసం సింగిల్ విండో ద్వారా 21 రోజుల లోపుగానే అనుమతులు ఇస్తుందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆయన ప్రతినిధిగా బిజినెస్ ఎక్స్ పో 2025 కు హాజరుకావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వ్యవస్థ, విజనరీ లీడర్ షిప్ కారణంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ బిజినెస్ నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. పరిశ్రమలు స్థాపనకు పెట్టుబడిదారులు ఆలోచన చేయగానే వారి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా వారికి మార్గనిర్దేశానికి సింగిల్ విండో విధానంతో ప్రభుత్వం చురుగ్గా అనుమతులు ఇస్తుందన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూరగొనటం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. క్వాంటం సాంకేతికతలో రాష్ట్రం విప్లవాత్మకమైన ముందగుడు వేసిందని, ముఖ్యంగా దేశంలోనే మొట్టమొదటగా క్వాంటం కంప్యూటర్‌ను స్థాపించబోయే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం గర్వంగా ఉందన్నారు.

# తిరుపతి సమాచారం

## త్వరలో 60 టిటిడి ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలు

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న తరహాలో టిటిడి ఆధ్వర్యంలోని 60 ఆలయాల్లో భక్తులకు నాణ్యతతో రుచిగా అన్నప్రసాత వితరణకు టిటిడి కార్యాచరణ సిద్దంచేసింది. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతోంది. తిరుమలలో రోజుకు రెండు లక్షలమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీచేస్తోంది. ఇప్పుడు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో60ఆలయాలలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనుంది. ఇందుకు ధార్మిక సంస్థలు,మఠాలు ముందుకు వచ్చే వారితో అవగాహన చేసేందుకు టిటిడి చర్యలు చేపట్టింది.



## స్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం సినీనిర్మాత అశ్వనీదత్, మాజీ సిఎండి కెవిరావు, దర్శకుడు కెవి విజయేంద్రప్రసాద్, తమిళనటి పావనిరెడ్డి, బిగ్‌బాస్ తమిళ్‌సీజన్ 5 ప్రియాంకదేశ్‌పాండే వేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అనామకులు కొండ దిగాల్సిందే!

### - యాచకులు ,అనధికారవ్యక్తులను తరలించినపోలీసులు

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగం వాటిల్లేలా, ప్రశాంతతకు అవాంతరాలు కలిగించేలా వ్యవహరిస్తున్న యాచకులు, అనామకులను కొండపైనుండి తరలించేందుకు తిరుమల పోలీసులు, విజిలెన్స్ సంయుక్తంగా చర్యలుచేపట్టింది. తిరుమలను పూర్తిస్థాయిలో భక్తివాతావరణం ఉట్టిపడేలా, ప్రశాంతతనెలకొల్పేలా పోలీసులు, టిటిడి విజిలెన్స్ చర్యలు చేపట్టేలా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు కార్యాచరణ రూపొందించారు.దీనిపై తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర నేతృత్వంలో పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం కొండపై నందకం, సిఆర్ఒ, వరాహస్వామి విశ్రాంతి భవనాలు, కల్యాణకట్ట, ఎస్టీషాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో దీర్ఘకాలంగా అక్రమంగా అనధికారికంగా తిష్టవేసి పలుచోట్ల బసచేస్తున్న వారిని కనిపెట్టారు. మొత్తం 48మందిని తిరుమల నుండి తరలించారు.



## రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏర్పాటు చట్టబద్ధతను తేల్చాలంటూ హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏర్పాటు చట్టబద్ధతను తేల్చాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బోర్డు ఏర్పాటు ఛైర్మన్ ఎన్నికను ప్రశ్నిస్తూ కడప జిల్లాకు చెందిన న్యాయవాది షేక్ ఆరీఫ్ పిటిషన్ వేశారు. వక్ఫ్ యాక్ట్ ప్రకారం బోర్డులో ఎన్నికైన సభ్యుల సంఖ్య నామినేటెడ్ మెంబర్స్ కంటే ఎక్కువ ఉండాలన్నారు. కొత్త చట్టంలో ముగ్గురు సభ్యులే ఎన్నికవుతారని, ఎనిమిది మంది నామినేట్ అవుతారని, ఇది చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందన్నారు. ఎమ్మెల్యే కోటా కింద సభ్యులను ఎన్నుకోవాలనే నిబంధనకు బదులుగా ప్రభుత్వమే నామినేట్ చేసే విధానం చెల్లదని ప్రకటించాలని కోరారు. అడ్వకేట్ల నుంచి ఎన్నుకోవాల్సిన సభ్యుడి నియామకం జరగలేదన్నారు.

న్యాయపరమైన సమస్యలు తలెత్తేలా ప్రభుత్వ నూతన విధానం ఉందన్నారు. దీనిపై వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని, కోర్టు జోక్యం చేసుకోవాలని పిటిషనర్ హైకోర్టును కోరారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట అంగన్వాడీల ధర్నా

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ అన్ని కలెక్టరేట్ల వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఈ ఆందోళన జరిగింది.ధర్నా సందర్భంగా వివిధ జిల్లాల్లో పోలీసులు ఎక్కడికక్కడ అంగన్వాడీలను అడ్డుకుంటున్నారు. బస్సుల్లో తనిఖీలు చేసి అంగన్వాడీలను దించేసారు.ఈ క్రమంలో ఆయా జిల్లా పోలీసుల కళ్ళు కప్పి కలెక్టరేట్ వద్ద ధర్నా జరిపారు.విజయవాడలో జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికీ 1200 కేంద్రాలు మినీ కేంద్రాలుగా ఉన్నాయని, అంటే అన్ని పనులూ అంగన్‌వాడీలే చేసుకోవాలని తెలిపారు. వారు ఎదుర్కొంటున్న జీతాల సమస్యను పరిష్కరించలేదని పేర్కొన్నారు. మరోవైపు దళితవాడల్లో బెల్టుషాపులు ఎక్కడికక్కడ పెద్దఎత్తున వ్యాపారం చేస్తున్నాయని వివరించారు. కుటుంబాలు చిద్రమవుతున్నాయని, వీటిల్లో ఎక్కువగా దళితుల కుటుంబాలే ఉన్నాయని తెలిపారు. ఎసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న వారికి చాలా చోట్ల వారికి పరిహారం ఇవ్వడం లేదని వివరించారు. అసైన్డ్ భూములనే పేరుతో తుఫాన్లలో దెబ్బతిన్న వారికి పరిహారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 25 వేల కోట్ల పొదుపు గ్రూపుల డబ్బులు బ్యాంకుల్లో ఉన్నాయని తెలిపారు. దళితవాడల్లో మహిళలు రుణాలు కట్టకపోతే అన్ని గ్రూపులకూ వసూలు బాధ్యత అప్పగిస్తున్నారని అన్నారు. ఆకివీడులో డ్వాక్రా మహిళ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అసభ్యరాతలపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిత్వ, హక్కులను ఉల్లంఘించేలా వ్యవహరిస్తున్నారని అంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పోస్టుల కారణంగా తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల్లో ఉల్లంఘనకు సంబంధించిన వివరాలను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని మెటా, గూగుల్, ఎక్స్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ డిసెంబర్ 22కు వాయిదా వేసింది. సోషల్ మీడియాను కొంతమంది అడ్డాగా చేసుకుని సెలెబ్రిటీలపై దారుణమైన పోస్టులు పెడుతున్నారు.

అసభ్యకరమైన పోస్టులతో పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నారు. సెలెబ్రిటీల పర్సనల్ విషయాలపై కూడా పోస్టులు పెడుతున్నారు. వారి పరువుకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సెలెబ్రిటీలు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఇ చలానాలు జారీ : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై 2024లో 44,24,135 ఈచలానాలు జారీ అయినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. వీటి ద్వారా రూ.102.13 కోట్ల మొత్తం వసూలైందని, ఇంకా రూ.126.51 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా సభలో మంత్రి స్పష్టం చేశారు.ఈ మేరకు నితిన్ గడ్కరీ "ఎక్స్" వేదిక సమాచారం తెలిపారు. దేశవ్యాప్తంగా 8.18 కోట్ల చలానాలు జారీ కాగా రూ.3,834 కోట్లు వసూలయ్యాయని, ఇంకా రూ.9,097 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 1.53 కోట్ల చలానాలు జారీ చేయగా రూ.2,386 కోట్లు వసూలు కావాల్సి ఉందని పేర్కొన్నారు. ఢిల్లీలో 78.19 లక్షల చలానాలు జారీకాగా రూ.2,247 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.లోక్‌సభలో వైఎస్సార్సీపీ ఎంపీ గుమ్మ తనూజరాణి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారం అందించినట్లు వివరించారు.ఏపీలోని అనంతపురం, విశాఖలలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చినట్లు గడ్కరీ తెలిపారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. దీని కోసం అనంతపురం ఏపీఐఐసీ ద్వారా 204.92 ఎకరాల భూమి అందుబాటులో ఉందని చెప్పారు.

డీపీఆర్‌కూడా పూర్తయిందని, ప్రస్తుతం మదింపు దశలో ఉందని వివరించారు. విశాఖపట్నంలోనూ తగిన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ఫీజబిలిటీ రిపోర్ట్/డీపీఆర్ కోసం కన్సల్టెంట్‌ను నియమించినట్లు వివరించారు.

## సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సిఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రియ మిత్రుడికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. రజనీకాంత్ వ్యక్తిత్వాన్ని, ఆయన ప్రయాణాన్ని చంద్రబాబు కొనియాడారు. 'నా ప్రియ మిత్రుడు, లెజెండరీ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు! తెరపై, నిజ జీవితంలో హీరోలుగా ప్రకాశించే అతి కొద్ది మందిలో ఆయన ఒకరు. ఆయన వ్యక్తిగత ప్రయాణం కూడా అసాధారణమైన సినిమా ప్రయాణం అంతే స్ఫూర్తిదాయకం. ఆయనకు ఈ రోజు మరెన్నో సంతోషాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను!" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, రజనీకాంత్ మధ్య దశాబ్దాలుగా బలమైన స్నేహబంధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. గతంలో అనేక బహిరంగ సభల్లో ఇరువురూ తమ స్నేహాన్ని, ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. చంద్రబాబు లాంటి రాజకీయ నాయకుడు చాలా అరుదని రజనీకాంత్ పలు సందర్భాల్లో ప్రశంసించగా, రజనీకాంత్ వ్యక్తిత్వాన్ని చంద్రబాబు కూడా ఎన్నోసార్లు కొనియాడారు. ఈ నేపథ్యంలో రజనీ పుట్టినరోజున చంద్రబాబు చేసిన పోస్ట్ వారి స్నేహానికి నిదర్శనంగా నిలిచింది.



## విజయవాడలో ఇళ్లు కూల్చివేసిన జోజినగర్‌కు వచ్చే వారం వస్తా :మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఇళ్లు కూల్చివేసిన జోజినగర్‌కు వచ్చే వారం వస్తానని, బాధితులకు అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల జోజినగర్లో 42 ప్లాట్లు కూల్చివేసిన సంగతి తెలిసిందే. యజమానులందరూ గురువారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యాన జగన్‌ను కలిశారు. రెక్కల కష్టంతో 25 సంవత్సరాల క్రితమే తాము ఇళ్లు నిర్మించుకున్నామని, ప్లాట్ రిజిస్ట్రేషన్, ప్లాను, ఇంటిపన్ను, కరెంటు బిల్లులూ ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ వరకూ మా ప్లాట్ల జోలికి రావద్దని సుప్రీం కోర్టు కూడా చెప్పిందని, అయినా డిసెంబర్3న వేకువజామున వందల మంది పోలీసులు వచ్చి ఒక్కసారిగా కూల్చివేశారని తెలిపారు. ఇళ్లను కూల్చివేసి ఎంపిగానీ, ఎమ్మెల్యేగానీ పరామర్శకు రాలేదని పేర్కొన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలంటే ప్రభుత్వానికి కడుపుమంటగా ఉందని, వారిపట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని తెలిపారు. సామాన్లు బయటకు తెచ్చుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేశారని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవాలను పర్యవేక్షించడానికి తపనపడిన ఎంపి ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించేందుకు సమయం కేటాయించడం లేదని విమర్శించారు. బాధితుల వినతిమేరకు వారిని మాజీ సిఎం జగన్ వద్దకు తీసుకువచ్చాని తెలిపారు. దీనిపై పలువురు బాధితులు కూడా మాట్లాడుతూ అనంతరం జగన్ మాట్లాడుతూ వారం రోజుల్లో జోజినగర్ ప్రాంతంలో ఇళ్లు కూల్చివేసిన ప్రాంతాన్ని సందర్శిస్తానని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వదిలేది లేదని అన్నారు. ఒడిగో సమస్యకు కేంద్రమే కారణమని సరైన నియంత్రణ, పాలనా లేకుండా ఇండిగోకు పెద్దఎత్తున అనుమతులు ఇచ్చిన కేంద్రమే దీనికి బాధ్యత వహించాలని శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికలకు ఫండ్ ఇచ్చారనే పేరుతో ఏమి చేసినా పట్టించుకోలేదని, దీనివల్ల సంక్షోభం ఏర్పడిందని అన్నారు.



## 'కల్తీనెయ్యి'లో గుట్టువీడేదెప్పుడో?

### - టిటిడి మార్కెటింగ్, కొనుగోళ్ల కమిటీలో తదుపరి విచారణ ఎవరిదో! -ముగిసిన ఇద్దరి కస్టడీ

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి 2020-2024 మధ్యకాలంలో కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో అసలు గుట్టువీడేదెన్నడనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. 2020 ఆగస్టులోనే తిరుమలకు కల్తీనెయ్యిసరఫరా అవుతోందని అప్పట్లోనే గుర్తించిన టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళ విభాగం అధికారులు బోర్డుకు తెలిపినా అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పెద్దగా పట్టించుకోలేదనేది సిట్ కస్టడీలోని మాజీ జిఎం సుబ్రమణ్యం వాంగ్మూలం. ఇంకా పలు సంచలన విషయాలు సిట్ అధికారులకు సుబ్రమణ్యం తెలియజేయడంతో ఇప్పుడు టిటిడి వర్గాల్లో కలకలం రేపుతోంది. ఇప్పటికే కల్తీనెయ్యికేసులో భాగస్వాములైన గత అధికారులు 12మందిని గుర్తించిన సిట్ వారిని విచారణకు పిలిచేందుకు టిటిడి ఇఒకు లేఖరాయడం, దానిపై 16న ఆదేశాలు వెలువడనున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాతే ఆ 12మందిని విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. వీరిలో ముగ్గురు అధికారులు ఇప్పటికే పదవీవిరమణ చేశారు. ఉద్యోగులను విచారణకు ఇఒ అనుమతి అసవరం. నాగేంద్రప్రసాద్, శేఖర్, ఈశ్వర్‌రెడ్డి,వెంకట అనిల్‌కుమార్, వెంకట నగేశ్‌బాబు,జగదీశ్వర్‌రెడ్డి, సుబ్రమణ్యం, మురళీకృష్ణ, గోశాల మాజీ డైరెక్టర్ (సస్పెన్షన్ వేటుకుగురైన)డాక్టర్ హరినాధరెడ్డి కల్తీనెయ్యిలో కీలకమనేది సిట్ కథనం.గత నాలుగురోజుల కస్టడీలో సుబ్రమణ్యం, అజయ్‌కుమార్‌సుగంధి కొంతవరకు మాత్రమే సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. మరీ 12మందిలో కీలకమైన ఐదుగురు టిటిడి ఉద్యోగులను విచారణ చేస్తే నెలకొన్న చిక్కుముడివీడిపోతుందనేది వినిపిస్తున్న వ్యాఖ్యలు. ఇప్పటికే ఈ కేసులో సిట్ దర్యాప్తు మరింత వేగం పుంజుకుంటున్నప్పటికీ కీలకమైన వైవి గత పిఎ చిన్నఅప్పన్నను సిట్ అరెస్ట్‌చేసి రిమాండ్‌లో ఉంచింది. కల్తీనెయ్యి పాపంలో దోషులెవరనేది తేల్చేయడమే ఇక తరువాయిగా మారింది.

## తిరునగరిలో రెండు నెలల్లో 'ఈట్‌స్ట్రీట్'



**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలం, ఆధ్యాత్మికనగరం తిరుపతిలో సామాన్యులకు సరసమైన ధరకు ఆహారపదార్థాలు అందించేందుకు "ఈట్‌స్ట్రీట్"ప్రారంభించేందుకు తిరుపతి నగరపాలకసంస్థ సన్నాహాలు చేస్తోంది. ఇందుకు రెండునెలల్లో ప్రజలకు అందూబాటులోకి తీసుకురానుంది. నగరపాలకసంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయమార్గంలో ఈట్‌స్ట్రీట్ ఏర్పాటు పనులను కమిషనర్ ఎన్.మౌర్యశుక్రవారం పరిశీలించారు. ఈట్‌స్ట్రీట్‌ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్‌కు వివరించారు. నగరంలోని ప్రజలకేగాక బయటిప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు నాణ్యమైన ఆహారపదార్థాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈట్‌స్ట్రీట్‌ను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వం నుండి అందిన కోటిరూపాయల నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లేజోన్, వాటర్‌ఫౌంటైన్ ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈట్‌స్ట్రీట్‌లోని షాపులను వేలంద్వారా కేటాయించడం జరుగుతుందని కమిషనర్ మౌర్య తెలిపారు.

## ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅడవుల నుండి ఎర్రచందనం అక్రమరవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ళ జైలుశిక్ష, మూడు లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ అదనపుజిల్లా జడ్జి జస్టిస్ నరసింహమూర్తి తీర్పునిచ్చారు.శేషాచలం రిజర్వు అటవీప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టే ప్రయత్నంలో ఎర్రచందనం అక్రమరవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలుచేస్తోంది. ఈ విభాగం చీఫ్ లంకెల సుబ్బరాయుడు, ఎస్పీ శ్రీనివాస్,అదనపుఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదైన కేసుల్లో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇలా పలు కేసులపై కోర్టులో స్పెషల్ పిపి అమరనారాయణ ద్వారా బలంగా సాక్ష్యాధారాలు న్యాయస్థానానికి సమర్పిస్తున్నారు. దీంతో ముద్దాయిలకు జైలుశిక్ష, జరిమానా విధిస్తున్నారు. 05/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలు తమిళనాడు తిరువణ్ణామలైకు చెందిన వెల్లయ్యన్‌శివాజీ, మోహన్‌శంకర్‌లు కరకంబాడి బీట్‌లో ఎర్రచందనం అక్రమరవాణాలో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి స్మగ్లర్లకు ఐదేళ్ల జైలుశిక్ష, 3లక్షలరూపాయలు జరిమానా విధించడంతో తదుపరి నెల్లూరు సెంట్రల్‌జైల్‌కు తరలించారు.

## గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా విషయంలో సంస్కరణలే కీలకం - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా విషయంలో సంస్కరణలే కీలకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. పంచాయతీరాజ్ పాలనలో వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టి గ్రామ స్వరాజ్య సాధన దిశగా - స్థానిక సంస్థల పాలకులను, ఉద్యోగులను ముందుకు తీసుకువెళ్తున్నారు . పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఈ క్రమంలోనే గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖలో - క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పరిపాలన ప్రక్రియలో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ విషయమై ఈ సాయంత్రం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమాలోచనలు చేశారు. ఈ శాఖల్లో ఉన్న ఉద్యోగుల ప్యాట్రన్, క్షేత్ర స్థాయి నుంచి పై స్థాయి వరకూ ఉన్న హోదాలపై చర్చించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం కావడంతోపాటు,

ప్రజలలో సంతృప్త స్థాయి పెంచే విధంగా మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం, మ్యాజిక్ డ్రెయిన్ పైలెట్ ప్రాజెక్టులు గురించి ప్రస్తావిస్తూ - ఇలాంటి నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అన్నారు. ఈ శాఖల్లో ఉన్న ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన, భరోసా ఇచ్చే పరిస్థితులు తీసుకురావాలని స్పష్టం చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 37/2025-26/SE-W/EE-II (Works)/DB, dt. : 11-12-2025
Number of Works - 01 Work Value of works : Rs. 1,45,67,908.00
Starting Date : 11-12-2025
Ending Date : 26-12-2025
Note : Further details at htpp://www.tender.apeprocurement.gov.in
O/o the EE-II Cell No. 99480 95518
Sd/- COMMISSIONER

## మహిళలు,బాలల భద్రత కోసం ప్రత్యేక విభాగం

### - నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలు,బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. వారిపై జరిగే నేరాల విషయంలో సత్వర స్పందన కోసం రాష్ట్ర వ్యాప్తంగా 164 శక్తి బృందాలు ఏర్పాటు చేసామని తెలిపారు. శక్తి వాట్సప్ నంబర్ 7993485111కు అందే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఐజీ బి.రాజకుమారి నేతృత్వంలో ప్రత్యేకంగా మహిళలు,బాలల భద్రత విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ విభాగం కోసం తాడేపల్లిలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని డిజీపీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలు,బాలలపై ఎక్కువగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రాంతాల్ని గుర్తించారు.

## ఎపి స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్లు నియామకం..

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ లో 5 డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మీరు రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వులు పేర్కొన్నారు. ఇప్పటికే సివిల్ సప్లై కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను నియమించారు.వీరు కచ్చితంగా రెండు నెలల పాటు తమ పదవుల్లో కొనసాగుతారు.ఉత్తర్వులను అనుసరించి ఒకట్రెండు రోజుల్లో వీరంతా బాధ్యతలను స్వీకరించనున్నారు.


వార్త

ఇతరులు మనం చెప్పినట్టు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.

-సిసిరో

# రక్తసిక్తమవుతున్న రహదారులు

ఒకరు కాదు, ఇద్దరు కాదు, పదులు వందలు కాదు, దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు భాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని ప్రభుత్వాలు ఎంత చెప్తున్నా, ఎన్ని చట్టాలు తీసుకువస్తున్నా మరెన్ని సమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఏమాత్రం తగ్గడం లేదు. రోడెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్న భరోసా రోజురోజుకు తగ్గిపోతున్నది. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో, వీరస్వర్గమో అన్నట్లుగా దాపురిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది మంది యాత్రికులు మృతిచెందగా, మరో ఇరవై మంది వరకు గాయపడ్డారు. అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్తున్నారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు,ముప్పైఐదు మంది యాత్రికులున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన వీరు తీర్థయాత్రల కోసంప్రైవేట్ బస్సులో బయల్దేరారు. అన్నవరం నుండి భద్రాచలం వెళ్తుండగా చింతూరు, మారేడుమిల్లి ఘాట్‌రోడ్డులో రాజుగారి మెట్టవద్ద వీరు ప్రయాణిస్తున్న బస్సు తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడిపోయింది. మృతిచెందిన వారిలో ఐదుగురు మహిళలున్నారు. ఈ సంఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైనవైద్యం అందించేందుకు భద్రాచలానికి తరలిస్తున్నారు. అవసరమైతే ఖమ్మం, హైదరాబాద్‌కు తరలించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇండో, చైనా సరిహద్దు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పదిహేడు మంది కార్మికులు మృతిచెందినట్లు సమాచారం. వాస్తవంగా ఈ ప్రమాదం సోమవారం ఇరవైఒక్క మంది రోజువారీ కూలీలతో వెళ్తున్న ట్రక్ అంజావ్‌జిల్లాలోని హయులియాంగ్ చెగ్లామ్ రహదారిపై ఘోర ప్రమాదానికి గురైంది. ఈ విషాద సంఘటన మూడు రోజుల తర్వాత బాహ్యాప్రపంచానికి సమాచారం అందింది. అసొంలోని టిన్‌సుకియాకు చెందిన దినసరి కూలీలతో బయలుదేరిన ఈ ట్రక్ మార్గమధ్యంలో అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో ట్రక్‌లో ఇరవైరెండు మంది కూలీలున్నట్లు చెబుతున్నారు. మొత్తం అందరూ చనిపోయినట్లు భావిస్తున్నా పదిహేడు మంది మృతదేహాలను బయటకు తీశారు. కేంద్ర రోడ్డురవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవైఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆ ప్రమాదాల్లో లక్షాఅరవైఎనిమిదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం మరణాలు తొమ్మిదిన్నర శాతం మేర పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం సగటున రోజూ పన్నెండు వందలకు పైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటే వాటిలో రోజూ నాలుగువందల అరవైరెండు మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు ముప్పైఐదేళ్లలోపు వయసున్నవారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిల్లో ద్విచక్ర వాహనాలు అధికంగానే ఉంటున్నాయి. హెల్మెట్లు ధరించకపోవడం వల్ల ఈ ప్రమాదాల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఆటోరిక్షాల కారణంగా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతం మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా యాభైవేల మంది వరకు గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. భర్తలను కోల్పోయిన భార్యలు,తల్లిదండ్రులనుకోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో తెలుగురాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసికవేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ భాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటు తీర్చలేం. ప్రమాదాలకు గురై అసువులు భాసిన వారి మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేక, వారి బంధువులు అక్కడికక్కడే కననం చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. పెరిగిపోతున్న ఈ ప్రమాదాల్లో బలైపోతున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు.వేలాదిమందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమోననిపిస్తున్నది. అధ్యయన కమిటీలు, నివేదికలు సమీక్షా,సమావేశాలకు కొరత లేదు. ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నో ఏళ్లనుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇటు కేంద్రప్రభుత్వం ఈప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. వాస్తవంగా 2024 నాటికే రోడ్డు ప్రమాదాల్లో మరణాలను సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యం కాదనే వాస్తవాన్ని గ్రహించి ఆ లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది. అప్పటికీ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఈ ప్రమాదాల నివారణ, నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని రీతిలో పెరిగే అవకాశాలున్నాయి.



సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

గోల్డ్‌స్మిత్



సువాసన వెదజల్లే అత్తరులు, తళతళ మెరిసే అలంకారాలు, సంపదలు వీటన్నిటికన్నా ఉత్తమ సంస్కారమే మంచి సంపద, మంచి అలంకారం.

అరిస్టాటిల్

# రాక్షస క్రీడను నియంత్రించలేమా?

*తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ భూతం వికృత రూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతోసహా న్యాయస్థానం ముందుంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరి వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికైనా తీరుతుందా? పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. కమిటీలు, సమీక్షలతో కాలంగడపకుండా పక్షపాతరహితంగా రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోగలిగితే ఇలా వేధించి ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి ఒక తిరుగులేని హెచ్చరిక అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు అన్నీ నిష్ప్రయోజనమే. పాలకపెద్దల ఉదాసీనతకు, చేతకానితనానికి అమాయక మెరికల్లాంటి విద్యార్థులు బలైపోతూనే ఉంటారు.*

దామెర్ల సాయిబాబ

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరో నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృత రూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిల్లో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలను భరించలేక బయటకు చెప్పుకోలేక వారిలో కొందరు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఇంతకాలంగా ఇంతగా కొనసాగుతున్న ర్యాగింగ్ కారకులకు ప్రభుత్వం నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా నివారించలేకపోతున్నది. ఇలాంటి సంఘటనలలో కొన్ని చాలా స్పష్టమైన సాక్ష్యాలతో వెలుగుచూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందు పెట్టి కారకులకు శిక్షలు వేయించడంలో పాలకయాంత్రాంగం విఫలమవుతున్నది. చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. అందులోనూ నిందితులు ఎక్కువ శాతం రాజకీయ అండదండలు, లక్ష్మిప్రసన్నుల పుత్రులు కావడంతో వారి జోలికి వెళ్లడానికి అధికారగణం వెనకాడుతున్నదేమోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, మరెన్ని హెచ్చరికలు చేసినా భయభక్తులు లేకుండా ర్యాగింగ్ భూతం విస్తరించిపోతున్నది. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి. వీటికారణంగా ఎంతో మంది విద్యార్థినీవిద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. సరదాపేరిట కొందరు, బలాధిక్యప్రదర్శన కోసం మరికొందరు, కుల, మత, లింగ, వివక్షతో ఇంకొందరు, సీనియర్లు సైకోలా ప్రవర్తిస్తున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దారుణ వేధింపులు కోటి ఆశలతో కళాశాలల్లోకి అడుగిడుతున్న ఎందరో మెరికల్లాంటి విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నాయి. గుజరాత్‌లోని పాటణ్ జిల్లా దార్పూర్‌లోని వైద్య కళాశాలలో ఆ మధ్య సీనియర్లు కొందరు జూనియర్ విద్యార్థిని మూడుగంటలపాటు నిలబెట్టి పైశాచిక ఆనందం పొందారు. ఆ విద్యార్థి అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లినా ప్రాణాలు దక్కలేదు. ఖమ్మం జిల్లాలో వైద్య కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థినికి హెయిర్‌స్టయిల్ బాగాలేదంటూ సీనియర్లు ర్యాగింగ్ చేశారు. విషయం తెలుసుకున్న కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ర్యాగింగ్ నిరోధక కమిటీ ఇంచార్జ్ సీనియర్లను మందలించకుండా జూనియర్‌పైనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత రెచ్చిపోయిన సీనియర్లు ఆ విద్యార్థికి గుండు కొట్టించి పవిత్రమైన వైద్యవృత్తికి కళంకం తెచ్చారు. మొన్న నాగర్‌కర్నూల్ ప్రభుత్వ వైద్యకళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎంబిబిఎస్ విద్యార్థిని గోడకుర్చీ వేసి వేధింపులకు గురి చేయడంతో బాధితుడి ఫిర్యాదుతో సంఘటన వెలుగులోకి వచ్చింది. నలుగురు విద్యార్థులను కాలేజీ యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఇక సిద్ధిపేటలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఎనిమిది మంది సీనియర్లు ఒక జూనియర్‌ను ర్యాగింగ్‌చేశారు. తల్లి ఫిర్యాదు చేయడంతోర్యాగింగ్ నిరోధక చట్టంకింద వారిపై కేసు నమోదు చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ వైద్యకళాశాలలో ఇద్దరు సీనియర్లు జూనియర్‌ను ర్యాగింగ్ చేశారు.ఇలా ఇటీవల కాలంలో ఈవికృత క్రీడ రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రొఫెషనల్ కాలేజీల్లోనే కాదు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో కూడా ఇది విస్తరిస్తున్నది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును ఈ ర్యాగింగ్ చిదిమేస్తున్నది. అయితే తాము తీసుకుంటున్న చర్యల ఫలితంగా ర్యాగింగ్ తగ్గినట్లు ప్రభుత్వ ప్రకటనలలో వాస్తవం లేదనే విమర్శలను తోసిపుచ్చలేం. 2019-21 మధ్యకాలంలో యూజీసీకి అందిన ఫిర్యాదులు తగ్గినట్లు కన్పిస్తున్నా అది పాలక పెద్దలు తీసుకున్న చర్యల వల్ల కాదని, కేవలం కోవిడ్ ప్రభావం వల్లనేననేది కాదనలేం. 2022 నాటికి యూజీసీకి 1094 ఫిర్యాదులు అందితే 2023 నాటికి 1240కి చేరింది. ఆ తర్వాత మరింతగా పెరుగుతున్నాయి. గతంలో కేవలం విద్యాసంవత్సరం ప్రారంభ రోజులకే పరిమితమయ్యేది. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. విద్యాసంవత్సరం అంతా ఎప్పుడుపడితే అప్పుడు కొనసాగుతూనేఉన్నది. వాస్తవంగా ఈ ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో ప్రారంభమైందని చెప్పొచ్చు. రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఇది శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక,వికృతక్రీడగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలి చిత్రాలు, మత్తుపదార్థాలు తోడుకావడంతో ఈ అనుమానుషత్వం పరాకాష్ఠకు చేరుకుంటున్నది. ఇప్పటికే ఎంతో మంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయారు. అకారణంగా పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఈ ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులుఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం ఏం చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినా, ఆత్మహత్యకు ప్రేరేపించినా ఆరునెలల జైలుశిక్షతోపాటు తీవ్రతను బట్టి పదేళ్లవరకు శిక్ష విధించే చట్టాన్ని ఆమోదించారు. వీటన్నింటికంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంవత్సరం నుంచి తొలగించడమే కాక వారిని ఎక్కడా చేర్చుకోరాదని కూడా చట్టంలో పొందుపరిచారు. చట్టమైతే తెచ్చారు కానీ త్రికరణ శుద్ధిగా అమలు చేసే మనసు పాలకులకు లేకుండాపోయింది. సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులో, నేతలో హడావుడి చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. పొరుగునున్న తమిళనాడులో 1996లో జరిగిన సంఘటనల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో పటిష్టమైన, కఠినమైన చర్యలు తీసుకోవడంతో అక్కడి ర్యాగింగ్ భూతం తగ్గిపోయిందనిచెప్పొచ్చు. 1996 నవంబరు 6న జాన్ డేవిడ్ అనే విద్యార్థి పొనవరసు అనే జూనియర్ విద్యార్థిని తన రూమ్‌కు తీసుకువెళ్లి రికార్డు బుక్ రాయమని ఆదేశించాడు. తాను ఒక మాజీ వైస్‌ఛాన్సలర్ కుమారుడు కావడంతో తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధైర్యంతో సీనియర్ ఆదేశాలను పొనవరసు తిరస్కరించాడు. దీంతో ఆగ్రహం చెందిన సీనియర్ పరిధులు దాటి పైశాచిక స్థితికి చేరుకొని విచక్షణారహితంగా కొట్టడంతో జూనియర్ మరణించాడు. పకడ్బందీ సాక్ష్యాలతో అక్కడి యంత్రాంగం న్యాయస్థానం ముందు నిందితుడిని నిలబెట్టింది. చదువుకొని గొప్ప వైద్యుడిగా పేరుప్రతిష్టలు సంపాదించి పెడతారని కుమారుడిపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని మరణశిక్ష వేయడంలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ ఇరవైఎనిమిది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు.ఇది తమిళనాడులో విద్యార్థిలోకంలో భయం పుట్టుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ భూతం వికృత రూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతోసహా న్యాయస్థానం ముందుంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా?అది ఎప్పటికైనాతీరుతుందా? పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. కమిటీలు, సమీక్షలతో కాలం గడపకుండా పక్షపాతరహితంగా రాజకీయాలకు అతీతంగా కఠినచర్యలు తీసుకోగలిగితే ఇలా వేధించి ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి ఒక తిరుగులేని హెచ్చరిక అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు అన్నీ నిష్ప్రయోజనమే. పాలకపెద్దల ఉదాసీనతకు, చేతకానితనానికి అమాయక మెరికల్లాంటి విద్యార్థులు బలైపోతూనే ఉంటారు. ●

## ఒక్క మాట

# పిల్లల్లో పెరుగుతున్న నేర ప్రవృత్తి

బి. మధుపాళి

ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేర ప్రవృత్తి విపరీతంగా పెరిగిపోయింది అనే దానికి నిదర్శనంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది పిల్లలు చేసిన ఆకృత్యాలు, వారు హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు అందుకు ఓ సాక్షి భూతంగా మన కళ్ళ ముందు నిలుస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ముఖ్యంగా పిల్లలు తెలిసో తెలియకో, క్రమశిక్షణ లోపం నుంచో లేక సోషల్ మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో కాని, తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతం విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం, మత్తు మందులు సేవించి క్లాస్ రూమ్‌లోకి అడుగుపెట్టడం, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారుఅనే నెపంతో వారి ముందే ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం వంటి అనేక హింసాత్మక, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడటం కొంతమంది పిల్లల్లో శృతిమించి పోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరం.అదే మాదిరి కొంతలో కొంత స్మార్ట్ ఫోన్ల ప్రభావం,తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలో వెళుతూ ఆకతాయి పనులు చేయడం అనేది వారికి నిత్యకృత్యంగా మారడం ఇటీవల కాలంలో మరీ మితిమీరిపోయింది అనే మాట అక్షర సత్యం. అలాగే తమ పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు దండించడం అనేది వారి విధి, బాధ్యత. అయితే బొత్తిగా విచక్షణ కోల్పోయిన కొంతమంది పిల్లల తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చ జెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండేత్తుతుండటం ఏ మాత్రం భావ్యమో,సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రుల వివేకానికే మనం వదిలేయాలి.అంతేగాకుండా ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు సైతం తమ గురుతర బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ కక్ష్య



సాధింపు చర్యలకు పాల్పడటం మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం సైతం పొంచి వుంది అనే మాటలో ఎంతో కొంత వాస్తవం ఉంది. ఇంకా చెప్పుకుంటూపోతే తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి. ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లి వారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు తీవ్ర కృషి సల్పాలి. ఏదిఏమైన ఈ సందర్భంగా కొంతమంది మేధావి వర్గాల వారు సెలవిచ్చినట్లు పిల్లలకు మద్యం, సిగరెట్లు, బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు,బాగా అభివృద్ధి చెందిన చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా చిన్న పిల్లలకు అశ్లీల సైట్స్, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా చాలా కఠినమైన చట్టాల అమలులోకి తేవాల్సిన తక్షణ కర్తవ్యం గురుతర బాధ్యత మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏమైనా పిల్లల్లో రోజురోజుకు అడుగంటిపోతున్న మానవతా విలువలను తిరిగి వారిలో పెంపొందింపజేసేలా, అదేమాదిరి తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు, వ్యసనాలు ఉంటే సత్వరమే, తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా వారి మనస్సులను ప్రక్షాళన చేయాల్సిన కర్తవ్యం, బాధ్యత ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంతైనా వుంది అనే మాట సత్య దూరం కాదు.అంతకుమించి చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు సైతం యుద్ధ ప్రాతిపదికన ఒక వైపు పిల్లల తల్లిదండ్రులు మరో వైపు ఉపాధ్యాయులు తీవ్ర కృషి చేయాల్సిన కాలం, తక్షణ అవసరం ఆసన్నమైంది. చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదు, అదే మాదిరి ఓ మానవతావాదులుగా కూడా ప్రతిఒక్క ప్రజానీకం పిల్లలకు ఓ ఉజ్వల భవిష్యత్‌ను ప్రసాదించేందుకు సైతం తమ శక్తి వంచన లేకుండా ప్రయత్నం గావిస్తే మాత్రం ఖచ్చితంగా, తప్పక నూటికి నూరు పాళ్లు ఓ మంచి ఫలితం దక్కి తీరుతుంది అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు. నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి కాని, ఓ విధ్వంసకర శక్తులుగా అసలు ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు! ●

# కనుమరుగవుతున్న సామాజిక శాస్త్రాలు

మేకిరి దామోదర్

ప్రజాస్వామ్యం కేవలం ఓటు హక్కుతో మాత్రమే నిలబడేది కాదు. అది విలువలపై, అవగాహనపై, బాధ్యతాయుతమైన పౌర ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, లౌకిక వాదం, జాతీయ ఏకత్వం వంటి రాజ్యాంగ మూలాలు పుస్తకాలలో మాత్రమే కాకుండా పౌరుల దైనందిన జీవితాలలో ప్రతిబింబించినప్పుడే ఒక దేశం నిజమైన అర్థంలో ప్రగతి పథంలో నడుస్తుంది. అయితే నేటి సమాజాన్ని పరిశీలిస్తే ఈ విలువల్ని నిర్మించే ప్రధాన ఆధారాలైన సామాజిక శాస్త్రాలు క్రమంగా విద్యా వ్యవస్థ నుంచి, సామాజిక చర్చల నుంచి, విధాన నిర్ణయాల నుంచి కనుమరుగవుతున్నాయని ఆందోళన కలుగుతోంది. ఇది భవిష్యత్ ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాద సంకేతం. మన దేశం ప్రజాస్వామ్యమని చెప్పుకోవడమే కానీ, ఆ ప్రజాస్వామ్య స్థిరత్వానికి అవసరమైన పౌర చైతన్యం, రాజకీయ అవగాహన, నైతిక ప్రవర్తన అన్నివైపులా క్షీణిస్తున్నాయి. 'నేను-నాది' అన్న సంకుచిత భావన పెరిగిపోయి, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలే పరమావధిగా మారుతున్నాయి. ఫలితంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు బలపడుతూ, సామాజిక అసమానతలు విస్తరిస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణం తరతరాలకు సామాజిక శాస్త్రాల ద్వారా అందాల్సిన చైతన్యం సరైన స్థాయిలో చేరకపోవడమే. పౌర హక్కులు, బాధ్యతలు ఏమిటి? పాలన వ్యవస్థ ఎలా పనిచేస్తుంది? ఓటు విలువ ఏమిటి? ప్రజాప్రతినిధులను ఎన్నికల్లో ఎన్నుకునేటప్పుడు ఏ ప్రమాణాలు పాటించాలి? ఇవన్నీ నేర్పాల్సిన బాధ్యత విద్యా వ్యవస్థపై ఉంది. కానీ నేటి పరిస్థితిలో పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు సామాజిక శాస్త్రాలు రెండవ శ్రేణి అంశాలుగా మారిపోయాయి. వైద్య, ఇంజినీరింగ్, సాంకేతిక, వాణిజ్య విద్యకే సమస్త ప్రాధాన్యం ఇస్తూ, సమాజాన్ని అర్థం చేసుకునే శాస్త్రాలను పక్కన పెట్టిన విద్యా విధానం సమతుల్యమైన మానవాభివృద్ధిని అందివ్వలేకపోతోంది. చరిత్ర, భూగోళ శాస్త్రం, పౌర శాస్త్రం, ఆర్థిక శాస్త్రం,సమాజశాస్త్రం, సాహిత్యం వంటి అంశాలపై అవగాహన లేని తరానికి



'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారతీయ భావన లోతుగా అర్థం కాగలదా? సమాజ సమస్యలను విశ్లేషించే సామర్థ్యం లేకపోతే, వాటికి పరిష్కారాలు సూచించే చైతన్యం ఎలా పెరుగుతుంది? సామాజిక శాస్త్రాలు కేవలం మార్కులు సంపాదించడానికి మాత్రమే చదువుకుంటే, వాటి ఆత్మసారం యువతలో నాటుకుపోదు. ఇలాంటి నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, నైతిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇచ్చే విధానాలపై చర్చ అవసరమైంది. ఈ సందర్భంలో చైనాలో అమలులో ఉన్న సోషల్ క్రెడిట్ సిస్టమ్ (సామాజిక పరపతి విలువ) గురించి ప్రస్తావన అవసరం. పౌరుల ప్రవర్తనను మంచి చెడుల ఆధారంగా మదింపు చేసి, మంచికి బహుమతి, తప్పుకు పరిమితులు విధించే విధానం ఇది. రోడ్డుప్రమాదాలు నివారించటం, సామాజిక సేవ, రక్తదానం, పేదలకు సహాయం, కుటుంబ బాధ్యతలు నిర్వర్తించడం వంటి చర్యలు క్రెడిట్‌ను పెంచుతాయి. చట్టాల ఉల్లంఘనలు,సామాజిక బాధ్యతారాహిత్యం క్రెడిట్‌ను తగ్గిస్తాయి.ఈ విధానం అక్కడ కఠినంగా అమలవుతున్నప్పటికీ, నైతిక ప్రవర్తనపై ప్రభావం చూపుతుందన్న వాస్తవాన్ని విస్మరించలేం. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో పౌరుల ప్రవర్తనను గమనించడం ద్వారా సామాజిక క్రమశిక్షణ పెరుగుతోందన్న వాదన కూడాఉంది. అయితే భారతదేశ వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో,వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగంకలగకుండా, రాజ్యాంగ పరిధిలో ఇలాంటి ఆలోచనలపై చర్చజరగాల్సిన అవసరం ఉంది.ఇంకా ముఖ్యంగా, ఈతరహా సామాజిక బాధ్యత ప్రమాణాలను రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు వర్తింపజేస్తే అవినీతి తగ్గడానికి, పారదర్శకత పెరగడానికి అవకాశముంటుంది. ఎన్నికల హామీలు, విధానాల అమలు, ప్రజలకు జవాబుదారీతనం ఇవన్నీ ఒక మదింపు వ్యవస్థలోకి తీసుకొస్తే ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుంది. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం కేవలం నిపుణులను తయారుచేస్తుంది కానీ బాధ్యతాయుత పౌరులను కాదు. దేశ ప్రగతికి సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, సామాజిక చైతన్యం కూడా అంతే అవసరం. భవిష్యత్ తరాలు ప్రశ్నించే శక్తితో, విశ్లేషించే దృష్టితో, నైతిక విలువలతో ఎదగాలంటే సామాజికంగా మళ్లీ కేంద్ర స్థానం కల్పించాల్సిందే. ప్రభుత్వాలు, విద్యా నిర్వాహకులు, మేధావులు, పౌర సమాజం కలిసి ఈ విషయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సామాజిక శాస్త్రాల పునరుత్థానం లేకుండా ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాదులు వేయడం సాధ్యం కాదు. విలువలతో కూడిన విజ్ఞానం కలిగిన పౌర సమాజమే భారతదేశాన్ని నిజమైన అగ్రగామి దేశంగా నిలబెట్టగలదు. ●

# ప్రజావాక్కు



## ఇంటర్నేషనల్ గుర్తింపు పొందుతున్న దీపావళి

ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి పెరుగుతున్న ప్రభావంతో దీపావళి పండుగకు అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపులభిస్తోంది.వెలుగుల పండుగగా పేరొందిన దీపావళి,ఇప్పుడుభారతదేశానికే పరిమితంకాకుండా అనేక దేశాల్లో జరిగే గ్లోబల్ సెలబ్రేషన్‌గా మారింది. అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేషియా వంటి అనేక దేశాల్లో దీపావళి అధికారిక పండుగగా గుర్తింపు పొందడం గర్వకారణం. ముఖ్యంగా అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు దీపావళిని పాఠశాల సెలవుగా ప్రకటించడం, భారతీయులలో పెరుగుతున్న సామాజిక, సాంస్కృతిక స్థితిని తెలియజేస్తోంది. యునైటెడ్ నేషన్స్ ప్రత్యేక కార్యక్రమాలు కూడా దీపావళి అంతర్జాతీయ ప్రాధాన్యతను పెంచుతున్నాయి.సాంస్కృతిక దౌత్యపరంగా కూడా దీపావళి భారతదేశ ప్రతిఛాయను మరింత బలపరుస్తోంది. మొత్తానికి అంతర్జాతీయస్థాయిలో దీపావళికిలభిస్తున్న గుర్తింపు,భారతదేశ సంప్రదాయాలనువిశ్వవ్యాప్తం చేస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువులు మొత్తం కల్తీమయంగా మారుతున్నాయి.ముఖ్యంగా ఆహార పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నారు. కృత్రిమ మాంసం,ఇతర రకాలబియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. ప్రజల ఆరోగ్యంపై వీటి ప్రభావం ఎక్కువగా పడుతుంది. చాలా మంది బయటి ఆహారాలను ఎక్కువగా తీసుకుంటారు. కనుక కల్తీకి అడ్డుకట్ట వేయాలి.

- కె.రామారావు, హైదరాబాద్

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలోని వికలాంగుల నుండిఅప్పుగా తీసుకున్న డబ్బులుకొందరు తిరిగి ఇవ్వడంలేదు.రౌడీయిజం ప్రదర్శిస్తున్నారు. 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం శిక్షించాలి.దాడులు దౌర్జన్యంచేసిన వారిపై చర్య తీసుకోవాలి. వికలాంగుల ఇంటి స్థలం అక్రమంగా తీసుకోని అక్రమంగా మరుగుదొడ్లు కట్టిన వారిపై చర్య తీసుకోవాలి.పోలీస్‌శాఖ,రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## తల్లిదండ్రుల నిర్లక్ష్యం

గంజాయి సరఫరా ప్రస్తుతం సంఘటిత నేర ఆర్థిక వ్యవస్థగా పరిణమించింది. సరిహద్దు రాష్ట్రాల నుంచి రహస్య రవాణా, ఆపై పట్టణాల్లో చిన్న నెట్‌వర్క్‌ల ద్వారా విక్రయాలు సాధారణమయ్యాయి. ప్రతి అరెస్టు తాత్కాలిక ఉపశమనం మాత్రమే. నిరుద్యోగం, సామాజిక నిరాశ, ఒత్తిడి వంటి అంశాల నుంచి క్షణికంగా తప్పించుకోవాలనే మానసిక ఆలోచనే ఈ డిమాండ్‌కు మూలం.ప్రభుత్వం ఎన్‌డిపిసి చట్టం కింద కఠిన శిక్షలు అమలు చేస్తున్నా, సరఫరా తగ్గడంలేదు.దీనికి కారణం, మనం ముల్లును కాకుండా ఆకులను మాత్రమే తొలగిస్తున్నాము. సరఫరా వెనుకఉన్న పెద్ద నెట్‌వర్క్‌లను ఛేదించడంలో పూర్తిస్థాయి విజయం సాధించలేకపోతున్నాం. తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా మరో ప్రధాన కారణం. పిల్లల పర్యవేక్షణ బాధ్యతను విస్మరించడం,'మా బిడ్డ మంచివాడే' అనే భ్రమ చివరకు సంక్షోభంలోకి నెడుతోంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## రోడ్లను బాగు చేయాలి

ఇటీవల పలు చోట్ల కురిసిన వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహించి రోడ్లు కోతకు గురైయ్యాయి.ఈపరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదేవిధంగా రోడ్లవెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి.

-టి.యోగేందర్, నల్గొండ జిల్లా

## ఏకగ్రీవాల పరంపర కొనసాగాలి

నేడు తెలంగాణలో ప్రజాస్వామిక పండుగ నడుస్తోంది, అయితే చైతన్యంతో నిండినఅడుగులు కూడా నేడుపడుతున్నాయి. అందులో రెండు అంశాలు ఉత్తేజకరంగా ఉన్నయి.ఒకటి ఏకగ్రీవాల పరంపర, మరొకటి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక అయితే మేము ఇన్ని లక్షలు ఊరికి ఇస్తాం అని వాగ్దానం చేస్తున్నారు. అయితేవారు ఇచ్చేడబ్బును గ్రామపంచాయితీ అకౌంట్‌లో జమ చేసి వాటిని గ్రామాభివృద్ధికి వాడుకోవాలి. ఈ రకమైన పని చిన్న గ్రామపంచాయితీలు,గుడెలు తండాలకు ఉపయోగకరంగా ఉంటుంది.ఒక రకంగా ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెడుతుంది.

-అవినాష్ భారత్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

13-12Pg5.qxd:13-12Pg5.qxd 1/1/02 7:12 AM Page 1



## రష్యా-ఉక్రెయిన్ పోరు ముదిరితే..

# మూడో ప్రపంచ యుద్ధమే



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 12:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఉద్దేశిస్తూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని హెచ్చరించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల్లో యుద్ధంలో దాదాపు 25 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. 'రక్తపాతం ఆగిపోవాలని నేను కోరుకుంటున్నా.. గత నెలలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఎక్కువమంది సైనికులే ఉన్నారు. బాంబుల వల్ల మరికొందరు చనిపోయారు. ఇది వెంటనే ఆగిపోవాలి. అందుకు మేము చాలా కష్టపడి పనిచేస్తున్నాం. ఇలాంటి పోరు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. అందరూ ఆటలు ఆడుతున్నారని నేను అంతకుముందే చెప్పాను. అలా జరగాలని కోరుకోవడం లేదు' అని అన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తమ ప్రభుత్వంలో ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. ఇక నాలుగేళ్లుగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో పురోగతి లేకపోవడంపై ట్రంప్ అసహనంతో ఉన్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ అన్నారు. ట్రంప్ ఆయా దేశాల అధికారుల నుంచి మాటలు కాకుండా.. ఫలితాలు కోరుకుంటున్నారన్నారు. చర్చలతో విసిగిపోయిన అధ్యక్షుడు చర్యలకు సిద్ధమైనట్లుగా తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడంలో ట్రంప్ పరిపాలనా సిబ్బంది చురుకుగా ఉన్నారన్నారు. యూరోపియన్ నేతలతో చర్చించేందుకు అధ్యక్షుడు సిద్ధమైనట్లు వెల్లడించారు. పశ్చిమాసియా రాయబారి స్టీవ్ విట్కాఫ్ బృందం రష్యా-ఉక్రెయిన్‌లతో చర్చలు కొనసాగిస్తున్నారన్నారు. ఇక, ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు ట్రంప్ 28 సూత్రాలతో శాంతి ప్రణాళిక ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనపై అసంతృప్తిగా ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ 20 పాయింట్లతో కొత్త ప్రణాళికను ప్రతిపాదించారు. దీన్ని అగ్రరాజ్యం అమెరికాకు ఇప్పటికే అందించినట్లు తెలిపారు. డాన్‌బాస్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించేందుకు సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పునర్నిర్మాణం, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విస్తృత ప్రణాళికపై అమెరికాతో చర్చిస్తామన్నారు.

# నిధుల విడుదలకు కఠిన షరతులు

## పాకిస్థాన్‌కు చుక్కలు చూపిస్తోన్న ఐఎంఎఫ్



**ఇస్లామాబాద్, డిసెంబరు 12:** ఆర్థికంగా కునారిల్లుతున్న పాకిస్థాన్‌కు ప్రస్తుతం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎం), ప్రపంచ బ్యాంకు ఇచ్చే అప్పులే దిక్కు. అయితే, నిధుల విడుదల కోసం ఐఎంఎఫ్ పెడుతున్న షరతులకు పాక్ ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అవినీతి నిరోధక చర్యలు మొదలు మార్కెట్ సరళీకరణ వరకూ ఐఎంఎఫ్ విధిస్తున్న కండీషన్లను అమలు చేయలేక పాక్ పాలకులు ఇక్కట్ల పాలవుతున్నారు. డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న పాక్‌కు ఐఎంఎఫ్ మొత్తం 7 బిలియన్ డాలర్లను బెయిల్ అవుట్ ప్యాకేజీని ప్రకటించింది. విడతల వారీగా నిధుల విడుదలకు నిర్ణయించిన ఐఎంఎఫ్ పాక్‌పై దశలవారీగా షరతులు పెడుతోంది. తాజా విడత నిధుల విడుదలకు కొత్తగా మరో 11 షరతులు విధించింది. దీంతో, ఇప్పటివరకూ విధించిన మొత్తం షరతుల సంఖ్య 64కు చేరింది. ఐఎంఎఫ్ కండీషన్లు యథాతథంగా పాటించేందుకు పాక్ కేవలం 18 నెలల గడువు మాత్రమే లభించింది. తాజా నిబంధనల ప్రకారం.. పాక్ కేంద్ర ప్రభుత్వ అధికారులు తమ ఆస్తిపాస్తుల వివరాలను బహిరంగపరచాల్సి ఉంటుంది. త్వరలో ఈ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు విస్తరించనున్నారు. పాక్ సైన్యానికి వంత పాడుతూ అక్రమాలకు పాల్పడే పాక్ పాలకులకు ఈ నిబంధనతో నోట్లో వెలక్కాయ పడ్డట్టు అయ్యింది. ఈ యేడాది చివరినాటికి ఐఎంఎఫ్ డెడ్‌లైన్ విధించింది. షరతులకు తలొగ్గకపోతే నిధుల రాకడ నిలిచిపోతుంది. నిబంధనలను అమలు చేస్తే అవినీతి, అక్రమాలు బయటపడతాయి. దీంతో పాక్ పాలకులు ఈ పరిస్థితి నుంచి బయలపడేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు. పరిపాలనలో ప్రభుత్వ వైఫల్యాలకు చెక్ పెట్టేందుకు ఐఎంఎఫ్ పలు ఇతర నిబంధనలు కూడా విధించింది. స్థానిక బాండ్ మార్కెట్‌లో సంస్కరణలు, విదేశీ నిధులకు సంబంధించి చెల్లింపులపై ఆంక్షల తొలగింపు వంటివి చేపట్టాలని పాక్‌కు స్పష్టం చేసింది. సైన్యం, అధికారులు కుమ్మక్కు అవుతున్న వైనానికి చెక్ పెట్టేందుకు జాతీయ చక్కెర మార్కెట్ సరళీకరణ విధానాన్ని కూడా సూచించింది. దీంతో పాటు రెవెన్యూ బోర్డు సంస్కరణలు, పన్ను విధానాల్లో మార్పులు, కార్పొరేట్ రంగ నిబంధనల్లో మార్పులు వంటివి పేర్కొంది. ప్రభుత్వ ఆదాయం వచ్చే యేడాది తగ్గిన పక్షంలో మినీబడ్జెట్‌ను కూడా ప్రవేశపట్టాలని స్పష్టం చేసింది. దీంతో, ఐఎంఎఫ్ దూకుడును తట్టుకోలేక పాక్ పాలకులు అల్లాడిపోతున్నారు.

# చైనా బిజినెస్ వీసాలకోసం భారత్ నిబంధనల సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** చైనాకు చెందిన వృత్తి నిపుణులకు బిజినెస్ వీసాలను వేగంగా జారీ చేసేందుకు భారత ప్రభుత్వం నిబంధనలను సడలిస్తోంది. ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఇది ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఈ కొత్త సడలింపుల వల్ల వీసా జారీలో అనవసర జాప్యం తగ్గిపోతుందని, వ్యాపార సంస్థలకు నిపుణుల కొరత ఏర్పడకుండా ఉంటుందని అధికారులు వెల్లడించినట్లు తెలుస్తోంది. వీసా ఆమోద ప్రక్రియను నాలుగు వారాలలోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారని, గతంలో ఉన్న కొన్ని పరిశీలన స్థాయులను కూడా తొలగించారని వారు వివరించారు. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమైన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదాలను పక్కనపెట్టి, ప్రపంచ శాంతి కోసం అన్ని రంగాల్లో కలిసి పనిచేయాలని ఆ భేటీలో ఇరు నేతలు నిర్ణయించుకున్నారు. ఈ సమావేశం తర్వాతే తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల అనంతరం చైనా పౌరులకు ఇచ్చే వీసాలపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. ముఖ్యంగా బిజినెస్ వీసాల పరిశీలనను చాలా కఠినతరం చేసింది.

# వృద్ధురాలి హత్యకు కారణమైన చాట్‌జిపిటి

## కాలిఫోర్నియా కోర్టులో కేసుదాఖలు



**వాషింగ్టన్, డిసెంబర్ 12:** చాట్‌జీపీటీ ఒక వృద్ధురాలి హత్యకు కారణమైందన్న ఆరోపణలతో ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్ సంస్థలు భారీ దావాను ఎదుర్కొంటున్నాయి. అమెరికాలోని కన్సెక్టికట్‌కు చెందిన 83 ఏళ్ల వృద్ధురాలిని ఆమె కుమారుడు దారుణంగా హత్య చేశాడు. అయితే, తన కొడుకులోని మానసిక భ్రమలను, అనుమానాలను చాట్‌జీపీటీ మరింత పెంచి, ఈ దారుణానికి పురిగొల్పిందని మృతురాలి కుటుంబం ఆరోపిస్తూ గురువారం కోర్టును ఆశ్రయించింది. శాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా సుపీరియర్ కోర్టులో దాఖలైన ఈ పిటిషన్‌లోసుజానే ఆడమ్స్ (83) అనే మహిళను ఆమె కుమారుడు స్టెయిన్‌ఎరిక్ సోల్‌బర్గ్ (56) ఆగస్టు 3న వారి ఇంట్లో తీవ్రంగా కొట్టి, గొంతు నులిమి చంపాడు. అతను కూడా కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హత్యకు కొన్ని నెలల ముందు నుంచి సోల్‌బర్గ్ చాట్‌జీపీటీతో జరిపిన సంభాషణలే అతనిని ఈ దారుణానికి ప్రేరేపించాయని దావాలో పేర్కొన్నారు. సోల్‌బర్గ్‌లోని పిచ్చి ఆలోచనలను చాట్‌జీపీటీ ఖండించకుండా, వాటిని నిజమని నమ్మించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. నువ్వు నన్ను చైతన్యవంతం చేశావని చాట్‌జీపీటీతనతో చెప్పినట్లు సోల్‌బర్గ్ సోషల్ మీడియాలో వీడియోలు కూడా పోస్ట్ చేశాడు.





# వాయుకాలుష్యంపై చర్చకు రెడీ

- లోక్‌సభలో కేంద్ర మంత్రి రిజిజు ప్రకటన - స్వాగతించిన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- రాజ్యసభలో విపక్ష సభ్యులు కాలుష్యం ప్రస్తావన - కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి వివరణ
- లోక్‌సభలో మళ్లీ సిగరెట్‌పై దుమారం - రాజ్యసభలో వైద్యులు, సిబ్బంది భద్రత బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** వాయు కాలుష్యంతోపాటు అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం లోక్‌సభలో ప్రకటించారు. అంతకు ముందు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాజధాని ఢిల్లీతోపాటు దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని అంటూ వాయుకాలుష్యంపై చర్చ జరగాలన్నారు. కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది, ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ, ముంబై చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం-ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి. వచ్చే ఐదేళ్లలో అయినా, పది సంవత్సరాల్లో అయినా, కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినా కనీసం సమస్య తగ్గించే దిశగా ప్రభుత్వం ఒక పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి" అని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రభుత్వం చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. "ప్రాధాన్యం గల అన్ని అంశాలపై చర్చించేందుకు తాము మొదటి రోజు నుంచే సిద్ధం. సభ్యులందరి సూచనలను వినడానికి, వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. నియమాలు, నిబంధనల ప్రకారం ఈ చర్చను ఎలా తీసుకెళ్లాలన్నదాన్ని పరిశీలిస్తాం" అని రిజిజు చెప్పారు. అటు రాజ్యసభలోనూ ఢిల్లీ వాయు కాలుష్యంపై విపక్ష సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంనరతి కీర్తివర్ధన్ సింగ్ ప్రకటన చేశారు. ప్రపంచ దేశాల్లో గాలి నాణ్యతపై అంతర్జాతీయ సంస్థలు ఇచ్చే నివేదికలను భారత్ అధికారికంగా స్వీకరించదని స్పష్టం చేశారు. ఆ నివేదికల్లో సలహాపూర్వక సిఫార్సులు ఉంటాయే తప్ప, నిర్బంధంగా భారత్ అమలు చేయాల్సిన మార్గదర్శకాలు ఉండవని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలు తమతమ స్థానిక అవసరాలు, భౌగోళిక, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా గాలి నాణ్యతా ప్రమాణాలకు రూపకల్పన చేసుకునేందుకు డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక సహాయకారిగా ఉంటుందే తప్ప, అదే ప్రామాణికంగా మారదని వివరించారు. దేశంలో ప్రజారోగ్యం, పర్యావరణ నాణ్యతల పరిరక్షణ కోసం 12 కీలక కాలుష్య కారకాలను కట్టడి చేయాలనే అంశంపై ఇప్పటికే నేషనల్ ఆంబియెంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (ఎన్‌ఏఏక్యూఎస్) సంస్థకు మార్గదర్శకాలను జారీచేశామని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిసరాల్లో టిఎంసి ఎంపి సౌగతా రాయ్ సిగరెట్ తాగారని బిజెపి సభ్యులు గురువారం లోక్‌షభలో స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం రాతపూర్వకంగా ఓం బిర్లాకు అనురాగ్ ఠాకూర్ ఫిర్యాదు చేశారు. తాజా పరిణామాలపై పార్లమెంట్ వెలుపల సౌగతా రాయ్ స్పందిస్తూ, ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సభ లోపల సిగరెట్లు తాగడంపై నిషేధం ఉంది. కానీ, సభ వెలుపల బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఒక్క సిగరెట్ తాగడం వల్ల కాలుష్యమేమీ పెరిగిపోదన్నారు. ఇక పార్లమెంట్‌లో ఇ-సిగరెట్ తాగడానికి సంబంధించిన రుజువులు ఏమున్నాయో బయటపెట్టాలన్నారు.

## మాజీ స్పీకర్ శివరాజ్‌పాటిల్

# కన్నుమూత



**ముంబయి, డిసెంబరు 12:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్ శివరాజ్ పాటిల్ (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, మహారాష్ట్రలోని లాతూర్‌లో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులను అలంకరించిన శివరాజ్ పాటిల్, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. శివరాజ్ పాటిల్ రాజకీయ ప్రస్థానం చూస్తే 1972లో లాతూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన శివరాజ్ పాటిల్, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పనిచేశారు. 1980లో తొలిసారి లాతూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికై జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటి నుంచి 1999 వరకు వరుసగా ఏడుసార్లు అదే స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది రికార్డు సృష్టించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వాల్లో రక్షణ, వాణిజ్యం, శాస్త్ర సాంకేతికత, పౌర విమానయానం వంటి పలు కీలక శాఖలకు మంత్రిగా సేవలందించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభ స్పీకర్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు.

# మహారాష్ట్రలో 'మహాక్రైమ్‌ఒఎస్'ను ఆవిష్కరించిన మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్యనాదెళ్ల

**ముంబయి, డిసెంబర్ 12:** సైబర్ నేరాల దర్యాప్తును వేగవంతం చేసే లక్ష్యంతో రూపొందించిన 'మహాక్రైమ్‌ఒఎస్‌ఎఐ' ప్లాట్‌ఫామ్‌ను మైక్రోసాఫ్ట్ చైర్మన్, సిఇఒ సత్యనాదెళ్ల శుక్రవారం ఆవిష్కరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మైక్రోసాఫ్ట్ అజూర్ టెక్నాలజీతో పనిచేసే ఈ వ్యవస్థ, పోలీసు అధికారులకు దర్యాప్తులో సహాయపడనుంది. మానవ నైపుణ్యాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి, కేసులను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడుతుంది. భారత్‌లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ప్రకారం, 2024లోనే దేశంలో 36 లక్షలకు పైగా సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థలకు అండగా నిలిచేందుకు సైబర్‌ఐ, మహారాష్ట్ర ప్రభుత్వ సంస్థ మార్వెల్, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ కలిసి ఈ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని 23 పోలీస్ స్టేషన్లలో దీన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ ఈ వ్యవస్థ పనితీరును ప్రశంసించారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న



1,100 పోలీస్ స్టేషన్లకు మహాక్రైమ్‌ఒఎస్ ఎఐ సేవలను విస్తరించాలని ప్రతిపాదించారు. 'పరిపాలన విధానాలను మార్చే ఎఐ కాపిలట్‌లను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. సైబర్ నేరాల పరిష్కారంతో మైక్రోసాఫ్ట్‌తో మా భాగస్వామ్యం మొదలైంది. దీని సామర్థ్యం ఇంకా చాలా పెద్దది అని ఆయన తెలిపారు. మైక్రోసాఫ్ట్ అజూర్ ఓపెన్‌ఎఐ సర్వీస్ ఆధారంగా పనిచేసే ఈ ప్లాట్‌ఫామ్‌లో ఎఐ అసిస్టెంట్లు, ఆటోమేటెడ్ వర్క్‌ఫ్లోలు ఉంటాయి. ఇది డిజిటల్ సాక్ష్యాలను విశ్లేషించడానికి, కేసులను అనుసంధానించడానికి, నేర చట్టాలపై సమాచారాన్ని అందించడానికి ఉపయోగపడుతుంది.

# మద్రాసు హైకోర్టులో ఏదోతప్పు జరుగుతోంది!

## కరూర్ కేసు విచారణలో సుప్రీం ధర్మాసనం సీరియస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అక్కడ ఏదో తప్పు జరుగుతోందని వ్యాఖ్యానిస్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణను మధురై బెంచ్ తిరస్కరించగా, కేవలం రోడ్‌షోలకు మార్గదర్శకాలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై చెన్నై బెంచ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణకు ఆదేశించడాన్ని అనుచితమని గతంలోనే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ, హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది. మేం దీన్ని పరిశీలించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ఎన్.కె. కౌల్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఘటనపై తాము ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌పై స్టేను ఎత్తివేయాలని కోరారు. అయితే, ముందుగా హైకోర్టు పనితీరుకు సంబంధించిన అంశాన్ని తేలుస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

# 75వ పుట్టినరోజు జరుపుకున్న సూపర్‌స్టార్ రజనీకాంత్

**చెన్నై,డిసెంబరు 12:** సినీ ప్రపంచంలో "సూపర్ స్టార్" అంటే ముందుగా గుర్తొచ్చేది రజనీకాంత్ పేరే. పరిచయం అవసరం లేని ఈ మహా నటుడు తన స్టైల్ , మాట తీరు, వినయం, సరళమైన జీవనశైలి అతనిని ఉన్నత స్థాయికి చేర్చాయి. ఈ రోజు రజనీకాంత్ 75వ పుట్టినరోజు పురస్కరించుకొని, ఆయనకి అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 1950 డిసెంబర్ 12న బెంగళూరులోని మధ్యతరగతి మారాఠీ కుటుంబంలో శివాజీ రావు గైక్వాడ్ గా జన్మించిన రజనీ చిన్నతనంలోనే కష్టాలు ఎదుర్కొన్నారు. పోలీస్ కానిస్టేబుల్ అయిన తండ్రి రామోజీరావు, గృహిణి తల్లి జిజాబాయికి జన్మించిన రజనీకి చిన్న వయసులోనే తల్లి కోల్పోవడం పెద్ద దెబ్బైంది. కుటుంబ పరిస్థితులు క్షీణించడంతో చదువు పూర్తయ్యాక బెంగళూరు ట్రాన్స్‌పోర్ట్‌లో బస్ కండక్టర్‌గా ఉద్యోగం చేపట్టారు. అయితే నటనపై ఉన్న ఆయన ప్రేమ మాత్రం ఎప్పుడూ తగ్గలేదు. జీతం నుంచి సొమ్ము సేవ్ చేసి నటనా తరగతుల్లో చేరి తన కలను కొనసాగించారు. ఈ నటనాభిలాష ఆయనను చివరకు చెన్నై ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ వరకు తీసుకెళ్లింది. అక్కడే ఆయన జీవితంలో కీలక మలుపు. దర్శకుడు కే. బాలచందర్. రజనీ ఎనర్జీ, నటనను చూసి ఇక నుండి నీ పేరు రజనీకాంత్. నువ్వు స్టార్ అవుతావు అని చెప్పి సినీరంగంలోకి పరిచయం చేశారు. అలా 1975లో అపూర్వ రాగాలు ద్వారా తొలిసారి స్క్రీన్‌పై కనిపించిన రజనీ, చిన్న పాత్రలోనే ప్రేక్షకులను ఆకర్షించాడు. 1975-1978 మధ్య 50కి పైగా సినిమాల్లో నటిస్తూ నెగటివ్ రోల్స్ , గంభీర పాత్రలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 1978లో భైరవి విడుదలై రజనీకి హీరోగా మంచి పేరు తెచ్చింది.. అక్కడినుంచే సూపర్ స్టార్ బిరుదు పాపులర్ అయింది. తర్వాత అన్నామలై, ముళ్ల మలార్, మూండ్రు ముగం వంటి సినిమాలతో ఆయన నటనా పటిమని చూపించారు. 1980-1990 మధ్య రజనీ సౌత్ లో దేవుడి స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్న కాలం. బాషా (1995) అయితే రజనీకాంత్‌కి కెరీర్‌లోనే ఒక మైలురాయి. ఒక్కసారి చెప్తే వంద సార్లు చెప్పినట్టే'వంటి డైలాగ్స్ ఆయన స్టార్‌డమ్‌ను ఆకాశానికెత్తాయి. తర్వాత శివాజీ (2007), ఎంథిరన్/రోబో (2010), 2.0 (2018) వంటి భారీ చిత్రాలతో రజనీ పాన్‌ఇండియా, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. హిందీ చిత్రాల్లోనూ నటించి దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందారు. ముత్తురామన్‌రజనీ కాంబో 20కి పైగా హిట్లు ఇచ్చి తమిళ సినీరంగంలో ఐకానిక్ జంటగా నిలిచింది. యాక్షన్ సీన్స్ విషయానికి వస్తే, రజనీ స్టంట్స్ చాలా వరకు స్వయంగా చేయడం ఆయన ప్రత్యేకత. 2011లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చినా, సింగపూర్‌లో చికిత్స తర్వాత రజనీ మళ్లీ నిలబడటం ఆయన మనోబలానికి నిదర్శనం. 2014లో సోషల్ మీడియాలోకి వచ్చిన రోజే లక్షన్నర ఫాలోవర్లను సంపాదించడం రజనీ గ్లోబల్ పాపులారిటీని మరోసారి నిరూపించింది. జపాన్‌లో ముత్తు రికార్డులు, జైలర్ బ్లాక్‌బస్టర్‌గా 500 కోట్లు దాటింది.

# సంక్షిప్తంగా..

## సితామర్హి జిల్లాలో 7400 మందికి హెచ్‌ఐవి




**పాట్నా, డిసెంబరు 12:** ప్రభుత్వాలు ఎంతగా ప్రచారం చేస్తున్నా హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో సరైన అవగాహన కొరవడుతూనే ఉంది. ఫలితంగా ప్రమాదకరమైన ఈ వైరస్ వ్యాప్తి కొన్ని ప్రాంతాల్లో ఆందోళనకర స్థాయిలో కొనసాగుతోంది. బీహార్‌లోని సీతామర్హిజిల్లాలో హెచ్‌ఐవీ మహమ్మారి విజృంభిస్తోంది. జిల్లావ్యాప్తంగా ఏకంగా 7,400 మంది ఈ వైరస్ బారిన పడినట్లు అధికారిక నివేదిక వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, బాధితుల్లో 400 మంది చిన్నారులు కూడా ఉండటం. జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ షాకింగ్ వాస్తవాలు బయటపడ్డాయి. వైరస్ బారిన పడిన చిన్నారులకు వారి తల్లిదండ్రుల నుంచే ఈ వ్యాధి సంక్రమించినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రుల్లో ఎవరికి హెచ్‌ఐవీ ఉన్నా, పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని వారు వివరిస్తున్నారు.

## కర్ణాటకలో డికె విందు రాజకీయం



**బెంగళూరు, డిసెంబర్ 12:** కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సిఎం డికె శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. బిజెపి నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు.

## క్రిప్టో మొఘల్ డూ క్వాన్‌కు 15 యేళ్ల జైలుశిక్ష



**న్యూయార్క్, డిసెంబరు 12:** క్రిప్టో కరెన్సీ టైకూన్ డూ క్వాన్‌కు 15 యేళ్ల జైలుశిక్ష పడింది. అమెరికా కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. డూ క్వాన్ కంపెనీ అవకతవకలకు పాల్పడింది. దీని వల్ల సుమారు 40 బిలియన్ డాలర్ల క్రిప్టో పెట్టుబడులు ఆవిరైపోయాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా క్రిప్టో మార్కెట్ పతనమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. క్వాన్ రెండు రకాల డిజిటల్ కరెన్సీలను నడిపారు. న్యూయార్క్ కోర్టు అతనికి శిక్ష వేసింది. ఆగస్టులో జరిగిన విచారణ సమయంలో అతను తప్పు చేసినట్లు అంగీకరించాడు. డూ క్వాన్‌ను పట్టుకునేందుకు పోలీసులు ఆసియా, యూరోప్ దేశాల్లో అన్వేషించారు. క్రిప్టోకు చెందిన టెర్రా కంపెనీని అతడు స్థాపించాడు. శిక్షలో భాగంగా తొలుత అమెరికాలో ఆ తర్వాత దక్షిణకొరియాలో సగం శిక్షను అనుభవించనున్నారు. 40 బిలియన్ల డాలర్ల ఫ్రాడ్ వల్ల.. 2022లో స్టాక్ మార్కెట్‌లో ఎఫ్‌టిఎక్స్ కుప్పకూలింది.

## బ్రిటన్ మ్యూజియంలో భారీ చోరీ

**లండన్, డిసెంబర్12:** బ్రిటన్‌లోని బ్రిస్టల్ నగరంలో ఉన్న ఒక మ్యూజియంలో భారీ దొంగతనం జరిగింది. దుండగులు 600కు పైగా అత్యంత విలువైన వస్తువులను అపహరించారు. వాటిలో బ్రిటిష్ కాలంనాటి భారతీయ కళాఖండాలు కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి, ప్రజల సహాయం కోరుతున్నారు. బ్రిస్టల్‌లోని బ్రిటిష్ ఎంపైర్ అండ్ కామన్వెల్త్ మ్యూజియంలో సెప్టెంబర్ 25న తెల్లవారుఝామున 1 నుంచి 2 గంటల మధ్య ఈ చోరీ జరిగింది. గల్లంతయిన వస్తువులలో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారికి చెందిన నడుము పట్టీ బకిల్, దంతంతో చేసిన బుద్ధుడి విగ్రహంవంటి అమూల్యమూన భారతీయ వస్తువులు ఉన్నాయి. ఈ కళాఖండాలు బ్రిటిష్ చరిత్రకు సంబంధించిన కీలక ఆధారాలని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎవాన్ అండ్ సోమర్‌సెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నలుగురు అనుమానితులు ఉన్న ఒక సిసిటివి ఫుటేజ్‌ను విడుదల చేశారు.

13-12Pg6exHMNWJQEV.qxd:13-12Pg6exHMNWJQEV.qxd 1/1/02 8:36 AM Page 1



# ఎపి రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించండి



- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఈ లేఖలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని 2024 జూన్ 2వ తేదీ నుంచి చేరుస్తూ విభజన చట్టంలోని సెక్షన్ 5(2)ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. చట్టాన్ని సవరించాలని విజ్ఞప్తి చేసింది. ఎప్పటి నుంచి దాన్ని అమల్లోకి తేవాలో స్పష్టత ఇవ్వాలంటూ కేంద్ర హోం శాఖ ఈ నెల 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆ అంశంపై స్పష్టత ఇస్తూ కేంద్ర హోం శాఖకు తాజాగా లేఖ పంపారు. అంతేకాకుండా 2024 జూన్ 2వ తేదీ నుంచి అమరావతి ఏపీ రాజధానిగా ఉంటుందని విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో చేర్చాలని కోరారు. విభజన చట్టంలో హైదరాబాద్ పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పిన నేపథ్యంలో 2024 జూన్ 2 నుంచి అమరావతిని ఏపీ రాజధానిగా పేర్కొనడం సబబుగా ఉంటుందని కేంద్ర హోం శాఖ కార్యదర్శికి తెలిపారు.

అందుకు దీని ఆధారంగా కేంద్ర హోం శాఖ కేబినెట్ నోట్ తయారుచేసి, మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనకు డిసెంబర్ చివరి వారానికల్లా కేబినెట్ ఇందుకు ఆమోదముద్ర వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ చట్టసవరణ బిల్లు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల ముందుకు రావొచ్చనని సమాచారం. ఇక అమరావతికి రాజధాని హోదా 2014 నుంచి ఇవ్వాలా? 2024 నుంచి ఇవ్వాలా? అన్న సాంకేతిక అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టత అడిగారు. ఈసారి కాకపోయినా వచ్చే సమావేశాల్లోనయినా పార్లమెంటులో పెట్టిస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల అమరావతిలో 16 జాతీయ సంస్థల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.3,000 వేల కోట్లన వ్యయంతో కేంద్ర సచివాలయం, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, కాగ్ కార్యాలయం, పోస్టల్ శాఖ ప్రాంతీయ కార్యాలయం, కేంద్రీయ విద్యాలయాలు, రూ.2,500 కోట్లతో రైల్వే లైన్, ఔటర్ రింగ్‌రోడ్ ఇలా అన్నీ వస్తున్నాయి. దీంతో పాటు ఇప్పుడు కొన్ని వేల మంది కార్మికులు రాత్రింబవళ్లు పనిచేసి అమరావతిని నిర్మిస్తున్నారని పెమ్మసాని వివరించారు.

## సమన్వయంతోనే సాధ్యమన్న కేంద్ర మంత్రి

గుంటూరు లోక్‌సభ స్థానం పరిధిలో ఈఎస్ఐ ఆసుపత్రి కోసం మా కార్యాలయ సిబ్బంది 30సార్లు సంబంధిత విభాగాల వద్దకు, నేను ఐదుసార్లు ఆ మంత్రుల వద్దకు వెళ్లాల్సి వచ్చింది. ఒక చిన్న ఆసుపత్రికే ఇంత పని ఉంటే, మహా నగరాన్ని నిర్మించి, అందులోకి ఇన్ని సంస్థలను తీసుకు రావాలంటే కేంద్ర, రాష్ట్రాల మధ్య ఎంత సమన్వయం ఉండాలో అర్థం చేసుకోవాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఇవన్నీ చేయటం చేతకాకే జగన్ కేవలం బటన్ నొక్కుడుతోనే ఐదేళ్లూ గడిపేశారు. ఆయన కనీసం ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి ఉంటే అభివృద్ధి చేయడం ఎంత కష్టమో అర్థమయ్యేదని ఈ సందర్భంగా రాజధాని అమరావతిని ఉద్దేశించి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.






# రాజధాని ప్రాంత వినోద కేంద్రం మంగినపూడి బీచ్‌కు మహర్దశ

- రూ.150 కోట్లతో అభివృద్ధి
- రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: బందరు (మచిలీపట్నం) మంగినపూడి బీచ్‌కి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎన్నో గాథలకు, చరిత్రకు ఇదో వేదిక, కవులను, రచయితలను, ప్రకృతి ప్రేమికులకు ఈ సముద్ర తీరం ఓ వస్తువు, నెలవు, విశాఖ బీచ్ తరువాత అంత గుర్తింపు ఉన్న ఈ బీచ్ ఎందుకో అనుకున్నంతగా అభివృద్ధి చెందలేదు. రాష్ట్ర రాజధాని అమరావతి, విజయవాడ, హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు దగ్గరగా ఉన్న విస్తారమైన సముద్ర తీరం ఇదే. మంగినపూడి వద్ద మసులా బీచ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదే విధంగా కార్తిక స్నానాల సమయంలో బీచ్ పర్యాటకులతో కిటకిటలాడుతుంది. లక్షల్లో జనం రావడంతో సందడి వాతావరణం నెలకొంది. బీచ్ వారాంతాల్లోనూ పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చి సందడి చేస్తారు. సరైన వసతులు లేకపోవడంతో కొద్ది సేపు ఉండి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం చొరవతో త్వరలో స్నానపు గదులు, విశ్రాంతి భవనాలు, హోటళ్లు వంటి వసతులు సమకూరనుంది. తాజాగా ఈ బీచ్ అభివృద్ధికి ప్రభుత్వం భారీగానే నిధులు కేటాయించింది. దాంతో బీచ్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.157.33 కోట్ల అంచనా వ్యయంతో మంగినపూడి తీరం వద్ద లార్జ్ అవ్యూజ్‌మెంట్ పార్కు కమ్ రిసార్టులు నిర్మించనున్నారు. ఇప్పటికే మైరా బే వ్యూ రిసార్ట్స్ సంస్థకు 20 ఎకరాల భూమి కేటాయించినట్లు పర్యాటక శాఖ తెలిపింది. రిసార్టుల ప్రాజెక్టులో 30 వేల చదరపు అడుగుల్లో అవ్యూజ్‌మెంట్ పార్కు, 25వేల చ.అ. వాటర్ పార్కు, రైడ్స్, 150 గదులు, 5 రెస్టారెంట్లు, బార్, కన్వెన్షన్ సెంటర్ 16 వేల చదరపు అడుగుల్లో, వెల్‌నెస్ స్పాలు, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా 380, పరోక్షంగా 600 మందికి ఉపాధి లభించనుంది. దీంతో మంగినపూడి తీరం ఆతిథ్య, వినోద కేంద్రానికి నెలవుగా మారనుందని ఆశాభావం అందరిలో వ్యక్తం అవుతోంది. మంగినపూడి తీరంలో పర్యాటక అభివృద్ధికి 83 ఎకరాలు భూమి కేటాయించాలని మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఇందులో రోడ్ల నిర్మాణానికి 16 ఎకరాలు పోను మిగిలిన 64 ఎకరాల్లో రిసార్టులు, రెస్టారెంట్లు, స్నానపు గదులు, పలు భవనాలు, హోటళ్ల తదితర ప్రైవేటు, ప్రభుత్వ సౌకర్యాల కల్పన కోసం భూమి కేటాయించేందుకు అనుమతించాలని కోరారు. ఈ ఏడాది మసూలా బీచ్ ఫెస్టివల్‌కు మంచి గుర్తింపు రావడంతో మంత్రి కొల్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బీచ్ పర్యాటకానికి మంగినపూడి అనుకూలమైంది. పలు నిర్మాణాలు చేపట్టే విధంగా సౌకర్యాల కల్పనకు భూమి కేటాయింపు అనుమతులపై ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టాం. త్వరలో తీరంలో సౌకర్యాలు ఏర్పాటు కానున్నాయని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. బీచ్‌లో అనేక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా 380, పరోక్షంగా 600 మందికి ఉపాధి లభించనుంది. దీంతో మంగినపూడి తీరం ఆతిథ్య, వినోద కేంద్రానికి నెలవుగా మారనుందని ఆశాభావం అందరిలో వ్యక్తం అవుతోంది.

# తేమ 18% వరకు ఉన్నా పత్తి కొనుగోలు చేయండి

**లోక్‌సభలో కేంద్రానికి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు విజ్ఞప్తి**



విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: పత్తి కొనుగోళ్ళ విషయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన కఠిన నిబంధనల కారణంగా రైతులు విధి లేని పరిస్థితుల్లో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని, అందువల్ల 18% తేమ ఉన్నా కొనుగోలు చేసేలా నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయన లోక్‌సభలో నిన్నజీరో అవర్‌లో దీనిపై మాట్లాడారు. 'పత్తి కొనుగోలు చేయాలంటే అందులో తేమశాతం 8-12%కి మించకూడదన్న నిబంధన రైతులకు గుదిబండగా మారింది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల కారణంగా తీర ప్రాంతంలో తేమశాతం దీనికంటే ఎక్కువగా ఉంటుంది. రైతులకు ఎల్1/ ఎల్2/ ఎల్3 జిన్నింగ్ మిల్లులు కేటాయించడం వల్ల వాళ్ళు తమ సమీపంలో ఉన్న మిల్లులను ఎంచుకొనే వీల్లేకుండా పోతోంది. దానివల్ల వారు తక్కువ ధరలకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సిసీఐ నిబంధనలను సడలించాలి. అదే సమయంలో అన్ని జిన్నింగ్ మిల్లులను తెరిచి 18% వరకు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసి ఆ నిష్పత్తి ప్రకారం కనీస మద్దతు ధర చెల్లించేలా నిర్దేశించాలి. వర్షం నీరు తాకిన, రంగుమారిన పత్తిన ప్రత్యేక కేటగిరీ కింద తగిన ధరకు కొనుగోలు చేయాలి. రాష్ట్ర రైతులు ఇప్పటికే పలు వైపరీత్యాలతో ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నిబంధనలతో వారి కష్టాలను రెట్టింపు చేయడం భావ్యం కాదు. వ్యవసాయదారుల జీవనోపాధిని రక్షించి, రాష్ట్రంలో పత్తి సాగును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులను ఆదుకోవాలి. దేశంలో అత్యధికంగా పత్తి సాగుచేసే తొలి ఐదు రాష్ట్రాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ యేటా 20 లక్షల బేళ్ళు అందిస్తోంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పంట సాగైంది. సుమారు 8 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. అయితే మొంథా తీవ్ర తుఫాను కారణంగా 1.08 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతింది. సుమారు 1.25 లక్షల టన్నుల పత్తి రంగు మారింది. తీరప్రాంతంలోని ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని రైతులు తీవ్ర ప్రభావానికి గురయ్యారు' అని లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు.

# విధుల్లో చేరిన గనుల శాఖ అధికారులకు పోస్టింగ్‌లు

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: దాదాపు 13 నెలల పాటు సెలవులో ఉండి, ఇటీవలే విధుల్లో చేరిన గనుల శాఖ అధికారులకు పోస్టింగ్‌లిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఇద్దరు ఉపసంచాల కులు, నలుగురు సహాయ సంచాలకులకు గతంలో వారు పనిచేసిన స్థానాల్లో పోస్టింగ్‌లు ఇచ్చినప్పటికీ, వర్కింగ్ ఎరేంజ్‌మెంట్ కింద ఇతర చోట్ల విధులు అప్పగిస్తూ, మెమో జారీ చేసింది. మరికొందరికి స్థానచలనం కల్గింది. ఉప సాచాల కుల్లో బి.జగన్నాథరావుకు విశాఖపట్నం పోస్టింగ్ ఇచ్చినా, కాకినాడలో విధులు కేటా యించారు. ఇ.నర్సింహారెడ్డికి విశాఖపట్నంలో విధులు అప్పగించారు. కర్నూలు డీడీగా ఉన్న రవిచంద్‌కు, సంచాలకుడి కార్యాలయంలో మెరిట్‌లో విధులు కేటాయించారు. ఇప్పటి వరకు మెరిట్‌లో డీడీగా ఉన్న జి.వెంకటేశ్వర్లుకు కర్నూలు డీడీగా విధులు అప్పగించారు. అన్నమయ్య జిల్లా గనుల శాఖ అధికారి (రాయ చోటి) ఆర్.రాజేష్, పల్నాడు జిల్లా గనుల శాఖ అధికారి (నర్స రావు పేట) బి.నాగిణిలకు సంచాలకుడి కార్యాలయంలో విదులు కేటాయించారు. సాయిరామ్‌సింగ్‌కు రాయచోటిలో ఏడీగా విధులు అప్పగించారు. ఏడీ రవిప్రసాద్‌కు మార్కాపురం డివిజనల్ గనుల శాఖ అధికారిగా విధులు కేటాయించారు.

# వేతనాలు పెంచాలని అంగన్వాడీల ఆందోళన



రాయచోటి టౌన్, డిసెంబరు 12 ప్రభాతవార్త: వేతనాలు పెంచాలని శుక్రవారం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి, శ్రీలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబుళమ్మ, ఎఐటియుసి తరుపున సరోజ మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్స్‌ను నాల్గవ తర గతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.24,300 ఇవ్వాలని, హెల్పర్లను మూడవ తరగతి ఉద్యోగులుగా మార్చి రూ.20,400 జీతం ఇచ్చేవరకు నిరవధిక పోరాటాలు చేస్తామని తెలిపారు. గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. షరతులు లేకుండా 1810 మంది మినీ వర్కర్స్‌ను మెయిన్ వర్కర్స్‌గా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి యాప్‌ల పేరుతో పని భారం పెంచిందే కానీ వేతనం పెంచ లేదని మండి పడ్డారు. ప్రమోషన్‌లు ఇవ్వాలని రిటైర్ట్ మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, జనాభా కానుగుణంగా కొత్త అంగన్వాడీ కేంద్రాలు తెచ్చి పేద బాలింతలకి గర్భవతులకి ఆహార, ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. కనీస వేతనాలతో పాటు పెండింగ్ జీతాలు, బిల్లులు సకాలంలో ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ ఆఫీస్ లోకి పెద్ద ఎత్తున అంగన్వాడీలు దూసుకు పోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అర్బన్ సిఐ బీవీ చలపతి బందోబస్తే చేసి అంగన్వాడీలను, కార్మిక నాయకుల నిలువరిం చారు. తర్వాత పీడీ హైమావతికి, ఆర్‌డిఓ మధుసూదన్ రావుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 16వ తేదీ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఐసీడీస్ అధికారులతో, యూనియన్ ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కృషి చేస్తానని హామీఇచ్చినట్లు తెలిపారు. అంగన్వాడీలకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండెం.సుధీర్ కుమార్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు యం.గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధిగాళ్ల. శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి రంగారెడ్డిలతో పాటు జిల్లా నలుమూలల నుండి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 31తో కార్మిక సంక్షేమ స్ప్రీ పథకం గడువు ముగింపు

**ఇఎస్ఐసి రీజనల్ డైరెక్టర్ మళ్ళ రామారావు**

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: వివిధ రకాల ఉపాధి కల్పనా సంస్థలతో పాటు అందులో పని చేసే కార్మికులను ప్రోత్సహించేందుకు ఈ.ఎస్.ఐ.సి. ప్రవేశపెట్టిన స్ప్రీ (స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ది ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయిస్- 2025) పథకం గడువు ఈ నెల 31తో ముగియనున్నది, ఈఎస్ఐలో ఇప్పటి వరకు నమోదు చేసుకోని కంపెనీలు, సంస్థలు అర్హత కలిగిన ఉద్యోగులను స్వీయ నమోదుకు ప్రోత్సహించ డానికి ఈ ఏడాది జూలై 1వ తారీకు నుండి ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో 2,50,000 మంది కార్మికులను రిజిస్ట్రేషన్ చేయించి వారికి సామాజిక భద్రత కల్పించినట్లుగా ఆంధ్రప్రదేశ్ ఈఎస్ఐసీ రీజనల్ డైరెక్టర్ మళ్ళ రామారావు వివరించారు. వీరి రిజిస్ట్రేషన్ సమయంలో ఎటువంటి పాత రికార్డులను తనిఖీ చేయలేదని ఈ పథకం కింద సుమారుగా సుమారు 2000 కంపెనీలు/ యాజమాన్యాలు పాత బకాయిల నుంచి లబ్ధి పొందాయని ఆయన వివరించారు. ఈ పథకం 31 డిసెంబర్ 2025 తో ముగియనుండటంతో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులను నియమించుకున్న కర్మాగారాలు, దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, సినిమా థియేటర్లు, రవాణా సంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థలు, మొదలైన వాటిని నిర్వహించేవారు ఎస్ఐసి పోర్టల్‌లో శ్రమసువిధ పోర్టల్ లేదా ఎంసీఏ పోర్టల్ ద్వారా తమ సంస్థలను ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలని, ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్, సరళమైనదన్నారు. ఈ పథకం కింద యజమాని పేర్కొన్న తేదీ నుంచి కవరేజ్ ప్రారంభించబడుతుందని, దీనికి గత రికార్డులను సమర్పించవలసిన అవసరం లేదని ఆయన వివరించారు. ఈ పథకం కింద సుమారుగా సుమారు 2000 కంపెనీలు/ యాజమాన్యాలు పాత బకాయిల నుంచి లబ్ధి పొందాయని ఆయన వివరించారు. ఈ పథకం 31 డిసెంబర్ 2025తో ముగియనుండటంతో ఆయన కంపెనీ యాజమాన్యులు, కార్మికులు సామాజిక భద్రత కోసం స్వచ్ఛందంగా వచ్చి రిజిస్ట్రేషన్ పొంది ఈఎస్ఐసి. అందించే పథకాల ద్వారా సామాజిక ఆర్థిక, ఆరోగ్య భద్రతను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలన

**- ఆర్భాటాలు తప్ప ఆచరణలో హామీల అమలు శూన్యం: షర్మిల**


విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి పాలన బాగుందని ప్రధాని చెప్పడం చూస్తుంటే, పచ్చకామెర్లు సోకిన వ్యక్తికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుందని ఎద్దేవా చేశారు. రైతులు, విద్యార్థులు, రోగులు పడుతున్న కష్టాలు ప్రధాని మోదీకి కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నిం చారు. ఈ మేరకు షర్మిల ఒక ప్రకటన విడుదల చేశారు. "గిట్టుబాటు ధర లేక రైతులు పంటల ను తగలబెడుతున్నా, తుపానులతో సర్వం కోల్పోయినా ప్రభుత్వం ఆదుకోలేని నిరక్ష్యం ప్రధానికి కనిపించదు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక వారి కష్టాలు, ఆరోగ్యశ్రీ నిలిచిపోవ డంతో రోగుల వేదన ఆయన దృష్టికి రావడం లేదు" అని ఆమె పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, హామీల అమలులో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను, విభజన హామీలను కూటమి పార్టీలు ప్రధాని కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాయని దుయ్యబట్టారు. "వాళ్ల తల ఊపమంటే ఊపే గొర్రెల్లా మారారు కాబట్టే, మోదీకి కూటమి పాలన భేష్ అనిపి స్తోంది. ప్రధాని హోదాలో ఉండి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలు దాగవు" అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానిది అస మర్థ పాలన అని, ఆర్భాటాలు తప్ప ఆచరణలో హామీల అమలు శూన్యమని విమర్శించారు.

# కొత్త ప్రాజెక్టులు నిర్మించకుండా తెలంగాణను నిలువరించాలి

**కేంద్ర జలశక్తి శాఖ, జల సంఘం, కృష్ణా బోర్డులకు ఎపి లేఖ**

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టులను నిర్మించకుండా తెలంగాణను అడ్డుకోవాలని కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ కేంద్ర జలశక్తి కార్యదర్శికి తాజాగా లేఖ రాశారు. 'కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో 16 ప్రాజెక్టులకు సంబంధించి డీపీఆర్‌ల తయారీకి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో నష్టం కల్గిస్తుంది. రాష్ట్ర విభజన చట్టానికి ఇది పూర్తిగా విరుద్ధం. పైగా ప్రస్తుతం ఈ అంశాలు ట్రిబ్యునల్ పరిధిలో ఉన్నాయి. కేంద్రం, ట్రిబ్యునల్‌కు అదనపు అంశాల కింద కొన్ని అంశాలు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ 16 కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్ తయారీకి పూనుకోవడం కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుంది' అని అందులో పేర్కొన్నారు.

కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు, కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్‌కు సైతం ఆ లేఖలు పంపారు. అందులో రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ఇప్పటికే 42 కొత్త ప్రాజెక్టులను చేపట్టింది. ఈ అంశంపై కృష్ణా బోర్డుకు ఫిర్యాదు చేశాం. కేంద్ర జల్ శక్తికి, కేంద్ర జలసంఘానికి కూడా ఫిర్యాదులు ఇచ్చాం. ఆ ప్రతులూ ఇక్కడ జత చేస్తున్నాం. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రమైనా కొత్త ప్రాజెక్టులు చేపట్టాలంటే కృష్ణా బోర్డు, కేంద్ర జల సంఘం ముందుంచిన తర్వాత ఎపెక్స్ కౌన్సిల్ ఆమోదం మేరకే వాటిని చేపట్టవలిసి ఉంటుంది. కేంద్ర జలసంఘం సాంకేతికంగా, ఆర్థికంగా మదింపు చేయని, కేంద్ర జలవనరుల శాఖ నుంచి సాంకేతిక సలహా కమిటీ ఆమోదం పొందని ఏ ప్రాజెక్ట్ అయినా కొత్త ప్రాజెక్టుగానే పరిగణిస్తామని రెండో ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం తీర్పు చెప్పింది. రాష్ట్ర విభజనకు ముందు చేపట్టినా, తర్వాత చేపట్టినా అలాంటి ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టుగానే పరిగణిస్తామని ఎపెక్స్ కౌన్సిల్ పేర్కొంది. తెలంగాణ కొత్తగా నోటిపై చేసిన 16 సాగునీటి ప్రాజెక్టులు కొత్తవే. ఈ నేపథ్యంలో కొత్త ప్రాజెక్టులకు ఎలాంటి హైడ్రాలాజికల్ అనుమతులు ఇవ్వకుండా చూడాలి. ఎపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టవద్దని తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర జల్‌శక్తి కార్యదర్శి ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.




# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగాసనా టోర్నీ

అనంతపురం, డిసెంబరు 12 ప్రభాతవార్త బ్యూరో: యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 14 వరకు అనంతపురం శివారులోని ఆలమూరు రోడ్‌లోని పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో 6వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ యోగాసనా చాంపియన్‌షిప్ 2025-26 కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు రాధిక, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె వెంకట్‌కృష్ణ కిషోర్, ఇతర పలువురు ప్రముఖులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు, దృఢ సంకల్పం, ఏకాగ్రత, మనశ్శాంతి ఇవన్నీ యోగానే ఇస్తుందన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక సమావేశంలో మాట్లాడుతూ ఎపిలో యోగాసన క్రీడను గ్రామస్థాయికి చేర్చడమే మా లక్ష్యమన్నారు. యోగాసనం కేవలం కళ మాత్రమే కాదు ఇది అంతర్జాతీయ స్థాయిలో భవిష్యత్తు ఉన్న స్పోర్ట్. సరైన ప్రోత్సాహం లభిస్తే మన రాష్ట్ర పిల్లలు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్ వేదికపై కూడా మెరిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షాప్ అబ్జర్వర్ నాగేంద్ర, మీనాక్షి ఫౌండేషన్ ఛైర్మన్ రమణ, తేజ ఇనిస్టిట్యూట్ నుంచి ఆదర్స్, ఎంజీ మొబైల్స్ డైరెక్టర్ డాక్టర్ సోమనాథ, యోగాసన భారత్ పరిశీలకుడు నంద కృపాకర్, జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ మారుతీ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్, ట్రెజరర్ అంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ వెంకట్, సభ్యులు పుల్లయ్య, తారక్ తదితరులు పాల్గొన్నారు. ఈ చాంపియన్ షిప్‌లో వివిధ యోగాసన విభాగాల్లో పోటీలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి.

# ఎస్‌సి పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు విడుదల చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఎస్‌సి పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సి న సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేయాలని, వారిపై వివక్ష తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. దళిత పారిశ్రామికవేత్తలకు గత మూడేళ్లుగా రావాల్సి న పారిశ్రామిక సబ్సిడీలను విడుదల చేయడం లేదని చెప్పారు. దీంతో విసిగిపోయిన వారందరూ మంగళగిరిలోని ఎపిఐఐసి ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు అందరూ వచ్చి అక్కడ ఆందోళనలో పాల్గొంటున్నారని వివరించారు. అయితే మహిళలు వాష్‌రూముకు వెళ్లేందుకు కూడా అక్కడ అనుమతి ఇవ్వడం లేదని, దీనికి కారణమైన ప్రభుత్వంపైనా, బాధ్యులపైనా ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. దీనిపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉందన్నారు. వారికి ఇవ్వాల్సి న బకాయిలు విడుదల చేస్తే అక్కడ ఆందోళన చేయాల్సి న అవసరం ఉండదని చెప్పారు. మరోవైపు మూడేళ్లుగా వీరికి సబ్సిడీ విడుదల చేయడంలో వైసిపి, టిడిపి పాలకులు తీవ్ర నిరక్ష్యంగా ఉన్నారని అన్నారు. ఇంటికో పారిశ్రామివేత్త తయారవ్వాలని చెబుతున్న చంద్రబాబునాయుడు ఆచరణలో అటువంటిదేమీ చేయకపోగా పూర్తి నిరుత్సాహపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి పెండింగ్ ప్రోత్సాహకాల నిధులు ఇవ్వాలని కోరారు.



# శివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి**

శ్రీకాళహస్తి, డిసెంబరు 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి అంటే 'బ్రాండ్ అభివృద్ధి' అని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాదర్బార్ సందర్భంగా ఆయన పంచాయతీ రాజ్ అతిథిగృహంలో ప్రజా సమస్యలను స్వీకరించారు. అధికారులకు దిశానిర్దేశం చేసారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి మాసంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ మేరకు ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డిలు రూపొందించిన అంచనా ప్రతిపాదనలను ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చించి ఆమోదించామని వివరించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంతో కీలకమని వివరించారు శివయ్య పండుగను జవాబుదారితనంతో పారదర్శకత్వంతో నిర్వహించాలని వచ్చిన భక్తులు ఉత్సవాలను మెచ్చుకోవాలని అలాగే మహాశివరాత్రి పర్వదినాన వచ్చిన భక్తులకు సుదర్శనం సత్వర దర్శనం ఏర్పాటు చేయాలని సూచించారు.

13-12P..g7exHMNWJQEV.qxd:13-12P..g7exHMNWJQEV.qxd 1/1/02 8:37 AM Page 1






## పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ పరికరాలు

అనంతపురము, డిసెంబరు 12 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం నగరపాలక సంస్థ ఆవరణలో డిస్కవరీ అనంతపురం స్వచ్ఛంద సంస్థ శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, తదితరులతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛంద సంస్థ ఉచితంగా అందిస్తున్న సేఫ్టీ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనిల్‌ను ఛైర్మన్ అభినందించారు. అలాగే పర్యావరణహిత బట్ట సంచులను, షూ, కళ్ళ జోళ్లు, మాస్కులు, గ్లోవ్స్ తదితర పరికరాలను పలువురు పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు.

# గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో సంస్కరణల దిశగా అడుగులు

**- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాలోచనలు**

సచివాలయం, డిసెంబరు 12 ప్రభాతవార్త: పంచాయితీ రాజ్ పాలనలో వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టి గ్రామ స్వరాజ్య సాధన దిశగా స్థానిక సంస్థల పాలకులను, ఉద్యోగులను ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ శాఖల మంత్రి పవన్ కల్యాణ్. ఈ క్రమంలోనే గ్రామీణాభివీద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ శాఖలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పరిపాలన ప్రక్రియలో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ శాఖల్లో ఉన్న ఉద్యోగుల ప్యాట్రన్, క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు ఉన్న హోదాలపై చర్చించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం కావడంతోపాటు, ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టంచేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం, మ్యాజిక్ డ్రెయిన్ పైలెట్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావిస్తూ ఇలాంటి నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ శాఖల్లో ఉన్న ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన, భరోసా ఇచ్చే పరిస్థితులు తీసుకురావాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రోడ్లతోపాటు స్వచ్ఛమైన జలాన్ని అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం, ఇందులో భాగంగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ బలోపేతం కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ చేసేలా సాంకేతికపరంగా శాఖలో మార్పులు





అవసరమని చెప్పారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో తీసుకొచ్చే ప్రతి సంస్కరణ అంతిమంగా ప్రజలకు మేలు కలిగించేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, బెస్ట్ ప్రాక్టీసెస్‌పై సత్వరమే నివేదిక ఇవ్వాలని పేషీ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై వారం రోజుల్లో సమీక్ష చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీకృష్ణతేజ, ఓఎస్డి శ్రీవేంకట కృష్ణ పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో భవానీ దీక్షల విరమణ ఉత్సవాలు

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 12 ప్రభాతవార్త: రెండోరోజు భవానీ దీక్షలు విరమణ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం దీక్షధారులు భక్తుల సంఖ్య పెరిగింది. భక్తిశ్రద్ధలతో ఇరుముడులను శిరస్సున ధరించి దుర్గమ్మవారి ఆలయానికి జై దుర్గా... జైజై దుర్గా నామస్మరణతో చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ఇరుముడులు భక్తితో సమర్పించుకున్నారు. శ్రీ అమ్మవారు దీక్షల సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూల అలంకరణతో భక్తులను అనుగ్రహించారు.





## కలువాయమ్మ! కాపాడమ్మా!!

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 12 ప్రభాతవార్త: కలువాయి మండలాన్ని ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధి నుండి గూడూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని తిరుపతి జిల్లాకు మార్పు విషయమై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కలువాయి మండల ప్రజలు ఇందుకు వ్యతిరేఖంగా నిరసనలు ర్యాలీలు కలువాయి సేవ్ నిరసన సెగలు ఉధృతమౌతున్నాయి. కలువాయి సేవ్, తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అంటూ స్థానిక బస్టాండ్ కూడలి నందు 4 వ రోజు శుక్రవారం రిలే నిరాహారదీక్షకు నిరసనకారులు మండలంలోని చింతలాత్మకూరు సర్పంచ్ ప్రభావతమ్మ తోపాటు తిరుమలపాడులోని మహిళలు పెద్దఎత్తున నిరాహారదీక్షలలో పాల్గొన్నారు. అన్ని ఉపాధ్యాయ యూనియన్ సంఘాల నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు పెద్దఎత్తున రిలే దీక్షల్లో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు కావాలి

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 12 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా మాకు వద్దు కన్నతల్లి లాంటి నెల్లూరు జిల్లానే మాకు కావాలి అంటూ రాపూరు మండలంలో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాయంత్రం 6 గంటల సమయంలో రాపూరు మండల వాసులమైన తమకు తల్లి లాంటి నెల్లూరు కావాలి తిరుపతి వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాపూరు పాత బస్టాండ్ నుండి బాలాజీ కాంప్లెక్స్ కూడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. సైదాదుపల్లి, సిద్ధవరం, అకిలివలస, పంగిలి గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి వారి నిరసన వ్యక్తం చేశారు.



## కోవూరు లేడీ డాన్ అరుణపై పిడి యాక్ట్

కోవూరు (నెల్లూరు), డిసెంబరు 12 ప్రభాతవార్త: నెల్లూరుజిల్లాలో దొంగతనం, దాడులు, బెదిరింపులు, మోసాలు, గంజాయి కేసులతో పలుమార్లు వివాదాల్లో నిలిచిన లేడీ డాన్ నిడిగుంట అరుణపై అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. కోవూరు మండలం పడుగపాడు గ్రామానికి చెందిన అరుణపై మూడు స్టేషన్లలో పలు కేసులు నమోద య్యాయి. పోలీసుల వివరాల ప్రకారం కోవూరు పోలీస్ స్టేషన్లో దాడి, చీటింగ్ కేసులు, నవాబ్ పేటలో ఓ వ్యక్తిని చంపుతామని బెదిరించిన కేసు, వేదయపాలెంలో గంజాయి కేసుతో పాటు విజయవాడలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసం చేసిన ఘటనలు ఆమెపై నమోదయ్యాయి. వరుస కేసులతో ప్రజల్లో భయం నెలకొంది. పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు అరుణపై పీడీ యాక్ట్ అమలు చేశారు. ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న అరుణను భద్రతా కారణాల దృష్ట్యా కోవూరు పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు. అరుణ అరాచకాలపై పీడీ యాక్ట్ విధించడం ద్వారా చట్టవ్యతిరేక చర్యలకు చెక్ పడుతుందని పోలీసులు పేర్కొన్నారు.

## చింతలపూడిని సత్వరమే పూర్తి చేయాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవినేని ఉమా విజ్ఞప్తి**



విజయవాడ, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: చింతల పూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలంటూ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య మంత్రిని శుక్రవారం దేవినేని ఉమా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఆవశ్యకత గురించి సీఎంకు వివరించారు. గోదావరి జలాలు ఈ ప్రాంతానికి వస్తే రైతులు ఇక్కట్లు తీరి సిరుల పంటలు పండుతాయని చెప్పుకొచ్చారు. ఉమ్మడి కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లోని 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. 35 మండలాల్లోని 25 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిస్తోందని వెల్లడించారు. ఈ బృహత్తర పథకానికి గత తెలుగుదేశం హయాంలో శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు జరిగాయని వివరించారు. ఇప్పటికే ఈ పథకానికి రూ.4,170 కోట్లు వ్యయం చేశారని తెలిపారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థ, అవినీతి పాలనలో ఆగిపోయిన ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను అధిగమించి పూర్తి చేస్తామని దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు.



## విజయవాడలో సిల్క్ ఎక్స్‌పో ప్రారంభం

విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 12, ప్రభాతవార్త : దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారైన పట్టువస్త్రాలను ఒకచోటకు చేర్చి వినియోగదారులకు అందించటం సంతోష కరమని కేశినేని జానకీలక్ష్మి పేర్కొన్నారు. కేంద్ర చేనేత జౌళిశాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో విజయవాడలోని ఎ.కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ఉదయం సిల్క్ ఎక్స్‌పోను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా జానకీలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని విభిన్న ప్రాంతాల్లో కళాకారులు విభిన్న రకాల పట్టువస్త్రాలను తయారు చేస్తున్నారని ఈప్రదర్శన ద్వారా వాటన్నిటిని ఒకేచోటకు చేర్చి వినియోగదారులకు అందుబాటులోకి తేవటం శుభపరిణామంగా పేర్కొన్నారు. బెనారస్, పశ్చిమబెంగాల్ బోటిక్ ఐటమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్‌కోట్ పటోలా, గద్వాల్, కలంకారీ, ఉప్పాడ, వెంకటగిరి, కాంచీపురం, జాంధాని తదితర కళాత్మక వస్త్రాలను ఒకే చోట అందుబాటులో ఉంచిన నిర్వాహకులను అభినందించారు. నిర్వాహకులు సెంట్రల్ సిల్క్‌బోర్డు మాజీ డిప్యూటి డైరెక్టర్ వై.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈప్రదర్శనకు పెద్దఎత్తున వస్త్రప్రియు లు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. 64స్టాళ్ళతో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత పట్టువస్త్రాలతో ఏర్పాటు చేసిన ఈప్రదర్శన ఈనెల 17 వరకు ఉంటుందన్నారు.

# త్వరలో టిడిపి జిల్లా కమిటీ నియామకాలు ఎమ్మెల్యేలకే పార్టీ పగ్గాలు?

**- శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా ఎంఎస్.రాజు**

**- అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కాలవ శ్రీనివాసులు?**

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో: స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా ఇంకా బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీలను త్వరలో ప్రకటించేందుకు టిడిపి అధిష్టాన వర్గం సన్నాహాలు చేస్తోంది. కూర్పులు, చేర్పులతో జిల్లా కమిటీ బాధ్యతలను సమర్ధవంతమైన నాయకత్వానికి అందించేందుకు ఆ పార్టీ ముఖ్యులు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షునిగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు పగ్గాలు అప్పగిస్తున్నారు. పగ్గాలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంఎస్.రాజు పేరు దాదాపు ఖరారైనట్లేనని పార్టీ వర్గాల బోగట్ట. యువకుడు, ఉత్సాహ వంతుడైన ఎంఎస్.రాజుకు పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించడం ద్వారా ఒకవైపు జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీని, పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాడన్న అభిప్రాయం పార్టీ నాయకత్వంలో ఉన్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు అధ్యక్షునిగా ఉన్న అంజినప్ప మరికొందరి పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ ఎంఎస్.రాజు పేరునే ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో హిందూపురం శాసన సభ్యులు సినీ నటుడు బాలకృష్ణ పార్టీ అధిష్టాన వర్గానికి అంజినప్పను మళ్లీ కొనసాగించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. అయినప్పటికీ అన్ని కోణాల్లో పరిశీలించి ఎంఎస్.రాజు పేరును పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా సీనియర్ నేత, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుకు అప్పగించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పార్టీ రాష్ట్ర శాఖ ముఖ్యులు కాలవ శ్రీనివాసులు పేరునే పార్టీ అధినేత వద్ద ప్రతిపాదించినట్లు సమాచారం. గతంలో పార్లమెంట్ సభ్యునిగా పని చేయడం, టిడిపి జిల్లా అధ్యక్షునిగా, పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం తదితర కారణాల వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాలవ శ్రీనివాసులుకు పార్టీ బాధ్యతలు అప్పగించాలని పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే అనంతపురం జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ఇంకా ఫైనల్‌గా ఓ నిర్ణయానికి రాలేదని మొదటి పేరు మాత్రం కాలవ శ్రీనివాసులు పేరు బలంగా వినిపిస్తోందని టిడిపి వర్గాల బోగట్ట. ఇదే సమయంలో కమ్మ సామాజిక వర్గానికి చెంది,

పార్టీ కోసం ఎంతో సేవలు అందించిన కొందరు నాయకులు పేర్లు కూడా పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ నరసనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా నాయకులు రామ్మోహన్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. గడ్డం సుబ్రహ్మణ్యం ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉన్నారు. దివంగత నేత నందమూరి తారక రామారావు పార్టీ ఆవిర్భావం నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాడు. ప్రస్తుతం పార్టీ అధ్యక్ష పదవికి గడ్డం సుబ్రహ్మణ్యం ఉన్నారు. అదే విధంగా శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యునిగా, టిడిపి



తరుపున గతంలో నరసానాయుడు కీలకంగా పని చేశారు. గత ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా వివిధ ప్రాంతాల్లో పని చేసి పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. అదే విధంగా నార్పల మండలానికి చెందిన రామ్మోహన్‌చౌదరి ఎన్నో ఏళ్లుగా పార్టీలో క్రియాశీలంకంగా ఉంటూ ఒకవైపు రైతు సమస్యలపై పోరాడుతూ మరోవైపు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ వచ్చాడు. గత ఎన్నికల్లో ఎంపి అంబికా లక్ష్మినారాయణ విజయవం కోసం అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో అనంతపురంజిల్లా టిడిపి అధ్యక్షులుగా కాలవ శ్రీనివాసులు పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ నరసనాయుడు, రామ్మోహన్ చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం పేర్లు కూడా పార్టీ అధిష్టానం వద్ద పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, ఇతర పార్టీ ముఖ్యులు త్వరలో వేసే జిల్లా కమిటీల కూర్పు చేర్పులు ఎలా ఉంటాయో అన్నది పార్టీలో ఆసక్తి కరంగా చర్చ సాగుతోంది. టిడిపి జిల్లా అధ్యక్ష పదవితోపాటు ప్రధాన కార్యదర్శి పదవులు కూడా కీలకంగా ఉండటంతో ఆ పదవులు ఎవరికి దక్కుతాయన్నది వేచి చూడాలి.




## ఆర్టీసి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 12, ప్రభాతవార్త: ప్రజా రవాణా వ్యవస్థ (ఆర్టీసి) కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు కార్మికులకు హామీ ఇచ్చారు. విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కొనకళ్ళ జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు. ఈసందర్భంగా కొనకళ్ళ మాట్లాడుతూ ప్రజారవాణా వ్యవస్థలోని కార్మికుల ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్టీసి మనుగడ కార్మికులపైనే ఆధారపడి ఉందని, ఆర్టీసిని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్న ఆయన కార్మికుల సలహాలు, సూచనలతో ఆర్టీసిని బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఎన్‌యంయూ రాష్ట్రఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వరుసగా పివి.రమణారెడ్డి, వై.శ్రీనివాస రావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఏపిఎన్‌జిఒ రాష్ట్రప్రధానకార్యదర్శి డివి.రమణ, ఆర్టీసి జోన్‌ఛైర్మన్‌లు రెడ్డి అప్పలనాయుడు, ఎస్.సురేష్‌రెడ్డి, పి.నాగరాజు, డి.దొర, కార్మికులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**- 20 సూత్రాల పథక ఛైర్మన్ లంకా దినకర్**




నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 12 ప్రభాతవార్త: విద్య, వైద్య రంగాల్లో అధికారులంతా సమన్వయంతో పనిచేసి, నెల్లూరు జిల్లాను అగ్రభాగంలో నిలపాలని 20సూత్రాల పథకం ఛైర్మన్ లంకా దినకర్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణములో 20 పాయింట్ ప్రోగ్రాం అమలులో భాగంగా విద్య, వైద్య అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, శాసన మండలి సభ్యులు బీదా రావిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డిలతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విద్యా రంగంలో చేస్తున్న సంస్కరణలు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనతో ప్రస్తావించారని, తద్వారా ఇతర రాష్ట్రాలలో అమలు చేయాలని అన్నారన్నారు. పలు విషయాలలో ఆంధ్రప్రదేశ్ ఒక మోడల్ కావాలని లంకా దినకరన్ అన్నారు. పలు పథకాల అమలుపై గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో విపులంగా సమీక్షించామన్నారు. అనీమియా ముక్త భారత్‌కు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో 100 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయని, ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు 3153 ప్రసవాలు జరిగాయన్నారు. జిల్లాలో 497 ఆయుష్ మందిరాలు సేవలు అందిస్తున్నయన్నారు. సేవలు అందించడంలో మరింత తొందరగా సేవలు అందించేలా చూడాలని సూచించామన్నారు.

## యూమిడి వక్ఫ్ పోర్టల్ జూన్ వరకు గడువు పొడిగింపు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యనిర్వాహక అధికారి షేక్ మొహమ్మద్ అలీ**



విజయవాడ, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ ట్రిబ్యునల్ (ఓప 7/2025) ఆదేశాల మేరకు రాష్ట్రంలో యుఎంఇఐడి వక్ఫ్ పోర్టల్ వివరాల అప్లోడ్ గడువును మరో ఆరు నెలలు పొడిగించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యనిర్వాహక అధికారి షేక్ మొహమ్మద్ అలీ తెలిపారు. సీఈఓ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ సంస్థలు, వాటికి చెందిన అనుబంధ ఆస్తుల వివరాలను యుఎంఇఐడి పోర్టల్లో అప్లోడ్ చేసే ప్రక్రియను 6జూన్ 2026నుంచి ప్రారంభించామని చెప్పారు. దీనికి చివరి తేదీగా 05-12-2025 నిర్ణయించామని తెలిపారు. కానీ సాంకేతిక సమస్యలు మరియు కొంత వక్ఫ్ ఆస్తుల రికార్డులు తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి వివిధ కారణాల వల్ల అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల ప్రకారం ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీలు రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్లో ఒ.ఎ. దాఖలు చేయవచ్చుని చెప్పగా ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వారు ఒఎ దాఖలు చేశారు. వక్ఫ్ బోర్డు వారు దాఖలు చేసిన పిటిషన్‌ను ట్రిబ్యునల్ పరిశీలించిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని గడువు పొడిగింపు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. దాంతో యుఎంఇఐడి పోర్టల్లో వక్ఫ్ సంస్థల వివరాలను అప్లోడ్ చేసుకునే గడువు 06-06- 2026 వరకు పొడిగించబడిందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ సంస్థల మేనేజింగ్ కమిటీలు, ముతవల్లీలు, సంబంధిత బాధ్యులు తమ సంస్థలకు సంబంధించిన పూర్తి వివరాలను సమయానికి యుఎంఇఐడి పోర్టల్లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి షేక్ మొహమ్మద్ అలీ ఆ ప్రకటనలో కోరారు.

13-12pg10.qxdO-PP:13-12pg10.qxd 1/1/02 8:25 AM Page 1



# ఐపిఎల్ వేలంలో ఫస్ట్ ఆరుగురి ఆక్షన్

## కోట్లకు చేరనున్న బిడ్లు


డెవాన్ కాన్వే


కామెరాన్ గ్రీన్


డేవిడ్ మిల్లర్


జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్


పృథ్వీ షా


సర్ఫరాజ్ ఖాన్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ వేలం తేదీ దగ్గర పడుతోంది. ఈ మెగా ఈవెంట్ ఈ నెల 16న అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరుగుతుంది, ఇక్కడ మొత్తం 350 మంది ఆటగాళ్ల భవితవ్యం కోట్లలో ఉంటుంది. వేలం సెట్ 1తో ప్రారంభమవుతుంది, ఇందులో ముందుగా వేలం వేయబడే ఆరుగురు పెద్ద పేర్లు ఉన్నాయి. సెట్ 1లో చేర్చబడిన ఆటగాళ్లు మరియు వారి బేస్ ధర చూస్తే నోరెళ్లక తప్పదు. వేలం ప్రారంభమయ్యే సెట్ 1లోని ఆరుగురు ఆటగాళ్లలో న్యూజిలాండ్‌కు చెందిన డెవాన్ కాన్వే (ప్రాథమిక ధర రూ.2 కోట్లు), ఆస్ట్రేలియా యువ ఓపెనర్ జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ (రూ.2 కోట్లు), స్టార్ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ (రూ.2 కోట్లు), భారత బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ (రూ.75 లక్షలు), దక్షి ణాఫ్రికా అనుభవజ్ఞుడైన డేవిడ్ మిల్లర్ (రూ.2 కోట్లు), మరియు విధ్వంసక భారత ఓపెనర్ పృథ్వీ షా (రూ.75 లక్షలు) ఉన్నారు. ఈ ఆటగాళ్లు అత్యధిక ధరలకు ఆకర్షితులవుతారని భావిస్తున్నారు. కామెరాన్ గ్రీన్‌కు భారీ బిడ్లు వస్తాయని అంచనా. సెట్ 1లో, ఈ సీజన్‌లో బ్యాట్స్‌మన్‌గా మాత్రమే నమోదు చేసుకున్న ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌పై దృష్టి ఉంటుంది. గాయం కారణంగా గత సీజన్ మెగా వేలానికి దూరమైన గ్రీన్, ఈ సీజన్‌లో రూ.2 కోట్ల బేస్ ధరతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిరూపించ బడవచ్చు. మరోవైపు, భారత ఓపెనర్ పృథ్వీ షా మరియు బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ ఇద్దరూ రూ.75 లక్షల బేస్ ధరతో వేలంలోకి అడుగుపెడుతున్నారు. గత మెగా వేలంలో అమ్ముడుపోని షా ఈసారి కొనుగోలు చేయబడే అవకాశం ఎక్కువగా ఉంది. అయితే డెవాన్ కాన్వే పేలవమైన ఫామ్ కారణంగా బిడ్డింగ్ కొంత అనిశ్చితంగా ఉంది. డేవిడ్ మిల్లర్ ఒక ప్రధాన కొనుగోలుదారుని కనుగొంటారని భావిస్తున్నారు. ఈ వేలం అనేక విధాలుగా ప్రత్యేకంగా ఉంటుంది. సెట్ 1 నుండి ఈ ఆరుగురు ఆటగాళ్లపై బిడ్‌లు వేసిన తర్వాతే వేలం కొనసాగుతుంది.



## ఒడిశా మాస్టర్స్ 2025 టోర్నీలో క్వార్టర్ ఫైనల్స్‌కు ఉన్నతి, తన్వీ

### దూసుకుపోతున్న అనుపమ, తరుణ్, కిరణ్

**న్యూఢిల్లీ:** ఒడిశా మాస్టర్స్ 2025 టోర్నీలో భారత్ షట్లర్లు దూసుకుపోతున్నారు. టాప్ సీడ్లు ఉన్నతి హుడా, తన్వీ శర్మ, మన్నెపల్లి తరుణ్, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ హుడా థాయిలాండ్‌కు చెందిన టిడాప్రాన్ క్లీబైసున్‌పై కేవలం 25 నిమిషాల్లోనే 21-7, 21-14 తేడాతో ఆధిపత్యం సంపాదించింది. ఆమెతో పాటు తన్వి కూడా 33 నిమిషాల పాటు జరిగిన పోరులో అదితి భట్‌ను 21-18, 22-20 తేడాతో ఓడించింది. జపాన్‌కు చెందిన షియోరి ఎబిహారాపై అన్మోల్ ఖార్బ్ అద్భుతమైన పునరాగమనం చేశాడు. ప్రారంభ గేమ్‌లో 6-21 తేడాతో ఓటమి పాలైన తర్వాత కోలుకుని 46 నిమిషాల్లో 21-8, 21-13 తేడాతో తదుపరి రెండు గేమ్‌లను కైవసం చేసుకున్నాడు. మూడవ గేమ్‌లో తన ప్రత్యర్థి రిటైర్ కావడంతో ఉపాధ్యాయ కూడా ముందుకు సాగింది. నిన్న భారీ ఓటమిని ఎదుర్కొన్న తస్నిమ్ మీర్ 66 నిమిషాల పోటీలో ఆకర్షి కశ్యప్‌ను 11-21, 21-8, 21-18 తేడాతో ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో, టాప్ సీడ్ తరుణ్ 48 నిమిషాల్లో గోవింద్ కృష్ణపై 21-16, 12-21, 21-11 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఇండోనేషియా ఆటగాడు రిచీ డుటా రిచర్డో 21-12, 21-10తో నాలుగో సీడ్ ప్రియాంషు రజావత్‌పై విజయం సాధించాడు. జార్జ్ 21-12, 21-18 తేడాతో డెండి ట్రయాన్సియాపై విజయం సాధించగా, రౌనక్ చౌహాన్ మరియు ఎస్. శంకర్ ముత్తుసామి కూడా చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నారు.

## హాకీ మహిళల ప్రపంచ కప్‌లో స్పెయిన్ విక్టరీ



### 1-2 తేడాతో భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** హాకీ జూనియర్ మహిళల ప్రపంచ కప్-2025లో స్పెయిన్ చేతిలో భారత్ ఓటమి పాలయింది. ఎస్టాడియో నేషనల్‌లోని సెంట్రో డిపోర్టివో డి హాకీ సెస్పెడ్‌లో శుక్రవారం 9వ/10వ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు స్పెయిన్‌తో 1-2 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ మొత్తం స్టాండింగ్స్‌లో 10వ స్థానంలో నిలిచింది. భారత్ తరపున కనికా సివాచ్ (41 నిముషంలో) గోల్స్ చేయగా, స్పెయిన్ తరపున నటాలియా విలనోవా (16) మరియు ఎస్తేర్ కెనాల్స్ (36) తలా ఒక గోల్ చేశారు. 14వ నిమిషంలో, స్పెయిన్‌కు మ్యాచ్‌లో తొలి పెనాల్టీ కార్నర్ లభించినా దాన్ని భారత్ ప్లేయర్ నిధి తిరస్కరించాడు. రెండవ క్వార్టర్‌లో స్పెయిన్ ఎదురుదాడిని ప్రారంభించింది. సారా కార్మోనా రామోస్ సర్కిల్ చుట్టూ నైపుణ్యంగా డ్రిబుల్ చేసి లోపలికి పాస్ ఆడింది, నటాలియా విలనోవా (16 ) నెట్‌లోకి విజయవంతంగా మళ్లించి ఆధిక్యాన్ని సాధించింది. తదుపరి భారత్‌కు రెండు అవకాశాలు లభించినా, స్పెయిన్ ఎటువంటి పెనాల్టీ కార్నర్‌లను ఇవ్వలేదు. 36వ నిమిషంలో, సోనమ్ పాస్‌ను అడ్డగించి గోల్ చేయడంతో దాన్ని రద్దు చేశారు. ఎస్తేర్ కెనాల్స్ (36) చేసిన ఫ్లిక్ ద్వారా పెనాల్టీ కార్నర్‌ను మలచడం ద్వారా స్పెయిన్ తమ ఆధిక్యతను 2 గోల్స్‌కు పెంచుకుంది. 41వ నిమిషంలో, కనికా సివాచ్ (41) భారత్ తరపున ఒక గోల్ చేయడంతో రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుని లోటును తగ్గించింది.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్.. సెమీస్ నుండి దియా, షా ఔట్



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబులన టెన్నిస్ సెమీ ఫైనల్స్‌కు చేరకుండానే భారత్ మిక్స్‌డ్ ద్వయం దియా చిటాలే-మనుష్ షా విజయం లేకుండా ఓడిపోయారు. శుక్ర వారం వరుసగా మూడో ఓటమి తర్వాత హాంకాంగ్‌లో జరిగిన 2025 డబ్ల్యూటిటి ఫైనల్స్ నుంచి భారత టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా మరియు దియా చిటాలే నిష్క్రమించింది. ప్రపంచ ర్యాంక్‌లో 9వ స్థానంలో ఉన్న షా-చిటాలే, చైనాకు చెందిన లిన్ షిడాంగ్-కుయ్ మాన్ చేతిలో 28 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో 5-11, 11-7, 6-11, 6-11 తేడాతో ఓడిపోయారు. సెమీ ఫైనల్ స్థానానికి పోటీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన పోటీలో, భారత ద్వయం ప్రపంచ నంబర్ 1 లిన్, కుయ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఓటమి వల్ల సీజన్ ముగింపు డబ్ల్యూటిటి ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి భారతీయులు షా మరియు చిటాలే, టోర్నమెంట్‌ను విజయం లేకుండా ముగించారు. అంతకు ముందు జరిగిన గ్రూప్ 1 పోరులో చైనాకు చెందిన వాంగ్ చుకిన్, సన్ యింగ్షా చేతిలో 0-3 తేడాతో వారు తమ ప్రచారాన్ని ప్రారంభించారు. షా-చిటాలే ప్రపంచ 5వ ర్యాంక్ వాంగ్ చున్ టింగ్-డూ హోయ్ కెమ్‌లపై మెరుగైన పోరాటం ప్రదర్శించారు. కానీ చివరికి వారి రెండవ మ్యాచ్‌లో 2-3 తేడాతో ఓడిపోయారు.

## ఆసియా కప్‌లో భారత్ ఘన విజయం



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్-2025 టోర్నీలో భారత్ శుభారంభం చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ)తో దుబాయ్ వేదికగా శుక్రవారంజరిగిన మ్యాచ్‌లో ఏకంగా 234పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన యుఎఇ సూచనతో భారత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టపోయి ఏకంగా 433 పరుగుల రికార్డు స్కోరు సాధించింది. ఇందులో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 95 బంతుల్లో 171 పరుగుల (9 ఫోర్లు, 14 సిక్స్‌లు) తో దుమ్మురేపాడు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ అరోన్ జార్జ్ (69), విహాన్ మల్హోత్రా (69) అర్థ శతకాలతో సత్తా చాటగా, వేదాంత్ త్రివేది (38), అభిజ్ఞాన్ కుందు (32 నాటౌట్), కనిష్క్ చౌహాన్ (28) రాణించగా, కెప్టెన్ ఆయుష్ మాత్రే (4) నిరాశపరిచాడు. యుఎఇ బౌలర్లలో యుగ్‌శర్మ, ఉద్దీశ్ సూరి చెరో రెండువికెట్లు తీయగా, షాలోమ్ డిసౌజా, కెప్టెన్ యాయిన్ రాయ్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యుఎఇ ఆది నుండి తడబడింది. ఓపెనర్లు కెప్టెన్ రాయ్ (17), డిసౌజా, అయాన్ మిస్బా (3), ముహమ్మద్ రేయాన్ ఖాన్ (19) నిరాశపరచగా, అహ్మద్ హుదాదాద్ డకౌట్ అయ్యాడు. మిగిలిన వారిలో నూరుల్లా అయోబి 3 పరుగులకే పెవిలియన్ చేరగా, పృథ్వీ మధు (50), ఉద్దీశ్ సూరి (78) గట్టి పోరాటం చేశారు. అయితే భారత్ బౌలర్ల ధాటికి 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 199 పరుగులక యుఎఇ పరిమితమైంది.

# లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు




### మోడీ ట్రంప్ చర్చల మద్దతు

**ముంబయి, డిసెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు, ముఖ్యంగా మెటల్ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభ పడ్డాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 449.53 పాయింట్లు పెరిగి 85,267.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 148.40 పాయింట్లు లాభపడి 26,046.95 వద్ద ముగిసింది. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య గురువారం జరిగిన చర్చలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఇరు దేశాలు వాణిజ్య ఒప్పందం దిశగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ పరిణామం సానుకూల ప్రభావం చూపింది. నిఫ్టీలో టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్ టీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అయితే, లాభాల స్వీకరణతో హెచ్‌యూఎల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, పవర్ గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్ వంటివి నష్టపోయాయి. సెక్టార్ల వారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.63 శాతం పెరిగి ర్యాలీకి నాయకత్వం వహించింది. రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు కూడా లాభపడగా.. ఎఫ్ఎంసీజీ, మీడియా రంగాలు నష్టాల్లో ముగిశాయి. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.18 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.94శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీ 25,900 స్థాయిని కీలక మద్దతుగా నిలుపుకున్నంత కాలం సమీప భవిష్యత్తులో సానుకూల ధోరణి కొనసాగవచ్చని, స్వల్పకాలంలో 26,300 స్థాయికి చేరే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, దేశీయ మార్కెట్లో వెండి ధరల జోరు కొనసాగుతోంది. శుక్రవారం వెండి ఫ్యూచర్స్ చరిత్రలో తొలిసారిగా కేజీ రూ.2 లక్షల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు వెండి ధర దాదాపు 130 శాతం పెరగడం గమనార్హం.

# రూపాయిపై పెరుగుతున్న ఒత్తిడి

### మరింత పెరిగే అవకాశం ఉందంటున్న నిపుణులు

**ముంబయి, డిసెంబరు 12:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్‌లో రూపాయి విలువ తొలిసారిగా 90.42 స్థాయికి చేరింది. వారాంతంలో 90.28కి చేరినా ఈ ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని కరెన్సీ ట్రేడింగ్‌నిపుణుల అంచనా. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడంతో వచ్చిన సానుకూలతను దేశీయ కార్పొరేట్లు, బ్యాంకుల నుంచి డాలర్లకు వెల్లువెత్తిన డిమాండ్ తోసిపుచ్చింది. దీంతో రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. విదేశీ, ప్రైవేట్ బ్యాంకులు తమ మర్చంట్, కార్పొరేట్ చెల్లింపుల కోసం పెద్ద ఎత్తున డాలర్లను కొనుగోలు చేస్తున్నాయని ట్రేడర్లు చెబుతున్నారు. ప్రపంచ పరిణామాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, దేశం నుంచి డాలర్ల అవుట్‌ఫ్లో ఒత్తిడి ఎక్కువగా ఉందని ఓ బ్యాంకర్ తెలిపారు. ఈ కారణంగానే రూపాయి కోలుకోలేకపోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2022 తర్వాత రూపాయికి ఇది అత్యంత నిరాశాజనకమైన సంవత్సరం అవుతోంది. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల్లో అనిశ్చితి, భారత ఎగుమతులపై అమెరికా టారిఫ్‌లు వంటి అంశాలు ఈ ఏడాది రూపాయి పతనానికి కారణమయ్యాయి. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే రూపాయి మరింత బలహీనపడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్ వర్గాల దృష్టి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వైపు మళ్లింది. వచ్చే వారం ఆర్‌బీఐ 5 బిలియన్ డాలర్ల డాలర్‌రూపీ బై/సెల్ స్వాప్ నిర్వహించనుంది. దీనివల్ల బ్యాంకింగ్ వ్యవస్థలోకి నగదు లభ్యత పెరిగి, స్వల్పకాలిక ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ పరిణామాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. రూపాయి దాని స్థాయిని అదే కనుగొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. రూపాయి బలహీనతను రాజకీయం చేయవద్దని కోరారు. గతంలో తమ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన ఆర్థిక వ్యవస్థ కారణంగా రూపాయి పతనం మరింత ఆందోళన కలిగించిందని, ప్రస్తుత ఆర్థిక మూలాలు బలంగా ఉన్నాయని ఆమె గుర్తుచేశారు.

## విదేశీ కరెన్సీ ఖజానా కళకళ: 687.26 బిలియన్ డాలర్లకు వృద్ధి



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళలాడింది. ఐదవ తేదీతో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ నిల్వలు 1.03 బిలియన్ డాలర్లుపెరిగి 687.26 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అలాగే బంగారం నిల్వల విలువలు కూడా 1.188 బిలియన్ డాలర్లుపెరిగి 106.984 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్బీఐ ప్రకటించింది. ఇక ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ ఎస్‌డీఆర్‌లు 93 మిలియన్ డాలర్లుపెరిగి 18.721 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువలుకూడా పెరిగాయి యూరో, పౌండ్, యెన్ వంటి విదేశీ కరెన్సీలు డాలర్ విలువల్లో సరిచూసి నపుడు వచ్చే కరెన్సీ విలువలనే విదేశీ కరెన్సీ ఆస్తులుగా పేర్కొంటారు. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి భారీ పతనం చెందినప్పుడల్లా ఆర్బీఐ జోక్యం అనివార్యం అవుతుంది. డాలర్ల విక్రయాలకు కౌంటర్లు తెరిచి రూపాయికి కొంత మద్దతును చేకూరుస్తుంది. అయితే డాలర్ పెట్టుబడులు భారత్‌లోకి గణనీయంగా పెరగడంతోరూపాయికి సమతుల్యత వచ్చిందని ఆర్‌బిఐ అంచనా. 2012-13 లో 34 బిలియన్ డాలర్లు వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2024-25లో 80 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోకూడా ఎఫ్‌డిఐలు 18శాతంపెరిగి 35.18 బిలియన్ డాలరర్లకు చేరినట్లు కేంద్ర మంత్రి స్వయంగా ప్రకటించారు. పెట్టుబడుల ఉపసంహరణ, ఓవర్సీస్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ వంటి వాటిద్వారాకూడా కొంత ఊతం ఇచ్చి నట్లవుతుంది. 2022లో ఒడిఐ నిబంధనలను సరళీకృతం చేసినప్పటినుంచి భారత్‌కు పెట్టుబడులు వెల్లువలా పెరిగాయి.



## పిఎల్ఐ స్కీంతో పెట్టుబడుల వెల్లువ

### ఆరునెలల్లోనే రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ప్రవేశపెట్టిన తర్వాత మంచి మార్పులు వస్తోందని, సుమారు 14 రంగాల్లో ఈ పిఎల్ఐ స్కీంనుప్రవేశపెట్టడం వల్ల లక్షలకోట్ల పెట్టుబడులువ స్తున్నట్లు కేంద్ర మంత్రి జితిన్‌ప్రసాద వెల్లడించారు. ఈ ఏడాదిలోనే సెప్టెంబరు వరకూ రెండులక్షలకోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన మంత్రి ఎగుమతి ఆధారిత రంగాల్లో ఈ పిఎల్ఐ స్కీం మంచి ఫలితాలిచ్చిందని 14 రంగాల్లో ఉత్పత్తి లేదా అమ్మకాలు సుమారు రూ.18.7 లక్షలకోట్ల వరకూ ఉన్నాయని, అలాగే 12.6 లక్షలమందికి ప్రత్యక్ష పరోక్ష ఉపాధికల్పించినట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాలను కూడా పెంచుతున్నదని, భారీ స్థాయిలో ఎగుమతి ఆధారిత రంగాలకు పెట్టుబడులు పెరుగుతున్నట్లు తెలిపారు. పిఎల్ఐస్కీం వైద్యపరికరాలకు, 21 ప్రాజెక్టులకు సంబంధించి ప్రవేశపెట్టామని, లీనియర్ యాక్సిలరేటర్ లీనాక్, ఎంఆర్ఐ, సిటిస్కాన్; హార్ట్ వాల్వ్, స్టెంట్, డయాలైజర్ మెషిన్, సీఆర్మ్, క్యాత్ ల్యాబ్, మామ్మోగ్రాఫ్, ఎంఆర్ఐ కాయిల్స్ వంటి వాటి ఉత్పత్తికి పిఎల్ఐసి స్కీం ఎంతో మద్దతు ఇస్తోందన్నారు. ప్రపంచ ఫార్మా మార్కెట్‌లో భారత్ మూడో అతిపెద్ద దేశంగా నిలిచిందని, విలువలపరంగాను, సంఖ్యాపరంగాను ఎగుమతులు 50శాతంపెరిగాయన్నారు. పెన్సిలిన్‌జి వంటివాటికోసం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేయగలుగుతున్నామన్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపరంగా 41.94శాతం పెరిగిందని, భారత్ స్మార్ట్‌ఫోన్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌కు బ్రిటన్,చైనా, అమెరికాల్లో మంచి మార్కెట్ ఉందన్నారు. పండ్లు, బియ్యం, కాఫీ, మషాలాలు, మెరైన్ ఉత్పత్తులు 6.46శాతం పెరిగినట్లు వివరించారు. నైజీరియా, అమెరికాల నుంచి కూడా భారీ స్థాయిలో ఆర్డర్లు వస్తున్నట్లు వివరించారు. ఇంజినీరింగ్ ఉత్పత్తులపరంగా 5.35శాతంపెరిగాయని, ఎక్కువగా జర్మనీ, యుకె, దక్షిణాఫ్రికాలకు మన ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు మంత్రి తెలిపారు.

## స్వల్పంగా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం

### ఆహారోత్పత్తుల ధరల పెరుగుదలే మూలం

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** భారత రిటైల్ ద్రవ్యోల్బణం నవంబరునెలలో 0.71శాతం స్వల్పంగాపెరిగింది. అక్టోబరులో 025శాతం నమోదునుంచి 46 బేసిస్ పాయింట్లుపెరిగినట్లు కేంద్ర అర్థగణాంక శాఖప్రకటించింది. పట్టణ, గ్రామీణప్రాంతాల్లోకూడా ద్రవ్యోల్బణం పెరిగింది. పట్టణప్రాంతాల్లో0.88 నుంచి 1.40శాతానికి నవంబరునెలలోపెరగడం గమనార్హం. అలాగేగ్రామీణ ప్రాంతాల్లోకూడా మైనస్ 0.25శాతంనుంచి 0.10శాతానికి చేరింది. ఆహారోత్పత్తుల్లోధరలు పెరగడం వల్లనే రిటైల్‌ద్రవ్యోల్బణం



పెరుగుతున్నట్లు కేంద్రం అంచనావేసింది. మొత్తం ఆహారద్రవ్యోల్బణం వార్షికద్దతిలోచూస్తే సమిష్టిసూచీలో మైనస్ 3.91శాతంగా ఉంది. మొత్తం 111 బేసిస్‌పాయింట్లుపెరిగింది. గ్రామీణ ఆహారద్రవ్యోల్బణం మైనస్ 4.05శాతంగా ఉంది. పట్టణ స్రపాంతాల్లో ఆహారద్రవ్యోల్బణం నవంబరులో మైనస్ 3.60శాతంగా నిలవడంతో ఉత్పత్తులధరలు భారీగా పెరిగినట్లే భావించాలి. ఇక ఇతరత్రా ఫ్యూల్ లైట్ కేటగిరీలో ద్రవ్యోల్బణం 2.32 శాతం పెరిగింది. అక్టోబరులో 1.98శాతం ఉన్న ఈ ద్రవ్యోల్బణం పెరిగింది.హౌసింగ్ ద్రవ్యోల్బణం పట్టణ ప్రాంతాల్లో 2.95శాతంగా ఉంది. ఇక విద్య, హెల్త్‌కేర్‌రంగాల్లో 3.38శాతం, 3.60శాతంగా నమోదయింది. కేరళలో సమిష్టి ద్రవ్యోల్బణం 8.27 శాతంగా ఉంది. ఇతర మేజర్‌రాష్ట్రాలు కర్నాటకలో 2.64శాతం, జమ్ముకాశ్మీర్‌లో 2.31శాతం, తమిళనాడులో 2.08శాతం, పంజాబ్‌లో 1.65శాతంగా ఉంది. డిసెంబరు ద్రవ్యోల్బణం వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ విడుదలచేస్తారు.

## బీమారంగంలో 100% విదేశీ పెట్టుబడులు




### కేంద్రకేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** బీమారంగంలోకి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతులిస్తూ కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటివరకూ ఈ విదేశీ పెట్టుబడులకు కేవలం 74శాతం వరకూ మాత్రమే అనుమతి ఉంది. ఇపుడు బీమారంగ చట్టాలు సవరణల బిల్లు 2025తో విదేశీ మూలధనం, పెట్టు బడులు పెరుగుతునాననయి. ఇందుకోసం బిల్లును కూడా పార్లమెంటులో సత్వరమే తీసుకురావాలని చూస్తున్నారు. బీమాకంపెనీల్లో పూర్తి విదేశీ యాజమాన్యాన్ని ఈ నూరుశాతం ఎఫ్‌డిఐ అనుమతిస్తుంది. బీమా చట్టాలు సవరణ బిల్లు 2025 ప్రకారం కొన్ని మార్పులు వస్తునాననయి. తక్కువ మూలధన అవసరాలను సరిచేస్తుంది. బీమా కంపెనీలకు కాంపోజిట్ లైసెన్స్ ఇచ్చేందుకు వెసులుబాటు ఇస్తోంది. మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ఉత్పత్తులను మరింత సమర్థవంతంగా అమలుకు, దేశవ్యాప్తంగా 2047 నాటికి బీమా కవరేజిని పెంచేందుకు ఈ బిల్లు దోహదంచేస్తుంది. ఈనెల 19వ తేదీ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లునుప్రవేశపెడుతున్నారు. ఇందుకోసం ఎల్‌ఐసి చట్టం 1956, ఐఆర్‌డిఎఐ చట్టం 1999 లను సవరించాల్సి ఉంది. పాలసీదారులకు రక్షణను కూడా మరింత పెంచుతుందని అంచనా. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్‌లోనే విదేశీ పె ట్టుబడుల పరిమితిని పెంచనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆర్థికరంగ సంస్కరణల్లో ఇదొక భాగంగా ప్రకటించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 13, డిసెంబర్ 2025


# గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ రీజియన్

7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలు -2032 కల్లా 135 బిలియన్ డాలర్ల ఎకానమీ, 30 లక్షల ఉద్యోగాలు లక్ష్యం -మురికివాడలు లేని నగరంగా విశాఖను తీర్చదిద్దాలి -వీఈఆర్ అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు -శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ - 49 ప్రాజెక్టులపై చర్చ




10లో

## అందరం కలిసి తెలుగువారు గర్వపడేలా కృషిచేద్దాం -చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం -విశాఖ నగరాలతో కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది -కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

## విశాఖకు కాగ్నిజెంట్ రాక..

# చారిత్రక మైలు రాయి







**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

అందరం కలిసి ఏపీ, విశాఖ, తెలుగువారు గర్వపడేలా కృషిచేద్దాం. విశాఖపట్నంకు అంతర్జాతీయ ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ రాక చారిత్రక మైలు రాయి. చంద్రబాబునాయుడు నేతృత్వంలో పని చేయడం మా అదృష్టం. ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ కు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఏపీ నాయకత్వంపై విశ్వాసం ఉంచినందుకు కాగ్నిజెంట్ సంస్థ రవి, సూర్యకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టటం చారిత్రాత్మక మైలురాయి. ఇవాళ విశాఖపట్టణానికి, అలాగే ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి చరిత్రాత్మక రోజు. కాగ్నిజెంట్ ద్వారా 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రవి 20 వేల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. విశాఖలో 10వ పేజీలో




# చింతూరు-మారేడుమిల్లి ఘాట్‌లో ఘోర ప్రమాదం



వార్త మెయిన్ పేజీలో

ప్రమాదపు మలుపుల్లో పల్టీలు కొట్టిన యాత్రికుల బస్సు -9 మంది మృతి యాత్రికులు అక్కడి అక్కడే మృతి -21 మందికి గాయాలు-మిగిలిన వారు సురక్షితం -బాధితులు అంతా చిత్తూరు- బెంగుళూరు- హైద్రాబాద్ వాసులు -ప్రమాదంపై దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోడి -రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు -మృతుల కుటుంబాలకు రూ.7లక్షల పరిహారం -క్షతగాత్రులకు రూ.2.5లక్షలు- బాధితులను పరమర్శించిన మంత్రులు -హోమ్‌మంత్రి వంగలపూడి అనిత -జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి -రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి -యస్.టి.కమీషన్ చైర్మెన్ బోజ్జి రెడ్డి -రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి -జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్- యస్.పి.అమిత్ బర్దన్

## టెక్ తమ్మిన సంస్థకు మంత్రి లోకేష్ శంకుస్థాపన




**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

విశాఖ మధురవాడ లోని హిల్ నెంబర్-2లో టెక్ తమ్మిన ఐటీ సంస్థ క్యాంపస్ నిర్మాణానికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ముందుగా హిల్ నెం-2లోని సంస్థ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం టెక్ తమ్మిన సంస్థ 10వ పేజీలో

## నాన్ రెల్ టెక్నాలజీస్‌కు మంత్రి నారా లోకేష్ భూమిపూజ

**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

విశాఖ నాన్ ఐటీ సెజ్, హిల్ నెంబర్-2లో నాన్ రెల్ టెక్నాలజీస్ యూనిట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. విశాఖలో ఏర్పాటుకానున్న నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ.50.60 కోట్ల పెట్టుబడి 10వ పేజీలో




## ఏసీఎన్ ఇన్ఫోటెక్‌కు శంకుస్థాపన




**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం-2లో ఏసీఎన్ ఇన్ఫోటెక్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్ సీఎం సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.30 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు 10వ పేజీలో

## విశాఖలో సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌కు శంకుస్థాపన




**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్, కన్సల్టింగ్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో విశాఖ మధురువాడలోని హిల్ నెంబర్-4లో నిర్మించనున్న సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 10వ పేజీలో

## విశాఖ పార్టీ కార్యాలయంలో..

# మంత్రి నారా లోకేష్ 77వ రోజు ప్రజాదర్బార్



10లో

# సోలార్ ప్రాజెక్టులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

**చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్**



10లో

# గాజువాకలో జాబ్ మేళా హంగామా..

55 కంపెనీలు...5 వేల మంది యువత...1,200 మందికి అక్కడికక్కడే ఉద్యోగాలు -అవకాశాలు సిద్ధంగా ఉండవు.... సిద్ధంగా ఉన్నవారికే అవకాశాలు.. : ఏపీ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 10లో

# ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్

**ఐటీ, టూరిజం హబ్ సహా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల్ని హెలికాప్టర్ నుంచి తిలకించిన సీఎం**



# సీఎం చంద్రబాబుకు విశాఖలో ఘన స్వాగతం





**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా వాయుమార్గం ద్వారా శుక్రవారం ఉదయం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతలు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. కాపులుప్పాడ సమీపంలోని ఐటీ హిల్స్ వద్ద అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కంపెనీ నూతన క్యాంపస్ భవన నిర్మాణ శంకుస్థాపన, కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉదయం 12:10 గంటలకు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో 10వ పేజీలో

# చెత్త నుంచి సంపద కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలి




**నర్సీపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 'చెత్త నుంచి సంపద' తయారీ కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు, ఆదాయాన్ని సమకూర్చే ఈ కేంద్రాల పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఈ కేంద్రాల నిర్వహణపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో చెత్త ద్వారా తయారైన వర్మీ కంపోస్టును స్థానిక రైతులకు విక్రయించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనివల్ల పంచాయతీలకు ఆదాయం రావడంతో పాటు, రైతులకు తక్కువ ధరకే సేంద్రియ ఎరువు అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో 10వ పేజీలో

## విశాఖకు కాగ్నిజెంట్ రాక..

9వ పేజీ తరువాయి...

కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్ ను కూడా ఈ రోజు ప్రారంభించడం జరిగింది. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు.. కాగ్నిజెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యానికి ఇది ప్రారంభం. వైజాగ్ అభివృద్ధి చెందడం మాత్రమే కాకుండా ముందుండి నడిపిస్తుంది.

### కాగ్నిజెంట్ రాక టెక్ యుగానికి నాంది..

కాగ్నిజెంట్ సంస్థ సుమారు 15 వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఇప్పటికే తాత్కాలిక క్యాంపస్‌లో వెయ్యి మంది పనిచేస్తున్నారు. ఈ కేంద్రం కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై దృష్టి సారించనుంది. ఈ పెట్టుబడి హై క్వాలిటీ జాబ్స్ ను తీసుకురావడమే కాకుండా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ ను బలపరుస్తూ.. ఒక కొత్త టెక్ యుగానికి నాంది పలుకుతుంది. ఇది కేవలం భూమిపై పెట్టుబడి కాదు.. అవకాశాల్లో పెట్టుబడి. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు ఒక ఉద్యోగం, ఒక కల, మన యువత భవిష్యత్తు తయారవుతున్న ఒక అవకాశం.

### ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగువారిని గర్వపడేలా చేస్తాం..

ఈ ఒప్పందం వెనుక ఓ కథ ఉంది. దావోస్‌లో నా బర్త్ డే రోజైన జనవరి 23 తేదీన ఈ ప్రయాణం ప్రారంభమైంది. నేను రవిని కలిసినప్పుడు అనేక ప్రశ్నలు అడిగారు. అన్నింటికి సమాధానం చెప్పాను. ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకుని ఎకరా భూమిని 99 పైసలకే కేటాయిస్తామని చెప్పాను. రవి ఆశ్చర్యపోయారు. ఇది సాధ్యమేనా అని అడిగారు. 99 పైసలకే భూమి ఇస్తే పరిశ్రమలు వస్తాయా అని సీఎం అడిగారు. అవకాశం ఇస్తే విశాఖలో చరిత్ర సృష్టిస్తామని చెప్పాను. ఈ రోజు కాగ్నిజెంట్ విశాఖకు వచ్చింది. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారు. ఆయన కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం అందరూ 1995 నాటి యుగం గురించి చెబుతున్నారు. 2024 యుగం కూడా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలుగువారిని గర్వపడేలా చేస్తాం. చాలా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతోంది. ఏపీలో నిర్ణయాలు ఫైల్స్‌లోనే ఆగిపోవు.. అవి ఇలాంటి ఫౌండేషనల్‌గా మారతాయి. మేము రెడ్ టేప్ ను రెడ్ కార్పెట్‌తో మార్చేశాం. దానికి కాగ్నిజెంట్ ఉదాహరణ.

### చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం

ఏపీలో 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. మెజార్టీ ఎమ్మెల్యేల్లో మొదటిసారి గెలిచిన వారు ఉన్నారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం. నాయకత్వం అంటే కేవలం ప్రకటన కాదు.. సాధించిన ఫలితాల గురించి. దానికి ఈ రోజు ప్రత్యక్ష సాక్ష్యం. ముఖ్యమంత్రి పెద్దపెద్ద కలలు కంటారు. ఏపీ దానికి ఇంకా పెద్దగా సాధిస్తుంది. అది మాకు చాలా గర్వకారణం. కాగ్నిజెంట్ విశాఖను ఎంచుకోవడం నమ్మకానికి నిదర్శనం.

### ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం..

ఏపీ ఎకనామిక్ పవర్ హౌస్‌గా విశాఖను తీర్చిదిద్దాలనేది మా లక్ష్యం. ఏపీ ఐటీ, జీసీసీ హబ్‌గా విశాఖ మారుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కేంద్రంగా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ రూపుదిద్దుకుంటుంది. విశాఖ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదు.. విశాఖ ప్రపంచంతో పోటీ పడుతోంది. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నాం. ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోంది. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లిహిల్స్ చెక్ పోస్టు ఉండేది. ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉంది. 30 ఏళ్ల క్రితం చేసిన విజన్ కు నిదర్శనంగా హైదరాబాద్ లోని అభివృద్ధి నిలుస్తోంది. విశాఖను కూడా అదేవిధంగా అభివృద్ధి చేస్తాం.

### కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి..

మా ముఖ్యమంత్రి ఓ జీపీఎస్, నిరంతరం అందరినీ అభివృద్ధి వెంట పరుగులు పెట్టిస్తారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పాం. ఇప్పుడు కాగ్నిజెంట్ కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తాం. కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. యువత నైతిక విలువలు అలవరుచుకోవాలి. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా మా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి బాటలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారు. వీరి నుంచి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. అందరం కలిసి ఏపీ, విశాఖ, తెలుగువారు గర్వపడేలా కృషి చేద్దామని అన్నారు.

## గాజువాకలో జాబ్ మేళా హంగామా..

గాజువాక, డిసెంబర్ 12,ప్రభాతవార్త :

యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గాజువాక శ్రీనగర్‌లోని టీఎస్ఆర్..టిబికె డిగ్రీ కాలేజ్ శుక్రవారం జాబ్ మేళాతో కిక్కిరిసిపోయింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా జాబ్ మేళాను రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి యువత భారీగా తరలివచ్చారు. కాలేజ్ ప్రాంగణం పూర్తిగా సందడిగా మారిపోయింది. మేళాకు 55కు పైగా కంపెనీలు హాజరుకాగా, 5 వేల మంది పైగా యువత రిజిస్టర్ చేసుకుని ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. వాటిలో 1,200 మందికి వెంటనే ఆఫర్లు రావడం మేళాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### సిద్ధపడ్డవారికి మాత్రమే అవకాశాలు ...

అభ్యర్థులను ప్రత్యక్షంగా పల్లా పలకరించి “రోజుకు 12-14 గంటలు కష్టపడకపోతే నేటి ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టం.”..“మీరు నిన్నటి కంటే ఈరోజు ఏం కొత్తగా నేర్చుకున్నారు అన్నదే మీ భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది.” “అవకాశాలు వెతుక్కుని రావు సిద్ధపడ్డవారికి మాత్రం తప్పకుండా దక్కుతాయి.” అని స్పష్టంగా చెప్పారు. ఈరోజు ఎంపిక కాని అభ్యర్థులు కూడా నిరుత్సాహపడవద్దని, “మీ అందరి వివరాలను మా టీమ్ సేకరిస్తోంది. వచ్చే ఆరు నెలల్లో అన్ని కంపెనీలకు మీ ప్రొఫైల్స్ పంపిస్తాం. ఒక్కరికీ ఉద్యోగం వచ్చేలా నేను వ్యక్తిగతంగా కృషి చేస్తాను” అని పల్లా హామీ ఇచ్చారు.

### విశాఖలో పెట్టుబడుల వెల్లువ....23 లక్షల ఉద్యోగాల అవకాశం....

విశాఖలో భారీ పెట్టుబడులు ప్రవహిస్తున్నాయని పల్లా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పెట్టుబడుల సదస్సులో 613 ఎంఓ యులు,రూ 13.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల ఉద్యోగావకాశాలు అని అన్నారు. కేవలం 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న విషయాన్ని గుర్తు చేశారు. గూగుల్, టాటా, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్ వంటి గ్లోబల్ సంస్థలు విశాఖలో విస్తరణకు సిద్ధమవుతుండటం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద బూస్ట్ అని పేర్కొన్నారు.

### ‘సైబర్ విశాఖ’....గూగుల్ డేటా సెంటర్ గేమ్ ఛేంజర్...

గూగుల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న రూ 87,500 కోట్ల డేటా సెంటర్ క్లస్టర్ ‘సైబర్ విశాఖ’ నగరాన్ని దేశంలో నంబర్ వన్ టెక్ హబ్‌గా నిలబెడుతుందన్నారు. దీంతో నూతన ఐటీ కంపెనీలు వేలాది ఆధునిక ఉద్యోగాలు డిజిటల్ ఎకోసిస్టం విస్తరణ విశాఖలో మరింత వేగం అందుకోనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత పక్కుర్తి మురళీకృష్ణ,ఈపీడీసీఎల్ చైర్మన్ ఎండి పృథ్వీ తేజ్ ఇమ్మడి, ఐఎఎస్ ఐఎల్ఏ కమిషనర్ కిషోర్ , లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ లీలారాణి టీఎస్ఆర్...టిబికె వ్యవస్థాపకుడు టి. బాలరామకృష్ణ బీజేపీ ఇన్‌చార్జ్ కేఎన్ఆర్ జనసేన ఇన్‌చార్జ్ కోన తాతారావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీను, కరెస్పాండెంట్ ఉమా మహేశ్వరరావు, కూటమి కార్పొరేటర్లు బి ఎన్ పాత్రుడు, గంధంశ్రీనివాస్, జెడ్సీ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్‌కు లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఐటీ సంస్థ క్యాంపస్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.109.73 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,775 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ హెడ్ ఆఫ్ టెక్నాలజీ డివిజన్ ధీరజ్ ఇంద్ర ప్రకాష్, హెడ్ ఫైనాన్స్ కపిల్ బన్సల్, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్క్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



విశాఖ కాపులుప్పాడలో క్వార్క్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ భవన నిర్మాణానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. క్వార్క్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.115 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో క్వార్క్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో విపిన్ విన్ద్యాల్, డైరెక్టర్ అశుతోష్ కౌశిక్, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు విశాఖలో ఘన స్వాగతం

9వ పేజీ తరువాయి...

జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు ఎమ్. శ్రీ భరత్, ప్రభుత్వ విప్ గణబాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, సింబోసిస్ అధినేత ఓ. నరేష్ కుమార్, ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, నగర మేయర్ పీలా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.

## చెత్త నుంచి సంపద కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలి

9వ పేజీ తరువాయి...

జడ్పిటిసి రమణమ్మ, డివిజన్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మి, ఆర్డీవో వి.వి. రమణ, మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర, తహసీల్దార్ రామారావు, డి ఎల్ పి ఓ మూర్తి, ఇతర మున్సిపల్, డీడీవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## టెక్ తమ్మిన సంస్థకు మంత్రి లోకేష్ శంకుస్థాపన

9వ పేజీ తరువాయి...

భవన నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. టెక్ తమ్మిన సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.62 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 500 మందిగి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో టెక్ తమ్మిన సీఈవో రాజ్ తమ్మిన, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేవీఎస్జేవీ శాస్త్రి, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్ రెల్ టెక్నాలజీస్‌కు మంత్రి నారా లోకేష్ భూమిపూజ

9వ పేజీ తరువాయి...

పెట్టనుంది. తద్వారా 567 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో నాన్ రెల్ టెక్నాలజీస్ ఎండీ వినయ్ బాబు మేక, సీఈవో పవన్ కుమార్ సామినేని, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీఎన్ ఇన్ఫోటెక్‌కు శంకుస్థాపన

9వ పేజీ తరువాయి...

లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏసీఎన్ ఇన్ఫోటెక్ సీఈవో చమన్ బేడ్, సీటీవో అమవ్ బేడ్, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో సత్వా వాంటేజ్..

9వ పేజీ తరువాయి...

శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పరోక్షంగా 40వేల నుంచి 50వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌లో గ్లోబల్ ప్రమాణాల గ్రేడ్-ఎ కార్యాలయాలు, ప్రీమియం నివాసాలు, ఇంటిగ్రేటెడ్ రిటైల్, హాస్పిటాలిటీ సౌకర్యాలు, స్మార్ట్ మొబిలిటీ, పునరుత్పత్తి శక్తి సమీకరణ, పట్టణ జీవన విధానానికి అనుగుణంగా ఈఎస్‌జి ఆధారిత మౌలిక వసతులు కల్పించనున్నారు. విశాఖలో మొదటి మూడేళ్లలో మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను సత్వా సంస్థ అభివృద్ధి చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 4 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్ ను అభివృద్ధి చేయనుంది. ఈ కార్యక్రమంలో సత్వా గ్రూప్ ఎండీ బిజయ్ కుమార్ అగర్వాల్, ప్లానింగ్, ప్రొక్యూర్ మెంట్ అండ్ ఫెసిలిటీస్ మేనేజ్ మెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రద్యుమ్నకుమార్ మిశ్రా, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పార్టీ కార్యాలయంలో..

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పలు ఐటీ సంస్థలకు శంకుస్థాపన చేసేందుకు విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు ఉదయం విశాఖ పార్టీ కార్యాలయంలో 77వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ లో గత 40 ఏళ్లుగా నిర్వహిస్తున్న విశాఖ విమల విద్యాలయాన్ని(స్టీల్ ప్లాంట్) ఏకపక్షంగా మూసివేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయడంతో పాటు పెండింగ్ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విశాఖ విమల విద్యాలయం స్కూల్స్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ స్టాఫ్ కు విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. తన తండ్రికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని దివకాల గంగారాజు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని విశాఖ అంబేద్కర్ కాలనీకి చెందిన ఈర్ల అప్పలరాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే మెడికల్ ఇన్ వాలిడేషన్ స్కీమ్ ను ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తింపజేసి, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. యలమంచిలి మాజీ ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకటరమణమూర్తి రాజు(కన్నబాబు) ప్రోద్బలంతో తనపై నమోదు చేసిన రౌడీషీట్ ను రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం లోవపాలెం గ్రామానికి చెందిన గనగళ్ల వివేక్ కోరారు. ఆయా వినతులను పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్

విశాఖపట్నం, డిసెంబరు 12, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాజెక్టుల పురోగతి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే నిర్వహించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమీక్ష అనంతరం ఆ ప్రాంతంలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని సీఎం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖ ఐటీ సెజ్ విస్తరించిన కాపులుప్పాడ వద్ద ఐటీ హబ్, జీసీసీ ప్రాజెక్టుల నిర్మాణాలను సీఎం పరిశీలించారు. సాగర తీరాన్ని ఆనుకుని భీమిలి వద్ద ఏర్పాటు అవుతున్న టూరిజం హబ్ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ నుంచి తిలకించారు. అక్కడకు సమీపంలోనే భోగాపురం వద్ద నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనుల పురోగతిని పరిశీలించారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు రహదారుల కనెక్టివిటీతో పాటు అనుసంధానంగా టౌన్ షిప్ అభివృద్ధి తదితర పనులకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. అలాగే భోగాపురం వద్దే ఎడ్యుకేషన్ హబ్ లో భాగంగా ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖలోని ఆనందపురం వద్ద వివిధ డేటా సెంటర్లకు కేటాయించిన భూములను కూడా సీఎం ఏరియల్ విజిట్ ద్వారా పరిశీలన చేశారు. వీటితో విశాఖ ఎకనామిక్ రీజియన్ లో భాగంగా సబ్బవరం, పెందుర్తి మండలాల్లో వచ్చే వివిధ పరిశ్రమలకు సంబంధించి ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు భూముల లభ్యత గురించి కూడా ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేసిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ, ఫార్మా, ఇండస్ట్రియల్ తదితర క్లస్టర్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులకు రోడ్డు, రైల్ కనెక్టివిటీతో పాటు లాజిస్టిక్స్ కు సంబంధించి కూడా అధికారులకు సూచనలు చేశారు.

## సోలార్ ప్రాజెక్టులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కార్యక్రమం ప్రారంభానికి ఈ నెలాఖరులోగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాలు సిద్ధం కావాలని చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఒకేసారి వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన శుక్రవారం విశాఖపట్నం సందర్శించారు. సీఓఈఈటి, విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం, ఫీడర్ లెవెల్ సోలరైజేషన్, ఎస్సీ, ఎస్టీ రూఫ్ టాప్ సోలార్, ‘పీఎం ఈ డ్రైవ్’ పథకం సహా అన్ని ఎం ఎన్ ఆర్ ఈ ప్రాజెక్టులు, ఆర్ డి ఎస్ ఎస్, వివిధ పథకాలపై ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, నెడ్ క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు, కలెక్టర్లు, ఈపీడీసీఎల్ అధికారులతో కలిసి సమీక్షించారు. ముందుగా సీఎండీ పృథ్వీతేజ్ సంస్థ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ పీఎం సూర్యఘర్ కింద ఇప్పటివరకు 35,676 గృహాలకు 114 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, నెలకు 10 మెగావాట్ల చొప్పున జరుగుతున్న ఇన్‌స్టాలేషన్లను రోజుకు 1 మెగావాట్ సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామని వివరించారు. చీఫ్ సెక్రటరీ విజయానంద్ మాట్లాడుతూ ‘ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 2 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా వినియోగదారుల నుంచి సమ్మతి తీసుకున్న వారి ఇళ్లపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 400 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తి చేయాలి. పీఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ సోలరైజేషన్ లో సంస్థ పరిధిలోని 8 జిల్లాల్లో 220 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్లకు భూసేకరణను వేగవంతం చేయాలి. పీఎం ఈ డ్రైవ్’ పథకం కింద వెహికల్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను త్వరితగతిన చేపట్టాలి. ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డీఎస్ఎస్) కింద జరుగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్, కవర్డ్ కండక్టర్, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర వినియోగదారులకు 24%శ%7 త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను సకాలంలో పూర్తి చేయాలి’ అని అధికారులను ఆదేశించారు సమావేశంలో అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లు విజయ కె, ఎస్. రామసుందర రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్. ప్రభాకర రెడ్డి, ఈపిడిసిఎల్ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు ఎల్. దైవప్రసాద్, వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, పి. శ్రీనివాస్, ఎస్ఈ లు, ఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సంస్థకు మంత్రి లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం, ప్రభాతవార్త



విశాఖ భీమిలి మండలం కాపులుప్పాడలో ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ ఐటీ సంస్థ క్యాంపస్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సీఈవో, ఎండీ జి.మురళీ కృష్ణ, ప్రెసిడెంట్ జి.రత్న, డైరెక్టర్ జి.విప్రేష్ ఆనంద్, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ రీజియన్

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సమగ్ర ప్రణాళికతో విశాఖ ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)ను గ్లోబల్ ఎకనమిక్ హబ్ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. పరిశ్రమలు, ఐటీ, టూరిజం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతులు.. ఇలా అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు. విశాఖను మురికి వాడలు లేని నగరంగా తీర్చిదిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని అధికారులకు సీఎం సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా 3 ఎకనమిక్ రీజియన్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై తొలిసారి విశాఖలో శుక్రవారం మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధి, రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర రంగాలకు సంబంధించి 49 ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. 2024లో 52 బిలియన్ డాలర్ల జీడీపీతో ఉన్న వీఈఆర్‌ను 2032 నాటికి 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. 7 గ్రోత్ డ్రైవర్స్, 10 పాలసీలతో వీఈఆర్ అభివృద్ధి చేద్దామని, దీంతో 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. వీఈఆర్ మాస్టర్ ప్లాన్ సమర్థంగా అమలు చేస్తే 2047 నాటికి 750 నుంచి 800 బిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవచ్చన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రానున్న 3 నెలల్లో ఏం చేయాలనే దానిపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వీఈఆర్ పరిధిలో విస్తృతంగా ఉన్న వనరులు వినియోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. స్టీల్ సిటీ, ఇండస్ట్రియల్ సిటీ, ఫార్మా సిటీ, టూరిజం ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు వీఈఆర్‌లో వీలు ఉందన్నారు. అనకాపల్లి లో త్వరలో మెడ్‌టెక్ జోన్-2 ప్రారంభిస్తామని, టాయ్స్ పార్క్‌లో పరిశ్రమలు పెట్టే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. డిఫెన్స్ తయారీ కంపెనీలను ఆకర్షించాల్సి ఉందన్నారు. రీజియన్‌లోని ఏజెన్సీ ప్రాంతాలను మిగిలిన ప్రాంతాలతో అనుసంధానం చేయాలని, రహదారుల విస్తరణపైనా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి 2 నెలలకు ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

### శాఖల వారీగా యాక్షన్ ప్లాన్..

వీఈఆర్ కోసం వాణిజ్య పరిశ్రమలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పర్యాటకం, ఐ అండ్ ఐ, ఆర్ అండ్ బీ, ఐటీఈ అండ్ సీ, వ్యవసాయం, అటవీ, వైద్యారోగ్యం, విద్య, నైపుణ్య శిక్షణ, విద్యుత్ ఇలా శాఖల వారీగా విడివిడిగా యాక్షన్ ప్లాన్ రూపొందించారు. వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం చేపట్టిన, నూతనంగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులపైనా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులు సమిష్టిగా ముందుకొస్తే ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుమతిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. పరిశ్రమలు తీసుకురావడం ద్వారా ఉత్తరాంధ్రలో వలసలు పూర్తిగా నిలిచిపోతాయని చెప్పారు. అవసరానికి మించి డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించకుండా ఐటీ, ఏఐ సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

### ప్రాంతాలవారీ అనుకూల పంటలపై నివేదిక..

‘విభిన్న పంటల సాగుకు విశాఖ రీజియన్ ఎంతో అనుకూలంగా ఉంటుందనీ ఆయిల్ పామ్‌ను ప్రోత్సహిస్తూనే అంతర పంటలుగా కోకో, అరటి, మిరియాలు వంటి పంటలను పండించేలా చూడాలనీ సీఎం అన్నారు. ఏ ప్రాంతం ఏ పంటలకు అనుకూలం అనే దానిపై జిల్లాల కలెక్టర్లు నివేదిక తయారు చేయాలని... ఏజెన్సీలో స్పైసెస్, స్ట్రాబెర్రీ వంటి వాటితో సహా అన్ని పంటలు పండించేందుకు అవకాశం ఉందని దానిని వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలన్నారు లాభసాటి పంటల వైపు రైతుల్ని మళ్లించేలా ప్రయత్నించాలని.. పౌల్ట్రీ ఫామ్‌లు పెద్దఎత్తున వస్తే ఆదాయం పెరుగుతుందన్నారు.

### వీఈఆర్ ఇలా... మొత్తం 9 జిల్లాలు

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, ప్రస్తుతం 1.65 కోట్ల జనాభా, 38,000 చదరపు కి.మీ విస్తీర్ణం, 52 బిలియన్ డాలర్ల జీడీపీ, 3,170 డాలర్ల తలసరి ఆదాయం, 70 లక్షల వర్క్ ఫోర్స్ -ఏపీలో వీఈఆర్ భాగస్వామ్యం... 31 శాతం భౌగోళిక విస్తీర్ణం, 23 శాతం జనాభా, 30 శాతం జీడీపీ -7 గ్రోత్ డ్రైవర్ల ద్వారా అభివృద్ధి... గ్లోబల్ పోర్ట్, నెక్స్ట్ జెన్ ఐటీ, అగ్రికల్చర్, టూరిజం, హెల్త్ కేర్ హబ్, ప్లాన్డ్ అర్బనైజేషన్-హౌసింగ్, అత్యుత్తమ మౌలిక వసతులు -**మొత్తం 6 పోర్టులు :** ప్రస్తుతం ఉన్న ఆపరేషనల్ పోర్టులు - విశాఖపట్నం, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కాకినాడ యాంకరేజ్ పోర్టు. **కొత్త పోర్టులు -** కాకినాడ గేట్ వే, మూలపేట-కొత్తగా 7 రైల్వే ప్రాజెక్టులు, 9 రహదారుల ప్రాజెక్టులు, 77 కి.మీ. మేర వైజాగ్ మెట్రో రైల్ -12 తయారీ కేంద్రాలు, 18 వ్యవసాయ ప్రాంతాలు, వరల్డ్ క్లాస్ నర్సరీ, ఫుడ్ పార్క్స్, ఆక్వాపార్క్, 5 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం -వీఈఆర్ అభివృద్ధికి అదనంగా 7.5 లక్షల ఇళ్లు, 10 వేల హోటల్ రూములు, 20 వరకు మెడికల్, ఐటీ, స్కిల్లింగ్ కాలేజీలు, 5,000 హాస్పటల్ బెడ్స్, పరిశ్రమలకు 50 వేల ఎకరాలు, 50 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగులు అవసరం

### ప్రత్యేక పర్యాటక కేంద్రంగా విశాఖ

కైలాసగిరి నుంచి భీమిలి వరకు 40 చదరపు కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని రాష్ట్ర పర్యాటకానికి కోర్ సిటీగా అభివృద్ధి చేయాలని మాస్టర్ ప్లాన్‌లో రూపొందించారు. ప్రధానంగా 5 బీచ్ ఫ్రంట్‌లు, వరల్డ్ క్లాస్ థీమ్ పార్క్, వాటర్ స్పోర్ట్స్ హబ్‌లతో అంతర్జాతీయ టూరిజం కేంద్రంగా విశాఖను తీర్చిదిద్దనున్నారు.ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్రతో పాటు సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు, 9 జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

## థర్మోనానో ఏఐపై అంతర్జాతీయ సదస్సు

ఆరిలోవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కేఎల్ఈఎఫ్ డీమ్‌డ్ టు బి యూనివర్సిటీ, సస్టైనబుల్ ఫ్యూచర్ ఎనర్జీ డివైసెస్ కోసం ఉద్భవిస్తున్న థర్మోనానోఏఐ పై అంతర్జాతీయ సదస్సును ఈ నెల 29 నుండి 31 వరకు జరగనుంది. థర్మల్ సైన్సెస్, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ ఎనర్జీ రంగాల్లో అగ్రగామి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. అధునాతన నానోమెటీరియల్స్, ఎనర్జీ స్టోరేజ్ అండ్ కన్వర్షన్, ఏ 1, క్వాంటం టెక్నాలజీస్, స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, బయోలాజికల్ మరియు కెమికల్ సైన్సెస్‌లో నానోటెక్నాలజీ వంటి అంశాలను ఈ సదస్సు ప్రధానంగా చర్చిస్తుంది. ఐసీఇటీఎన్ఏఐ 2025లో ఐఐటి మద్రాస్, ఖతార్ యూనివర్సిటీ, ఐఐఐటీ డిఎం కర్నూలు, బీయూఈటీ ఢాకా, ఏఆర్సీఐ హైదరాబాద్ ఇతర ప్రముఖ సంస్థల నిపుణులు పాల్గొననున్నారు. యూనివర్సిటీ దూరదృష్టిని ప్రతిబింబిస్తూ “థర్మల్ సైన్స్, నానోటెక్నాలజీ, ఏఐలోని పురోగతులను ఏకం చేస్తూ, సస్టైనబుల్ ఎనర్జీ భవిష్యత్తును పునర్వ్యాఖ్యానించే దిశగాఐ సిఇటీఎన్ఏఐ -2025 ఒక సమగ్ర సహకార అడుగు.”కేఎల్ డీమ్‌డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్. కోనేరు సత్యనారాయణ తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా

ప్రాంతీయ కార్యాలయం: 10-1-44/10&11. 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03, e-mail:operations.vis@bankofbaroda.com

సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

కింది అద్దెదారులు దిగువ తెలిపిన బ్రాంచ్‌ల నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 90 రోజులలోగా లాకర్ అద్దె బకాయిలను చెల్లించగలరు. లేని యెడల మేము తేది.13.03.2026న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3.00 గం.లకు పేర్కొన్న లాకర్‌లను తెరిచేందుకు నిర్ణయించినాము. ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి కలదు.

| శాఖ పేరు | లాకర్ అద్దెదారులు | లాకర్ నెంబరు | తేది నుండి బకాయి | బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ | శ్రీ యాసారపు అప్పలరాజు | 0515 AX 0069 | 15.07.2023 | రూ.8,496/- |
| విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ | శ్రీ అద్దాల శ్రీనివాస్ | 0515 AX 0204 | 23.10.2023 | రూ.7,756/- |
| ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం | శ్రీ మునగాల వీరాస్వామి | 2617 AX 0012 | 02.02.2023 | రూ.9,558/- |
| ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం | శ్రీ ఎన్. నరసింహ మూర్తి | 2617 AX 0028 | 25.07.2023 | రూ.8,496/- |
| ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం | శ్రీ పాలిశెట్టి సతీష్ కుమార్ | 2617 DX 0002 | 13.08.2022 | రూ.18,644/- |
| అశీల్‌మెట్ట, విశాఖపట్నం | శ్రీ బుర్రా నరసింగరావు & శ్రీ. ముర్రి కృష్ణ | 1270 AX 0290 | 25.02.2024 | రూ.5,544/- |
| అశీల్‌మెట్ట, విశాఖపట్నం | శ్రీ బుర్రా నరసింగరావు & శ్రీమతి బుర్రా గంగా భవాని | 1270 AX 0348 | 26.02.2023 | రూ.8,545/- |

తేది : 12-12-2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



## విశాఖలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

విశాఖ భీమిలిలోని కాపులుప్పాడలో ఇమాజిన్నో వేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ విశాఖ యూనిట్ ద్వారా రూ.140 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2,600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో ఇమాజిన్నోవేట్ సంస్థ సీఈవో వి.భార్గవ్ కృష్ణ, డైరెక్టర్ వి. కృష్ణప్రియ, ఎంపీ శ్రీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

### విశాఖ ఉత్సవ్ (బీచ్ ఫెస్టివల్)ను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

### -శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో జనవరి 23 నుండి 31 వరకు విశాఖ ఉత్సవ్ నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:




శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో జనవరి 23 నుండి 31 వరకు విశాఖ ఉత్సవ్ (బీచ్ ఫెస్టివల్) ఘనంగా నిర్వహిస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తొలి సమీక్ష సమావేశంలో విశాఖ ఉత్సవ్ (బీచ్ ఫెస్టివల్) పోస్టర్‌ను సీఎం చేతుల మీదుగా మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఈ క్రమంలో విశాఖను అంతర్జాతీయ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ ను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిపి విశాఖ ఉత్సవ్ పై కమిటీ ఏర్పాటు చేసి మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేస్తామన్నారు. బీచ్ ఫెస్టివల్ ను ఒక పెద్ద ఈవెంట్‌గా నిర్వహించి పర్యాటక రంగానికి మరింత ప్రాచుర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి జరుగుతోందన్నారు. గడిచిన అయిదేళ్లలో విశాఖ ఉత్సవ్ ను నిర్వహించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో పర్యాటక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం కల్పిస్తున్నామన్నారు. బీచ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ భరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, సిఎస్ విజయానంద్, టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయ కృష్ణన్, టూరిజం శాఖ ఆర్ డీ కళ్యాణి, డీవీఎం జగదీష్, డీటీఓ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించండి

### చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఇంధన పొదుపును మహోద్యమం గా చేపట్టాలని చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ పిలుపునిచ్చారు. ఈ నెల 14 నుంచి ప్రారంభమ య్యే ఇంధన పరిరక్షణ వారోత్సవాలు సందర్భంగా సిద్ధం చేసిన పోస్టర్‌ను ఆయన శుక్రవారం విశాఖపట్నం సాగర్ నగర్‌లోని కోసేట్ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డిసెంబర్ 14 నుంచి 20 వరకు ఇంధన పరిరక్షణ వారోత్సవాలను భారీ స్థాయిలో నిర్వహించి ప్రజల్లో ఇంధన పొదుపు పై అవగాహన పెంపొందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించడం ద్వారా విద్యుత్ పొదుపు పాటించే అలవాటు పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఈపిడిసిఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ ఇమ్మడి, నెడ్‌కాప్ ఎండి ఎం. కమలాకరబాబు, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లు విజయ కె, ఎస్. రామసుందర రెడ్డి, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్. ప్రభాకర రెడ్డి, ఈపిడిసిఎల్ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు ఎల్. దైవప్రసాద్, వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి : కె ఎన్ఆర్

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త



శ్రీనగర్ టిఎస్.ఆర్ టిబికె కాలేజ్ ప్రాంగణంలో ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక బీజేపీ ఇంచార్జ్ రాష్ట్రబీజేపీమీడియా పెనలిస్ట్ కర్ణంరెడ్డినరసింగరావు పాల్గొని యువతకు నియామక పత్రాలను అందజేశారు. నిరుద్యోగ యువత జాబ్ మేళా లను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. ఉత్తరాంధ్రకు చెందిన సుమారు ముందే వేల మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. డా. రెడ్డీస్,మెడ్ ప్లస్,మిరాకిల్, హెచ్.డి. ఎఫ్.సి బ్యాంక్,ఫ్లిప్ కార్ట్,డీమార్ట్, డెక్కన్,హీరో, కాగ్నెట్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం,డిసెంబర్ 12 ప్రభాతవార్త



ఒకరోజు పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుగు పయనంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రోడ్డు మార్గాన 8:30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో చేరుకున్నారు. ముఖ్యమంత్రికి విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విప్ గణబాబు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ 2 మేరీ ప్రశాంతి , ఇతర అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. విశాఖ విమానాశ్రయం నుండి 8:45 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుగు పయనమయ్యారు.

## లైంగిక దాడికి పాల్పడిన యువకునికి పది ఏళ్లు జైలు - రూ. లక్ష జరిమానా

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



లైంగిక దాడికి పాల్పడిన యువకునికి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో న్యాయ స్థానం ప్రత్యేక న్యాయమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు. జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా చెల్లించాలని లేనిపక్షంలో అదనంగా ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ భక్తి రాజశేఖర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు బి దుర్గాప్రసాద్ (24) ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నయ్యపేట గ్రామ నివాసి. బాధ్యత బాలిక (14) కూడా అదే గ్రామానికి చెందింది. బాలిక స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. 2020 ఫిబ్రవరి నెలలో బాలిక తల్లిదండ్రులు కూలి పనులకు బయటకు వెళ్లారు. బాధితురాలు మాత్రమే ఇంట్లో ఉంది. ఇదే అదునుగా నిందితుడు బాలిక ఇంటికి వచ్చి ఆమె కాళ్లు చేతులు కట్టి బలవంతంగా లైంగిక దాడి చేశాడు. దీంతో బాలిక గర్భం దాల్చింది. 2020 జూలై 31వ తేదీన తేదీన ఆమెకు కడుపులో తీవ్రమైన నొప్పి వచ్చింది. స్థానికంగా ఉన్న ఆమె బంధువులు సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలికను పరిశీలించి వైద్య పరీక్షలు చేసిన మహిళా డాక్టర్ ఆమె గర్భవతిగా తేల్చారు. బాధితురాలు తల్లి వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు జరిగిన విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం అదనపు పోలీస్ సోమవారం సూపరింటెండెంట్ నిందితునిపై ఫోక్సో చట్టం, ఐపీసీల కింద కేసు నమోదు చేశారు. కేసుని నర్సీపట్నం ఏఎస్పీ మణికంఠ చందులు విచారణ జరిపి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. అలాగే బాలికను తీవ్రంగా కొట్టినందుకు ఐపిసి 506 సెక్షన్ కింద రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. రెండు శిక్షలు ఏకకాలంలో అమలు జరగాలని న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు.

## యుటిఎఫ్ జిల్లా 50 కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయండి

ఆనందపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త:



అనందపురం మండలం లోడగలవాని పాలెం మండల ప్రాథమిక పాఠశాలలో 'శుక్రవారం జరిగిన యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎంవి ఎస్ ప్రసాద్, సిహెచ్ అవతారంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అలాగే బాధ్యతలును నిర్వర్తించడంలో యుటిఎఫ్ ముందుంటుందని, ప్రభుత్వం అనుసరి స్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాల్లో విన్నాడాలని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, వందరోజుల కార్యచరణ ప్రణాళిక నుండి ఉపాధ్యా యులకు సెలవు దినాలను మినహాయించాలని, ఉద్యోగులు ఉపాధ్యాయులకు రా చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను సత్వరమే చెల్లించాలని, 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి 29% మధ్యంతర మృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు, 14వ తేదీన విశాఖపట్నం ఎల్ఐసిఐ ఐక్యత భవన్‌లో జరిగే యుటిఎఫ్ 50వ జిల్లా కౌన్సిల్ సమావేశాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల గౌరవాధ్యక్షులుగా బిఎన్‌వి కిరణ్ కుమార్, అధ్యక్షులుగా ఎం.వి.ఎస్ ప్రసాద్, సహధ్యక్షులుగా సురేష్, సహధ్యక్షురాలుగా పిన్నింటి శ్రావణి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ అవతారం, కోశాధికారిగా గిడుతూరి రాజా, కార్యదర్శులుగా ఎస్విఆర్ ఎస్ నాయుడు, మాడెం సత్యనారాయణ, జి,రాజు, ఎస్ హరిప్రసాద్, గొన్న దాసునాయుడు, ఎస్వి మహేష్‌లను, సత్యానందం వై.ఉమాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వి.సుందరబాబు, జిల్లా కౌన్సిలర్లుగా జి.శ్రీను, వివిగిరి, వై భాస్కర్, సత్యానందం వై ఉమాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యుద్ధ కళల పట్ల పిల్లల్లో ఆసక్తి పెంపొందించాలి..

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త



యుద్ధ కళల పట్ల ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తిని పెంపొందించేలా ఆయా సంస్థలు కృషి చేయాలని ఏపీ బీజేపీ మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉక్కునగరం ఉక్కు క్లబ్ వద్ద శుక్రవారం నేషనల్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలకు పంపేందుకు గాను ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి ఈ క్రీడ ఎంతగానో దోహదపడుతుంది అన్నారు.ఆత్మరక్షణ కోసం చిన్న వయసు నుంచే యుద్ధ కళలపై మక్కువ చూపాలన్నారు.బ్రిజిలియన్ జుజుట్స్ గ్రాండ్ మాస్టర్ మికో హిటోనిన్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఇందులో మెళకువలను తెలుసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఏపీ కూడో అధ్యక్షుడు ఆలూరి శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూనీ, నేషనల్ కోచ్ ప్రియాంక రానా, కూడో డైరెక్టర్ అనురాధ, నాగేశ్వరరావు, పేర్ల అప్పారావు, భూలోక, రమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో 14న ఉచిత మ్యారేజ్ లింక్స్ కార్యక్రమం

విశాఖపట్నం,డిసెంబర్ 12,ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం తేదీ 14-12-25 సంవత్సరం ఆదివారం కాన్వెంట్ జంక్షన్ దగ్గర ఉన్న గౌడ సంఘం కార్యాలయంలో ఎడ్యుకేషనల్ అవార్డ్స్, ఉచిత మ్యారేజ్ లింక్స్ కార్యక్రమం జరుగుచున్నది కావున యావన్మంది గౌడ సంఘీలు టెన్త్ స్టాండర్డ్ ఇంటర్మీడియట్, కల్చరల్ యాక్టివిటీస్ ఉన్నవారు వారు అలాగనే అవివాహితులు అయినా యువతి యువకులు ఈ కార్యక్రమానికి విచ్చేసి వారికి తగిన వధూవరులను ఇచ్చట డైరెక్టుగా చూసుకునే అవకాశం ఉన్నది కనుక అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీ మార్గాన రామారావు గౌడ్, దీవి నారాయణరావు గౌడ్, కామన్ వెంకట సుబ్బారావు గౌడ్, మట్ట చిన్ని గౌడ్, మార్గాన చిన్న గౌడ్, సుందర్రావు గౌడ్, చలమూరు శ్రీనివాసరావు గౌడ్, ఏవీఎస్ఎన్ మూర్తి గౌడ్, తదితర కార్యవర్గ సభ్యులు ఆహ్వానించడం జరిగినది కార్యక్రమం ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగును. ముఖ్యఅతిథులుగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ అత్తిలి సుధాకర్ గౌడ్, ఐపీఎస్ అధికారి రిటైర్డ్ డిజిపి విచ్చేయుచున్నారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణని చిరు సన్మానం చేసి వారికి కరపత్రాన్ని అందజేసి వారిని రమ్మని, విశాఖపట్నం ఎంపీ, మతకమిల్లి భరత్‌ని రమ్మని ఆహ్వానించడం జరిగిందన్నారు.

## రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శిగా సరగడం పత్నిరావు

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు సరగడం పత్ని రావును వైకాపా అధిష్టానం రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శిగా నియమించడంతో పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తల్లో మరింత ఉత్సాహం రెట్టింపు అయింది. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి సరగడం పత్ని రావు శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, సమన్వయకర్త మల్ల విజయ్ ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పత్నీ రావు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు, విశాఖపట్నం నగర అధ్యక్షులు కేకే రాజుకు సమన్వయకర్త మల్ల విజయప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు అప్పజెప్పిన బాధ్యతలను త్రికరణ శుద్ధితో పనిచేసి పార్టీ బలోపేతానికి మరింత సహాయ సహకారాలు అందిస్తానని సరగడం పత్నిరావు తెలిపారు.

## వ్యక్తిత్వ వికాసమే జాతీయ సేవా పథక లక్ష్యం

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త




వ్యక్తిత్వ వికాసమే జాతీయ సేవా పథక లక్ష్యమని జాతీయ సేవా పథక జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మధురవాడలోని శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ అండ్ టెక్నాలజీ జాతీయ సేవా పథక యూనిట్ ఆధ్వర్యంలో ఎండాడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- సామాజిక సేవ, వ్యక్తిత్వ వికాసం రెండు జాతీయ సేవా పథకానికి రెండు కళ్ళ వంటివని అన్నారు. జాతీయ సేవా పథక తాత్విక అంశాలను, కార్యక్రమాలను, వాటి ప్రాముఖ్యత ను సవివరంగా తెలియచేశారు. కార్యక్రమంలో సిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.లారెన్స్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి శ్రీ సుధాకర్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ప్రశాంత్, జాతీయ సేవా పథక కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మిని వలంటీర్లు మరియు ప్రోగ్రాం అధికారులు ఘనంగా సత్కరించారు.


## యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా, ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్‌తో భాగస్వామ్యం

ఆరిలోవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న వంద విశ్వవిద్యాలయాలలో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా (యూడబ్ల్యుఏ), ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ (ఏఎంటీజెడ్)తో పాటు ఏపీలో ఉన్న అగ్రగామి సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా విశాఖపట్నాన్ని ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మెడ్‌టెక్ ఇన్నోవేషన్, గ్లోబల్ రీసెర్చ్ ఎక్స్ఛేంజ్, అండర్‌వాటర్ డొమైన్ అవేర్‌నెస్, ఫ్యూచర్-రెడీ వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్‌కు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయనుంది. భారతదేశంలోని అత్యాధునిక సముద్ర, నౌకాదళ మౌలిక సదుపాయాలకు నిలయమైన విశాఖపట్నం సముద్ర విజ్ఞానం, అండర్‌వాటర్ సిస్టమ్స్ రంగంలో యూడబ్ల్యుఏ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు కీలక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అమిత్ చక్మా మాట్లాడుతూ... విశాఖపట్నం భారతదేశంలో అత్యంత చురుకైన ఇన్నోవేషన్ కేంద్రాలలో ఒకటన్నారు. ఈ ప్రాంతంతో మా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం గర్వంగా ఉందన్నారు. యూడబ్ల్యుఏ ఇండియా కేంద్రం ఇరు దేశాలకు అత్యంత ప్రాధాన్యమైన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఇన్నోవేషన్, సముద్ర, అండర్‌వాటర్ సిస్టమ్స్, సస్టైనబిలిటీ, గ్లోబల్ స్కిల్స్ అభివృద్ధి, దీర్ఘకాలిక సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ కేంద్రం సంవత్సరం పొడవునా మెడ్‌టెక్, సముద్ర సాంకేతికాలు, రక్షణ వ్యవస్థలు, వ్యవసాయం, సస్టైనబిలిటీ, అధునాతన కంప్యూటింగ్ రంగాల్లో భవిష్యత్ ఉద్యోగావకాశాలకు విద్యార్థులు, వృత్తి నిపుణులను సిద్ధం చేసే ప్రత్యేక కార్యక్రమాలను అందించనుందని తెలిపారు.

## న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



న్యూ పోర్టు పోలీసు స్టేషన్ (లా అండ్ ఆర్డర్)ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సిపి బాగ్చి రెండవ విడత ఇన్ స్పెక్షన్ చేపడుతున్నారు.. అందులో భాగంగా శుక్రవారం రాత్రి న్యూ పోర్టు పోలీసు స్టేషన్ నందు ఇన్ స్పెక్షన్ నిర్వహించారు.పోలీసు స్టేషన్ ను సందర్శించిన సిపి అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించి పలు అదేశాలు జారీచేసారు, స్టేషన్ పరిధిలో గల సమస్యల పై చర్చించారు, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న సీపీ , స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు..

## 'గుండె దడ'ను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలికే ముప్పు కావొచ్చు

### మెడికవర్ కార్డియాలజిస్ట్ డా.ఎ.సురేష్

ఆరిలోవ, డిసెంబర్ 12, ప్రభాతవార్త




గుండె దడను చిన్న సమస్యగా నిర్లక్ష్యం చేయకూడదని, ఇది ప్రాణాంతకరమైన హృదయ సంబంధిత కీలక సమస్యలకు ముందస్తు హెచ్చరిక కావచ్చుని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెంషనల్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రాఫీజిలోజిస్ట్ డా.ఎ.సురేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. గుండె ఒక్కసారిగా వేగంగా, బలంగా, అసమానంగా లేదా గ్యాప్ ఇచ్చి కొట్టుకున్నట్లు అనిపించే పరిస్థితిని పాల్పిటేషన్స్‌గా పేర్కొన్నారు.గుండె దడ కొన్ని సెకన్ల నుంచి కొన్ని నిమిషాల స్వల్ప వ్యవది వరకు కొనసాగితే ఇది ఎక్కువుగా హానికరం కానప్పటికీ, కొన్నిసార్లు అరిథ్మియా, అట్రియల్ ఫిబ్రిలేషన్, వెంట్రిక్యులర్ టాకీకార్డియా వంటి తీవ్రమైన హృదయ రుగ్మతలకు సంకేతం కావచ్చన్నారు. గుండె దడతో పాటు, ఛాతి నొప్పి, శ్వాసలోపం తీవ్రమైన అలసట లేదా మూర్ఛ గుండె వేగం అధికంగా లేదా అసమానంగా ఉండటం, హృదయ స్పందన 120 కంటే ఎక్కువగా కొనసాగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవలన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన 3గంటలు వ్యవధిలో అవసరమైన చికిత్స తీసుకోవాలని లేని పక్షంలో గుండెలో కండరాలు పక్షికంగా దెబ్బతిని తద్వారా భవిష్యత్‌లో 'గుండె దడ 'వ్యాధికి దారితీయ డానికిఅవకాశలు అధికమన్నారు.తరచూ వచ్చే దడ, శ్వాసలోపం, తల తిరుగుడు, ఛాతి నొప్పితో వచ్చే దడలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కార్డియాలజీ నిపుణుని సంప్రదించాలని మెడికవర్ యూనిట్ హెడ్ డా.అరుణ్ కుమార్ సూచించారు.

## లోకేష్ ముందుకు విశాఖ విమల విద్యాలయం సమస్య

### పరిష్కారానికి హామీ : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త:



సంవత్సరాలుగా పేద విద్యార్థులకు విద్యాబాటలో వెలుగు నింపిన విశాఖ విమల విద్యాలయం మూసివేతతో ఏర్పడిన తీవ్ర పరిస్థితులను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేస్తు సిబ్బంది, తల్లిదండ్రులు ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఎడ్యుకేషన్ మంత్రి నారా లోకేష్‌ను పాఠశాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్కూల్ మూసివేతతో 1600 మంది విద్యార్థులు చదువు కోల్పోవడం, సిబ్బంది ఆర్థికంగా కుంగిపోవడం, కుటుంబాలు ఇబ్బందులు పడటం వంటి అంశాలను వివరంగా వివరించారు. ఈ భేటీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా పాల్గొని మొత్తం సమస్యను మంత్రి ముందుకు స్పష్టంగా తీసుకెళ్లారు. స్కూల్ పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి లోకేష్ స్పందిస్తూ సమస్యను స్వయంగా తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చిస్తాను. స్కూల్‌కు త్వరలోనే స్పష్టమైన పరిష్కారం వస్తుందని హామీ ఇచ్చారని పల్లా తెలిపారు. ఈ హామీతో సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు వెలసాయి. స్కూల్ పునఃప్రారంభం, బకాయిల విడుదల, సిబ్బంది సర్వీస్ భద్రతపై త్వరిత నిర్ణయం వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఇందుకు కృషి చేస్తున్న మంత్రి లోకేష్, పల్లా శ్రీనివాసలకు పాఠశాల తరపున సెక్రటరీ బి. సత్యనారాయణ మాస్టర్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి

### మృతురాలి కుటుంబానికి పరామర్శ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

నర్సీపట్నం, డిసెంబర్ 12,ప్రభాతవార్త



గొలుగొండ మండలంలోని అయ్యన్న పాలెం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బాధితులకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అండగా నిలిచారు. అయ్యన్నపాలెం వద్ద రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే చింతకాయల పద్మావతి స్పందించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకున్న ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో పరిస్థితి విషమంగా ఉన్న రేక నారాయణమ్మను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఆమె కేజీహెచ్ వైద్య సిబ్బందితో ఫోన్లో మాట్లాడి, బాధితురాలికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే నారాయణమ్మ కుటుంబ సభ్యులతోనూ ఫోన్లో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులను పద్మావతి ఓదార్చారు. మృతురాలి భౌతికకాయా నికి సంబంధించిన పంచనామా ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

## పవన్‌కు టీమిండియా క్రికెటర్ల సంతకాల బ్యాట్ బహుకరించిన ప్రశాంత్


విశాఖపట్నం, డిసెంబర్ 12,ప్రభాతవార్త



టీమిండియా క్రికెటర్లు సంతకాలు చేసిన బ్యాట్ ను డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు ఆసియా కప్ టీ 20 టీం మేనేజర్‌గా వ్యవహరించిన పి.వి.ఆర్. ప్రశాంత్ గురువారం మంగళగిరిలో బహూకరించారు. టీ 20 ఆసియా కప్ గెలుచుకున్న టీమిండియా క్రికెటర్లతో సంతకాలు చేయించిన అరుదైన బ్యాట్ ను తనకు బహుకరించడం పట్ల పవన్ కళ్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారత క్రికెట్ లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రశాంత్ భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పి.రామాంజనేయులు (జనసేన) కుమారుడు కాగా, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ఘన విజయానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక,డిసెంబర్ 12,ప్రభాతవార్త :



గాజువాక టి ఎస్ ఆర్,టి బి కె డిగ్రీ కాలేజ్ లో శుక్రవారం జరిగిన మెగా జాబ్ మేళాలో 5000 మందికి పైగా పాల్గొనగా, సుమారు 1200మంది ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషంగా ఉంది. మిగిలిన 4000 మంది అభ్యర్థుల వివరాలను వివిధ సంస్థలకు పంపిస్తూ, వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాను. ఈ మెగా జాబ్ మేళా ఇంతటి ఘన విజయం సాధించడానికి సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ స్పష్టం చేసారు.

## సీఎం చంద్రబాబుతో మాటమంతి



ong-8_ong-8.qxd 12/12/2025 11:58 PM Page 1



## దార్లపూడి-గోకులపాడులో ఇంటి పన్నుల వసూళ్లను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయ

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**

ఎస్.రాయవరం మండలంలోని దార్లపూడి, గోకులపాడు గ్రామాల్లో కొనసాగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ వ్యవస్థలో ప్రతీ పంచాయతీ కార్యదర్శి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సకాలంలో పన్నులు వసూలు చేస్తే గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఇకపై పంచాయతీ కార్యాలయానికి నేరుగా వెళ్లాల్సిన అవసరం లేదని, కరెంట్ బిల్లు చెల్లించినట్లే ఇంటి పన్నులు కూడా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటి పన్నుల సేకరణపై సూచనలు ఇచ్చి, అమలు విధానాన్ని పరిశీలించారు.

## రాష్ట్రంలోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు.!

### - డిప్యూటీ సీఎం కు హోంమంత్రి "అనిత" ధన్యవాదాలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ రూ.2,123 కోట్ల నిధులను విడుదల చేసిన నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హోం మంత్రి వంగలపూడి అనిత సహా పలువురు సహచర మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పాయకరావుపేట నియోజకవర్గానికి మాత్రమే రూ.18.16 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ



నిధులతో నియోజకవర్గంలోని 13 గ్రామీణ రహదారులు అభివృద్ధి కానున్నాయి. ఫేజ్-1 కింద విడుదలైన ఈ నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలు, 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 4,000 కిలోమీటర్ల పరిధిలో 1,229 రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యతో గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ మెరుగై, రవాణా సౌకర్యాలు అమూల్యంగా మారనున్నాయి.

## బాల్య వివాహలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**



మండలం లో గర్ల్స్ హై స్కూల్ నందు బాల్య వివాహరహిత భారతదేశం గా మారాలని బాలబాలికలు అందరికి అవగాహన సమావేశంను సి డి పి ఓ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫ్ సర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ పి .లక్ష్మి, సూపర్వైజర్ ఉన్నిసా పాల్గొనడం జరిగినది. చైల్డ్ మ్యారేజ్ గురించి, బాల్య వి వాహల వల్ల జరిగే అనర్థాలు గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి,గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి, చైల్డ్ ఇష్యూస్ గురించి, బాలల హక్కుల గురించి వివరించడం జరిగినది. స్కూల్ సిబ్బంది తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రాష్ట్ర హోం శాఖ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాయకరావుపేట నియోజవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో కారే లోవరాజు కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 32492 రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, పిక్కి తాతీలు, మైలపల్లి ప్రసాద్, పిక్కి గోపి, చోడిపల్లి అప్పలరాజు,చోడిపల్లి కోదండరావు, యజ్జల లోవరాజు,పిక్కి కాశి, కారే పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గంలో 27 మంది కి సుమారు 25 లక్షల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితమ్మ ఆధ్వర్యంలో మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా శుక్రవారం హోంమంత్రి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో చెక్కులు మంజూరైన 27 మంది బాధితులకు ఆయా మండల పార్టీ బాధ్యతలు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఇప్పటివరకు పాయకరావుపేట నియోజకవర్గంలో వందలాది మందికి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను లబ్ధిదారులకు చేయడం జరిగింది అని అన్నారు. అనారోగ్యానికి గురైన వాళ్లకు ఇన్సూరెన్స్ లేని వాళ్లకు కూడా హోమ్ మంత్రి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించిన ఘనత ఆమెదేనని అన్నారు. హోం మంత్రి అనిత కి ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని అన్నారు. పాయకరావుపేట



నియోజకవర్గంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఊహించిన విధంగా గ్రామీణ రహదారులతో పాటు గ్రామాల్లో లింక్ రోడ్లు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, అందుకు సంబంధించి 53 కోట్ల రూపాయలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనితమ్మ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేసుకోమని ప్రోత్సహిస్తూ మంజూరు చేశారని ఆయన అన్నారు. ఈ రహదారిలో గ్రామీణ రహదారులతో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేశారని, పాయకరావుపేట నియోజకవర్గంలో ఎక్కడ కూడా గుంతలు అనేవి కనిపించకుండా రహదారులు నిర్మించడమే లక్ష్యంగా అడుగులేస్తున్నారని, అందుకు నిదర్శనం ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు , నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, గారు,పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చించెలపు పద్దు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు , పాయకరావుపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రమా కుమారి , టిడిపి సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు ,వైబోయిన రమణ, ఏళ్ల వరహాలు ,కంబాల అమ్మోరయ్య, పిక్కి కొర్లయ్య, బొంది కాశీవిశ్వనాధం ,నక్కపల్లి మహిళా అధ్యక్షురాలు మున్నీసా బేగం , గోడిచర్ల పిఎసిఎస్ చైర్మన్ దార్ల కృష్ణ , అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు , యూనిట్ ఇంచార్జ్ ఏరిపిల్లి అప్పలరాజు, అప్పారావు, ప్రగడ బుజ్జి తదితర నాయకులు ఉన్నారు.

## అమరావతిలో ట్రైబుల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాంగి.పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవిని దారేలా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి,పాండురంగ స్వామి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జీవో నెంబర్ 3 పై చర్చించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశానని అయితే జీవో నెంబర్ 3 పై చర్చించగా ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందించామని ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ అన్నారని అయితే గత వైసిపి ప్రభుత్వం లో జీవో నెంబర్ 3 రద్దయినప్పుడు కనీసం రివ్యూ పిటిషన్ వేయకపోవడం వల్లే ఈరోజు గిరిజనేతరులు గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులుగా కొనసాగే పరిస్థితి వచ్చిందని టిడిపి ప్రభుత్వ హయాంలోనే 275 జీవో జీవో నెంబర్ 3 ఇచ్చి గిరిజన నిరుద్యోగుల్ని టిడిపి ప్రభుత్వమే ఆదుకొందని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలన వల్లే జీవో నెంబర్ 3 పై గత వైసిపి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని మళ్లీ జీవో నెంబర్ 3 స్థానంలో జీవో నెంబర్ 3 ఇవ్వడమా ఆదివాసి ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇచ్చేందుకు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ద్వారానే భవిష్యత్తులో గిరిజనులకు మేలు జరుగుతుందని ఆశాభావాన్ని పాండురంగ స్వామి వ్యక్తం చేశారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 18న ఐక్య క్రిస్మస్

### ముంచంగిపుట్టు ఇమ్మానుయేలు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవకులు.

**ముంచంగిపుట్టు డిసెంబర్ 12, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రం లో మండల ఇమ్మనుయెల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ నిర్వహిస్తున్నట్లు ఫెలోషిప్ సేవకులు తెలిపారు. ఫెలోషిప్ సేవకులు అందరు కలిసి ఐక్య క్రిస్మస్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 18 తారీఖున మండల కేంద్రంలో గల హోలీ గ్రౌండ్ లో ఐక్య క్రిస్మస్ జరుపుటకు మండల ఫెలోషిప్ సేవకులు ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఐక్య క్రిస్మస్ నిర్వహణకు తేదీని ఖరారు చేశామన్నారు. ఐక్య క్రిస్మస్ లో వాక్యోపదేశకులుగా బ్రదర్ శైలము, దైవజనులు ప్రొఫెసర్ కొడాలి విజయ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఐక్య క్రిస్మస్ లో అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి, ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొరలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. సమాజంలో శాంతి సమాధానం అనుగ్రహించుటకు లోకానికి యేసుక్రీస్తు జన్మించడన్నారు. క్రైస్తవ సోదరులు పాల్గోని ఆశీర్వాదాలు పొందాలన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**దుంబ్రిగుడ, డిసెంబర్ 12: ప్రభాతవార్త**

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీపీ బాక. ఈశ్వరి నేతృత్వంలో జరుగు సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు 18 పంచాయతీల సర్పంచులు 14 సెగ్మెంట్లు ఎంపీటీసీలు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## అంధుల క్రికెటర్లకు ఘన సత్కారం..

### - ప్రపంచ క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో డిప్యూటీ సిఎం పవన్ బేటీ

### - ఒక్కొక్కరికీ రూ5లక్షలు ఆర్థిక సహాయం:

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో భేటీ అయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించి, ఒక్కో మహిళా క్రికెటర్ కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళ క్రికెటర్ కు పట్టు చీర, శాలువాతోపాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమని కొనియాడారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని, మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి శ్రీదృష్టికి తీసుకువెళ్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఉన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలు తెలిపారు. ఆమె శ్రీ సత్యసాయి జిల్లా హేమావత్ పంచాయతీ తంబలహట్టి తండాకు చెందినవారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక



విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకి చెందిన క్రికెటర్ కరుణకుమారికి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని పేషీ అధికారులకు సూచించారు.

## అయ్యన్నపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### - బాధితులకు అండగా నిలిచిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మృతురాలి కుటుంబానికి పరామర్శ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



గొలుగొండ మండలంలోని అయ్యన్నపాలెం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బాధితులకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అండగా నిలిచారు. అయ్యన్నపాలెం వద్ద రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే చింతకాయల పద్మావతి స్పందించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆమె, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో పరిస్థితి విషమంగా ఉన్న రేక నారాయణమ్మను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ (రీబిబీ) కు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కేజీహెచ్ వైద్య సిబ్బందితో ఫోన్లో మాట్లాడి, బాధితురాలికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు.



అలాగే నారాయణమ్మ కుటుంబ సభ్యులతోనూ ఫోన్లో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులను పద్మావతి గారు ఓదార్చారు. మృతురాలి భౌతికకాయానికి సంబంధించిన పంచనామా ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. కష్టకాలంలో బాధితులకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగిని కుటుంబానికి చేయూత

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం కొత్త గూడెం గ్రామానికి చెందిన కంకిపాటి అరుణకుమారి గత నెలలో చింతపల్లి మండల సచివాలయ కేంద్రంలోని వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగినిగా విధులు నిర్వ హిస్తున్నారు.సికిల్‌సెల్ ఏనీమియా అనారోగ్యంతో మరణించ డంతో కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి పరామర్శించి ఆ కుటుంబానికి చింతపల్లి మండల సచివాలయ ఉద్యోగులందరూ కలిసి సహ ఉద్యోగిని కుటుంబ సభ్యులకు 34 వేల రూపాయలు ఆర్థికం సహాయంచేసి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సచివాలయ యూనియన్ అధ్యక్షుడు శోభన్ బాబు,ప్రధాన కార్యదర్శి నవ మోహన్,పవన్, మోహన్,మనోహర్,లలిత తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన డిగ్రీ విద్యార్థులు

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ అమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఏపీ స్టేట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ చాంపియన్షిప్ 2025 టీటీడీ కళ్యాణ మండపం చిత్తూరు ఆర్గనైజేషన్ బై ఆంధ్ర ప్రదేశ్ ప్రజల అసోసియేషన్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కుస్తీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించారు జి అశోక్ ఫస్ట్ బీకాం జనరల్ థర్డ్ ఇయర్ ఎం. రమణ, హిస్టరీ సుజాత ఫస్ట్ బిఎస్ పొలిటికల్ సైన్స్ కుస్తీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించారు.విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టబ్బాయి,అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా ముగిసిన జ్ఞాన సాగర్ వృత్తివిద్య కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం

**హుకుంపేట, డిసెంబరు 12,ప్రభాతవార్త**



మండలంలోని జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం శుక్రవారం మఠం పంచాయతీ గ్రామంలో ఘనంగా ముగిసింది. ఈ విష యాన్ని కళాశాల కరస్పాండెంట్ కేదార్ గౌరీ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ 8వ తేది నుండి నుండి 12వ తేది మధ్యకాలంలో విద్యార్థులుతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. శిబిరంలో భాగంగా పరిసర ప్రాంతాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు, చిత్రలేఖనం, జాతీయ బృందగాన పోటీలు నిర్వహించామని చెప్పారు. విజేతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మఠం సర్పంచ్ శాంత కుమారి మాట్లాడుతూ, విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజానికి చాలా ఉపయోగకరమని అన్నారు. వికసిత భారత్ - శ్రేష్ఠ భారత్ నినాదంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామ పెద్దలు కూడా ఈ శిబిరాన్ని తమ గ్రామంలో నిర్వహించడం ఆనందదాయకమని అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాలతి పట్నా నాయక్, పాడేరు సాయి ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవికిరణ్ పట్నాయక్, వనవాసి మహిళల ఇన్‌ఛార్జ్ అచ్చమ్మ, సుభద్రమ్మ, దూరు వీధి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులకు.. పీఇటిలకు పదోన్నతులపట్ల నోబుల్ టీచర్స్ అసోసియేషన్ హర్షం

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతి పై ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం పట్ల అల్లూరి సీతారామరాజు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోయపల్లి సింహాచలం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి పదోన్నతులు లేక ఉన్న భాషా పండితులకు, పీ ఇ టి లకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి,ఎమ్మెల్సీ లు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టి కి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారం చేయడం పట్ల జిల్లా అధ్యక్షులు బోయపల్లి సింహాచలం, ప్రధాన కార్యదర్శి మండియా కేడి పౌలు, జిల్లా ఉపాధ్యక్షులు వలసనైని కొండలరావు, అసోసియేట్ అధ్యక్షులు సంతారి నీలకంఠం రాజు, జిల్లా కార్యదర్శి కూడా ఈశ్వరరావు, సంయుక్త కార్యదర్శి లకే గంగన్న దొర హర్షం వ్యక్తం చేశారు. తెలుగు పండిట్స్ 227,హింది పండిట్స్ 91,పీ ఈ టి 99 మెత్తం 417 మంది గిరిజన శాఖలో స్కూల్ అసిస్టెంట్స్ గా పదోన్నతులు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నోబుల్ టీచర్స్ అసోసియేషన్, అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఆదివాసి గిరిజనులకు అంకితభావంతో సేవలందించడమే ట్రస్ట్ లక్ష్యం. ట్రక్స్ చైర్మన్ వికాస్

**దుంబ్రిగుడ: డిసెంబర్ 12: ప్రభాతవార్త**



ఆదివాసి గిరిజనులకు అంకితభవంతో సేవలు అందించడమే మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ వికాస్ చెప్పారు. మండలంలోని సొవ్వా పంచాయతీ మారుమూల సాగరివలస గ్రామంలో ఆ ట్రస్ట్ తొమ్మిదో వార్షికొత్సవ సందర్భంగా పీటీజీ గిరిజనులకు రగ్గులు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి 9 ఏళ్ల పాటుగా గిరిజనులకు నిరంతరం వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే సువ్వ పంచాయితీ పరిధిలోనున్న సాగరీవలస గ్రామంలో గల76గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరకులను అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొవిడ్ ఆపత్కాల కాలంలో ఆఖరి ప్రయాణ రథంతో పేద గిరిజనుల గ్రామాల చెంతే మృతదేహాలను తరలించడం జరిగిందన్నారు. గత అయిదేళ్లలో గిరి గర్భిణుల ఆరోగ్య సంరక్షణతోపాటు సుఖ ప్రసవాలకు వేదికగా ఆరోగ్య సిబ్బందితో నిలయం ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ సేవలను మరింత విస్తత పరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిది సంతోష్, సంస్థ కార్యదర్శి రంజిత్ కుమార్, సభ్యుడు సునీల్, సూపర్ ఎంపీపీ సింహాచలం, నాయకులు నర్సింగరావు, పాపారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.


## పోస్టల్ జీవిత బీమా పై అవగాహన

**పాడేరు,డిసెంబర్12, ప్రభాతవార్త**

పాడేరు ప్రాంత ప్రజలందరికీ పోస్టల్ జీవిత బీమా పై ఈనెల 18, 19, 20 తేదీల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నామని పాడేరు సబ్ డివిజన్ ఐపి వై దిలీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు ఉపతపల శాఖ కేంద్రాల పరిధిలో 76 బ్రాంచి పోస్ట్ ఆఫీస్ లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ప్రజలు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకొని వాళ్ళ కుటుంబానికి పోస్టల్ జీవిత భీమాతో భరోసా కల్పించాలని కోరారు.

## జనసేన విస్తృతస్థాయి సమావేశంలో "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాబోయే రోజుల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కె. నాగబాబు సారధ్యంలో రాష్ట్ర మంత్రి ,పార్టీ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జరిగే సభ్యత్వ నమోదు పై విశాఖలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగబాబు క్రియాశీలక వాలంటీర్లకు వీర మహిళలకు పార్టీకి సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలు తెలియజేశారని, ఎంతో ఉత్సాహాన్ని కల్పించిందని అన్నారు.

vsp - 11_vsp - 11.qxd 12/12/2025 11:57 PM Page 1






## కనకమహాలక్ష్మీ అమ్మవారికి వైభవంగా లక్ష పుష్పార్చన..

### - తొలి పూజ చేసిన ఊటకూటి రమేష్ నాయుడు దంపతులు..

**ఎలమంచిలి,డిసెంబర్ 12, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరం కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో అమ్మవారికి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. స్థానిక జనసేన నేత ఊటకూటి రమేష్ నాయుడు, సునీత దంపతులు తొలి పూజ నిర్వహించారు. ఈ లక్ష పుష్పార్చన పూజలో సుమారు 1500 మంది మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోనే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తుల అమ్మవారి దర్శనానికి క్యూలైన్లో వేచి ఉన్నారు. పూజ అనంతరం అమ్మవారి అన్న సమారాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొటారు కొండబాబు, కోటారు నరేష్, కొటారు సూర్య ప్రకాష్, తాటిపాకల నాని, చిన్ని పాల్గొన్నారు.



## ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన..

### - బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్... సిడిపిఓ ఇంద్రాదేవి..

**ఎలమంచిలి డిసెంబర్ 12 ప్రభాతవార్త**




పట్టణంలో ని గర్ల్స్ హై స్కూల్ ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు బాల్యవివాహాలు వలన జరిగే అనర్థాలను అవగాహన కల్పించేందుకు సిడిపిఓ ఇంద్రాదేవి, ఏ సి ఓ పి ఓ కుమారి ఈవో రమ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఇంద్రాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనేక ఇబ్బందులను గురిచేస్తాయని వారి జీవితాలను లను ఎంతోనష్టపోతాయని అన్నారు. ఎక్కడైనా బాల్యవాహాలు జరిగితే వెంటనే మీ స్కూలు హెడ్ మాస్టారు గాని అధికారులకు కానీ తెలపాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచే బాల్య వివాహ రహిత ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



విశాఖపట్నంలోని శుక్రవారం కాగ్ని జెంట్ , ఐటీ కంపెనీలు శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మధురవాడ హైట్ హిల్ 3 హెలిపాడ్ వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు

## రేగుపాలెం గ్రామంలో సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీపీ రాజాన శేషు..

**ఎలమంచిలి డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మండలంలోని రేగుపాలెం గ్రామంలో సచివాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ రాజాన శేషు సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని కంప్యూటర్లకు ఇంటర్నెట్ సౌకర్యం లేదని, కరెంటు పోయినప్పుడు ఇబ్బంది పడుతున్నామని సిపియూలు కూడా లేవని సిబ్బంది ఎంపీపీ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే ఇంటర్నెట్ కనెక్షన్, సిపియులను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినప్పుడు రాత్రి సమయంలో విధులు నిర్వహించేటప్పుడు విశ్రాంతి గది లేదని ఇబ్బందులు గురవుతున్నామని, ఆయుర్వేదిక్ ప్రత్యేక గది ఏర్పాటు చేయవలసిందిగా ఎంపీపీని గోరంగా దీనికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తో చర్చించి నూతన భవనాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ లవుడు లోవరాజు, అనపర్తి రాజు, లాలం సోమనాయుడు, రేగుపాలెం సర్పంచ్, రేగుపాలెం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలమంచిలి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ టిడిపి ప్రజా దర్బార్‌లో వినతిపత్రం ఇచ్చిన సాధన సమితి సభ్యులు..

**ఎలమంచిలి ,డిసెంబర్ 12, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పప్పల చలపతిరావుకు ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ వినీతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు సాధన సమితి సభ్యులతో మాట్లాడుతూ తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ, ప మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం శ్రీ భరత్, పీలా తులసీరామ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, దాడి రమేష్, వార్డు అధ్యక్షులు కరెడ్ల మల్లికార్జునరావు, గొర్లె బాబురావు, పాల్గొన్నారు.

## నేడు మెగా లోక్‌అదాలత్..

**ఎలమంచిలి,డిసెంబర్ 12, ప్రభాతవార్త**

పట్టణంలోని సబ్ కోర్ట్ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు లోక్ అదాలత్ చైర్మన్ విజయ ప్రకటనలో తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడే క్రిమినల్, సివిల్, కేసులను పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులు ఈ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేటి నుండి ఉపాధ్యాయులకు డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు..

**ఎలమంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

పట్టణంలోని క్రీడామైదానంలో డివిజ నల్ స్థాయి ఉపాధ్యా యుల క్రీడా పోటీలు పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి మార్గదర్శకంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్ తెలిపారు. శనివారం ఆదివారం జరిగే డివిజనల్ స్థాయి పోటీల్లో 12 మండలాల ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఒరిస్సా ఉపాధ్యాయులకి క్రికెట్ పోటీలు, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

**ఎలమంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మండలం రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన మడుగుల నాగు (36) తన అత్తగారింటికి ఎలమంచిలి వచ్చి తిరుగు ప్రయాణంలో రేగుపాలెం జంక్షన్ వద్ద మోటార్ సైకిల్ ను అనకాపల్లి నుండి తుని వైపు వెళ్తున్న లారీ మోటార్ సైకిల్ ను వెనుక నుండి గుద్దడం తో మోటార్ సైకిల్ నడుపుతున్న నాగు రోడ్డుపై పడి లారీ నాగు పై నుండి లారీ టైరు వెళ్లడంతో తలకు బలమైన గాయాలతో వ్యక్తి అక్కడక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు అధ్యాపకుల కృషి చేయాలి.. డి ఐ ఈ ఓ వినోద్ బాబు

**ఎలమంచిలి, డిసెంబర్ 12,ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బయాలజీ ఓరియంటేషన్ కార్యక్రమంలో డిఐఈఓ మద్దిలి వినోద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ బాబు మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత కు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు జీవశాస్త్రం పై మరింత అవగాహన కల్పించి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోటనీ, జువాలజీ సబ్జెక్టు బోధించే అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆహార అలవాట్లతోనే ఆరోగ్యం తధ్యం

**మాకవరపాలెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మనం తీసుకునే ఆహార అలవాట్లతోనే మంచి ఆరోగ్యం తధ్యమని ఆయుర్వేద మానసిక వైద్యులు డా: సుందర రాజు పెరుమాళ్( ఆరోగ్య ధాత్రి పరిశోధన సంస్థ విశాఖపట్నం) అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ సి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఆరోగ్యం మహాభాగ్యం అనే అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయుర్వేద,మానసిక నిపుణులు సుందర రాజ్ పెరుమాళ్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవితం ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆహార అలవాట్లను మార్చుకోవాలని చెపుతూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు పండ్లు కూరగాయలు అధికంగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మంచి ఆహారం తీసుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యం కోసం, వ్యాయామం ధ్యానం ఎంతో ముఖ్యమైనది అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు దయనంద జీవితములో సమతుల ఆహారం, వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన విద్య, విద్యార్థి అనుకున్న ఆస్య సాధనకు ఉపకరిస్తుందన్నారు. ధ్యానం వలన ప్రతి వ్యక్తి మానసిక స్థితి మెరుగుపడి, ఏకాగ్రత అలవాడి, అనుకున్నది సాధించేందుకు దాహత పడుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి డా.సుందర్ రాజు పెరుమాళ్ ను సాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బేసిక్ సైన్స్ అధ్యాపకులు కే.అప్పలనాయుడు యూత్ రెడ్ క్రాస్ సమన్వయకర్త రామకృష్ణ, యోగఅధ్యాపకులు ఏ బి ఎస్ త్రినాథ్,ఎం. చంద్రిక, అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు సుమారు 400 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీడియో మేకింగ్ పోటీలలో రాచపల్లి విద్యార్థి ప్రతిభ

**మాకవరపాలెం డిసెంబర్ 12 ప్రభాతవార్త**



జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏపీ గణితఫోరమ్ విద్యార్థుల్లో ప్రతిభ సాధించిన అయోసియాఆయేషా. మాకవరపాలెం మండలం రాచపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన అయోషా గణిత విభాగంలో వీడియో మేకింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచినట్టు పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. రాచపల్లి పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న అయోషా కు వీడియోకు సంబంధించి బహుమతి సాధించింది. రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 13న విజయవాడలో జరుగుతున్న ఫోరం సమావేశంలో ఎగదు బహుమతి ప్రసాద్ అందజేయడం జరుగుతుందని అందజేయడం జరుగుతుందని రాచపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య కిరణ్ తెలియజేశారు. బహుమతి గెలుపొందిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు అభినందించారు.

## షుగర్ ఫ్యాక్టరీ చెరకు క్రషింగ్ ప్రారంభించండి రైతు సంఘాలు డిమాండ్

**చోడవరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



చోడవరం షుగర్ ఫ్యాక్టరీ గానుగట ప్రారంభించారని కోరుతూ శుక్రవారం ఫ్యాక్టరీ వద్ద రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీలు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతిపత్రం సమర్పించి చోడవరంషుగర్ ఫ్యాక్టరీ లో చెరుకు క్రషింగ్ చేపట్టాలని కోరారు. చెరుకుని పాలకొండ ఫ్యాక్టరీకి తరలించకుండా చోడవరం షుగర్ ఫ్యాక్టరీ లోనే క్రషింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు నియోజకవర్గాల రైతులు చెరుకు పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీ మూతపడటం వల్ల వారి జీవన పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ప్రజా సంఘ నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ చోడవరం మాడుగుల నియోజకవర్గాల్లో పారిశ్రామికంగా వెనకబడి ఉన్నది చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఒకటి మాత్రమే ఉన్నది దాన్ని కూడా స్థానికంగా ఉన్న అధికార పార్టీ శాసనసభ్యులు నిర్లక్ష్యం వలన మూతపడే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఏడువాక సత్య రావు మాట్లాడుతూ ఇప్పటికైనా చోడవరం మాడుగుల రెండు నియోజకవర్గాల ప్రజలు రైతులు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలకు అతీతంగా మనం మన ప్రాంతాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున మనందరం ఒక తాటిపైకి వచ్చి మన షుగర్ ఫ్యాక్టరీని కాపాడుకోవాలని అన్నారు. కార్మిక సంఘం నాయకులు శరడం రామ నాయుడు మాట్లాడుతూ రానున్న కాలంలో రెండు నియోజకవర్గాల లో ఇలాంటి ఫ్యాక్టరీ వచ్చే అవకాశం లేనందున మనం మన ఫ్యాక్టరీని దక్కించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి ప్రజలు అందరూ ఏకమై మనం మన షుగర్ ఫ్యాక్టరీని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు సిరిసొల్ల గణపతి నాయుడు, సేనాపతి సత్యారావు, గొర్ల దేవుడి బాబు, కోన చంద్రరావు, పొట్నూరు అప్పలరాజు, కర్రె అప్పారావు, పరమేశ్వరరావు, అఖిలపక్ష పార్టీ రైతు సంఘం, కార్మిక సంఘం, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనివాస్

**నక్కపల్లి, ప్రభాతవార్త**





కోటవురట్ల మాకవరపాలెం రోలుగుంట మండలాల మినిస్ట్రీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల ప్రజా పరిషత్ కోటవురట్ల కార్యాలయములో నిర్వహించిన ఎన్నికల్లోఈ ఎన్నికలలో ఈ క్రింది చూపిన విధంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షులు గా పి. శ్రీనివాసు,ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, కార్యదర్శిగా టిఆర్ఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శి గా కే. యం . మోహన్ కొసాధికారిగా ఎం. నవ్య పాల్, జిల్లా కౌన్సిలర్‌గా జీవి సుధాకర్, జిల్లా కౌన్సిలర్2 గా ఎం. అరుణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను జిల్లా అధ్యక్షులు సత్తిబాబు ,ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దెందుకూరు సీతారామరాజు లు పరిరక్షణ జరిగాయి. సందర్భంగా దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి విస్తృతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మత్తుపదార్థాల దుర్వినియోగం నివారణ చర్యలపై అవగాహన

**నర్సీపట్నం,డిసెంబర్ 12,ప్రభాతవార్త**



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మండలంలోని గబ్బాడ హైస్కూల్లో శుక్రవారం మత్తుపదార్థాల దుర్వినియోగం నివారణ చర్యలు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టౌన్ సీఐ షేక్ గఫూర్ మాట్లాడతూ యువత పాడైపోవడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలు, సెల్ ఫోన్లు అని అన్నారు. వీటికి యువత వీలైనంత దూరంగా ఉండాలని, వీరు సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ పిల్లలు ప్రస్తుత సమాజంలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సమాజంలో ఏది మంచి ఏది చెడు అనేది నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సభ అనంతరం హైస్కూలు ఆవరణలో సీఐ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు కె.చక్రవర్తి, మజ్జి కొండలరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో కారు దగ్ధం

**నర్సీపట్నం,డిసెంబర్ 12,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో పార్కు చేసిన బంతు స్వామికి చెందిన కారు శుక్రవారం తెల్లవారుజామున దగ్ధమైంది. స్థానికులు గుర్తించి నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రంకు సమచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎగసిపడుతున్న మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమైన కారును పరిశీలించి స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారు దగ్ధమైన విషయమై విచారణ చేపడుతున్నామని సీఐ అన్నారు.

## టెన్త్ విద్యార్థులు ఫోన్లకు దూరంగా వుండాలి

### - నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్

**నర్సీపట్నం,డిసెంబర్ 12,ప్రభాతవార్త**



మరి కొద్ది రోజుల్లో టెన్త్ పరీక్షలు ప్రారంభంకానున్నాయని, విలువైన సమయాన్ని వఅధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ సూచించారు. శుక్రవారం నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యు బాలుర గురుకులంలో టెన్త్ విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా వుండాలన్నారు. కేవలం మార్కుల కోసం కాకుండా, తమ జీవితం, భవిష్యత్ తమ చేతుల్లో వుందనే విషయాన్ని తెలుసుకుని ఇష్టపడి చదవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్ మాట్లాడుతూ వత్తిడి లేకుండా ప్రశాంతంగా తమ స్కూల్ విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాసేందుకు సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. కొన్ని సబ్జక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. అనంతరం పదో తరగతి విద్యార్థులందరికీ సీఐ షేక్ గఫూర్, ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్ నక్కపల్లి హెటెరో కంపెనీ సమకూర్చిన స్టడీ మెటీరియల్ను అందజేశారు. గత మూడేళ్ల నుంచి టెన్త్ విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ ప్రతినిధి దవరసింగి రాంబాబు స్టడీ మెటీరియల్స్ ఇస్తున్నారని అభినందించారు. విలువైన స్టడీ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సీఐ గఫూర్ ఆకాక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరాజ్,గురుకులం టీచర్లు సీఐ గఫూర్ను సత్కరించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు కుమార్,తోట రాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాలలో ఎన్టీఆర్ కాలం సువర్ణ అధ్యయనం మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**



రాష్ట్ర రాజకీయాలలో ఎన్‌టీఆర్ కాలం సువర్ణ అధ్యాయమని మాజీ ఎంపీ, ఎలమంచిలి మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో దివంగత గ్రామ నాయకుడు మలిజెడ్డి అప్పలకొండ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు విరాళంగా అందించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని చలపతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం ఉన్న రోజుల్లో పేదలకు న్యాయం జరగని పరిస్థితుల్లో అట్టడుగు వర్గాల అభ్యున్నతికై తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహానేత ఎన్టీ రామారావు అని ఆయన తెలిపారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అనే లక్ష్యంతో ప్రజలకు సేవలు అందించిన ఏకైక నేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తరువాత ఏర్పడిన అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్టీఆర్ సిద్ధాంతాలనే అనుసరించాయని, వాటి ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పడమట సతీష్, పడమట మంగరాజు, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పిఏసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, తుంపాల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, నల్లపురాజు వెంకటరాజు, సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, రావి రమణబాబు, బోయిన రామ అవతారం, వజ్రపు శంకరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆరోగ్య సేవలు అందాలి

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**



యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా ఎస్. రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలమంచిలి కోర్ట్ పానెల్ అడ్వకేట్ టి. నూకరాజు మాట్లాడుతూ. ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో మీనా కుమారి మాట్లాడుతూ. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మంగమ్మ, చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎలమంచిలి పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు



సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వేతనాల పెంపు, ఇతర సమస్యలు పరిష్కారానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మన్యం కలెక్టరేట్ వద్ద చేపట్టే మాస్ ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు కూశిమి జంక్షన్ వద్ద అడ్డుకున్నారు. సీతంపేట మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు బస్సుల్లో వాహనాల్లో వెళ్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు వీరిని వెళ్ళనివ్వకుండా అడ్డుకోవడంతో కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. తమ హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ఎన్నికల ముందు అంగన్వాడీ సమ్మె శిబిరాల దగ్గరికి మద్దతుగా వచ్చి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చారని, నేటికీ వేతనాలు పెంపు, ఇతర సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి నాయకులు ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడారని ఇప్పుడు నిరసన కార్యక్రమానికి హాజరు కాకుండా హౌస్ అరెస్టులు చేయడాన్ని ఏమంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మండిపడ్డారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



కంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మకరాంపురం పంచాయతీ, సానిలపుట్టుగ గ్రామంలో మద్దెల లక్ష్మణరావు గుండెపోటుతో, నర్తు జగ్గారావు కిడ్నీ వ్యాధితో మరణించారని తెలుసుకుని ఇరు కుటుంబ సభ్యులకు కంచిలి జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి కృష్ణారావు లోలక్ష్మి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయ, స్థానిక ఎంపీటీసీ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుమ్మడి రామదాసు, ఎస్ఆర్సిపురం సర్పంచ్ డొక్కరి బలరాం, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలికి అంబేద్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సహాయం



కవిటి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కవిటి మండలం, డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన విజ్ఞానవంతులైన యువత గ్రామంలో ఉన్నవాళ్లు, ఉద్యోగాల రీత్యా ఇతర ప్రాంతాలలో ఉన్నవాళ్లు తమ వంతు సామాజిక బాధ్యతగా విద్య, వైద్య, ఆరోగ్యం సమస్యలతో ఇబ్బందులకు గురౌతున్న వాళ్లను, పేదలను ఆదుకోవడానికి 'అంబేద్కర్ హెల్పింగ్ హాండ్స్' సంఘాన్ని ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాలుగా అనేక మంది వ్యక్తులకు సహాయం చేస్తూ, ముందుకు సాగుతున్న ఈ సంఘం ద్వారా శుక్రవారం డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బడియా కృష్ణారావు భార్య నాగమణి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కారణంగా ఈమెకు వైద్య ఖర్చుల నిమిత్తం కొంత నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పందిరి లోకేష్, పందిరి హిమావతి, పందిరి రోజారాణి, తెంబ రామ్మూర్తి, బడియ ధనుంజయ, పీసా గోపాల్, పి.కేశవారావు, బి.కర్ణారావు, బి.దుర్యోధనరావు, కే.మోహన్‌రావు, బి.రామారావు, బి.హరికృష్ణ, బి.పవన్, టి.చరణ్, టి.జగన్నాయుకులు, పాల్గొన్నారు.

## పట్టణ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక



ఇచ్ఛాపురం, డిసెంబరు 12 ప్రభాతవార

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మెప్మా విభాగంలో చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి మరియు మున్సిపల్ కమీషనర్ రమేష్ ఆధ్వర్యంలో స్వేచ్ఛావతి దేవి మాత పట్టణ సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘంలో ఉన్న31 స్లమ్ లెవెల్ ఫెడరేషన్‌లతో పాటు స్వేచ్ఛావతి దేవి మాత పట్టణ సమైక్య యొక్క పదాధికారులను ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన పదాధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలు కె.సుధారాణి, ఉపాధ్యక్షురాలుగా వి.శ్రీదేవి, కార్యదర్శిగా ఢిల్లేశ్వరి బిసాయి, సహాయ కార్యదర్శిగా కె.మమత, కోశాధికారిగా చెవూరు గాయత్రిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి మరియు ఇతర నాయకులు కమిషనర్ చేతుల మీదుగా మెప్మా యొక్క అవనీ పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, తెలుగుదేశం టౌన్ సెక్రటరీ కోటి, వార్డు కౌన్సిలర్లు లీలరాణి, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ బోర భాస్కరరావు, రామారావు, సంతోష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విమర్శించారు. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతే దేశానికి వెన్నెముక అని నమ్మి రైతు సంక్షేమానికి పాటుపడ్డారని, ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా అదే బాటలో పాలన సాగించారని ఆమె గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు పడుతున్న కష్టాలకు అంతులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి రైతులకు ఎరువులు అందించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దళారుల చేతుల్లో ఎరువులు పెట్టి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని, దీంతో రైతులు అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆమె మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం సక్రమంగా ఏర్పాటు చేయలేని అసమర్ధ పాలన కూటమి ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. కొనుగోలు ప్రక్రియను పూర్తిగా మధ్యవర్తులు, దళారుల చేతుల్లో పెట్టడం వలన రైతుకు తీవ్రమైన నష్టం కలుగుతోందని, దళారుల దోపిడీతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. టీడీపీ పాలనలో రైతులు పంట పండించుకోవాలన్నా, అమ్ముకోవాలన్నా దళారుల వ్యవస్థ కారణంగా కడుపు కోత మాత్రమే మిగిలిందని, రైతులకు కనీస మద్దతు లేకుండా పోయిందన్నారు. జిల్లాలో మంత్రి అచ్చెన్నాయుడు పేరుకు మాత్రమే మంత్రిగా ఉన్నారని, ఆయన హంగు ఆర్భాటాలకు తప్ప రైతాంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. జిల్లా రైతుల సమస్యలను మంత్రి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, తక్షణమే ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## కొత్తమ్మతల్లి నిత్య అన్నదానంకు రూ.20వేలు వితరణ



కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానం కు మండలం కన్నేవలస గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు రావాడ రామ్మూర్తి రూ.20వేలును వితరణగా శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం అమ్మవారి సన్నిధిలో పోటోతో పాటు ప్రసాదం ఈవో అందజేశారు.

## సంతబొమ్మాళిలో ఆత్మనిర్బర భారత్..స్వదేశీ వస్తువులనే వాడుదాం



సంతబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఆత్మనిర్బర భారత్ (స్వయం సమృద్ధి) అభియాన్‌లో భాగంగా సంతబొమ్మాళి మండలం బీజేపీ అధ్యక్షులు దేపల్లి కామయ్య ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులు వాడదాం అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల బీజేపీ నాయకులతో కలిసి 'ప్రతి ఇంటింటా స్వదేశీ' నినాదంతో ఇంటింటికి మలగాం పంచాయతీ గ్రామంలో ఉన్న గ్రామస్తులతో కలిసి స్వదేశీ లోగో స్టిక్కర్లు అంటించి, స్వదేశీ వస్తువులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేసే విధానాన్ని అలవర్చుకుని, వినియోగించాలని గ్రామస్తులకు వివరించారు. చారిత్రక స్వదేశీ శక్తిని నేటి స్వయం సమృద్ధిభారత్‌గా మారుద్దాం! మనమంతా కలిసికట్టుగా స్వావలంబనతో కూడిన దేశాన్ని నిర్మిద్దాం! ఈ కార్యక్రమంలో మండల యువత నాయకుడు దేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దేపల్లి పాపారావు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొని ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల్ని వినియోగించాలని సూచించారు.


## నేడు నవోదయ ప్రవేశ పరీక్ష



వీరఘట్టం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లో ఈ నెల 13వ తేదీ ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు ఆరో తరగతిలో చేరేందుకు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వీరఘట్టంలోని 2 కేంద్రాల్లో జరగబోయే ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 285 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు ఉదయం 10 గంటలకు హాల్ టికెట్, ఆధార్ కార్డ్ మరియు బ్లాక్ ఇంక్ బాల్ పెన్‌తో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## పేదల వైద్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

పేదల వైద్యం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలో కొండములగాం సి హెచ్ సి హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సరే యూనిట్, బ్లడ్ కలెక్టింగ్ యూనిట్‌లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జే ఆర్ పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, కూటమి నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, మండపాక కనకరావు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండీక్రాఫ్ట్స్ పోస్టర్లను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో



సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 8నుంచి 14వ తేదీ వరకు జరుగుతున్న హ్యాండీక్రాఫ్ట్స్ వీక్ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లను ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. పీవో మాట్లాడుతూ హ్యాండీక్రాఫ్ట్స్ ను సీతంపేట ఏజెన్సీలో గిరిజనులకు అవగాహన కల్పించే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఐటిడిఏ ఏపీవో ఎస్.వి.గణేష్, డిప్యూటీ డీఈవో గున్ను రామ్మోహన్‌రావు, ఈఈ రమాదేవి, డిపిఎం రమణ, సీతంపేట ఎంపీడీవో బీబీ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్విజ్ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కొళిగాం జిల్లా పరిషత్ స్కూల్‌లో గణిత దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జతిన్ (9వ తరగతి), చరణ్ (9వ తరగతి), వైష్ణవి బెహరా (8వ తరగతి), లిఖిల్ (7వ తరగతి), మనీష్ (6వ తరగతి) బహుమతులు గెలుపొందారు. విద్యార్థులు ఇంతటి విజయం సాధించినందుకు హెచ్ఎం సూర్యారావు, మ్యాథ్స్ డిపార్ట్‌మెంట్ ఎస్.అభిరామ్, ఎన్.రాంప్రసాద్, జి.పూర్ణిమ, జి.దీపక్ కుమార్, డి.పాపారావు, టి.విక్రమ్, విద్యార్థులు సంతోషిస్తున్నారు.ఎస్ఎంసి కోఆప్షన్ మెంబర్ ఆశి గౌరీశంకరరెడ్డి అభినందనలు తెలిపారు.

## స్నేహంతో సమస్యను పరిష్కరించుకుందాం



### -సదా మీ సేవ అధ్యక్షుడు రేగేటి షణ్ముఖరావు

పాతపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని జూబ్లీ రోడ్‌లో నిలిచిన నీటి సమస్యపై స్థానికుల కోరిక మేరకు శుభోదయం మిత్ర బృందంతో కలిసి సదా మీ సేవ అధ్యక్షుడు రేగేటి షణ్ముఖరావు శుక్రవారం సందర్శించారు. రోడ్డుపై నిలిచిన నీటి సమస్య కారణంగా ఎదురుగానే ఉన్న నవజీవన్ అనాధాశ్రమం విద్యార్థులు మురికి నీటి సమస్య కారణంగా తమకు జరుగుతున్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించారు. గతంలో ఎన్నోసార్లు పంచాయతీ కార్యాలయంకు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదు అంటూ అక్కడున్న ప్రజానీకం తెలియజేశారు. అనంతరం సదా మీసేవ అధ్యక్షుడు రేగేటి షణ్ముఖరావు మాట్లాడుతూ పాతపట్నంలోని పలు ప్రధాన వీధులను కలుపుతూ నిత్యం రద్దీగా ఉన్న జూబ్లీ రోడ్ మార్గమధ్యంలో మురికి నీరు నిలిచిపోయి ఒకవైపు ప్రజానీకానికి ఇబ్బంది పరుస్తుంటే మరొకవైపు ఆశ్రమంలో నివాసం ఉంటున్న చిన్నారులకు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని, ఇక్కడ ఉన్న ఈ సమస్య కేవలం పంచాయితీ నిర్లక్ష్యమేనని షణ్ముఖరావు అన్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలపై దృష్టి సాగించి తక్షణమే పరిష్కరించాలని, ఈ సమస్యపై స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు కూడా స్పందించాలని ఆయన కోరారు.

## సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి : జే ఆర్ పురం సీఐ అవతారం



రణస్థలం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

సమాజాన్ని గంజాయి, మాదకద్రవ్యాల ముప్పు నుంచి పూర్తిగా విముక్తి కల్పించడానికి ఈ నెల 15న ఉదయం 10 గంటలకు మండల కేంద్రం జేఆర్ పురం రామతీర్థాల జంక్షన్ నుంచి చేపడుతున్న 'అభ్యుదయం సైకిల్ యాత్ర'ను విజయవంతం చేయాలని జే ఆర్ పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం కోరారు. యువత భవిష్యత్ కోసం, శక్తివంతమైన సమాజం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలి : ఎమ్మెల్యే 'కూన'



ఆముదాలవలస, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందటమే ప్రభుత్వ యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బి ఎల్ సి కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో సంక్షేమ పథకాలను దూరం చేసిందని అన్నారు. జగనన్న లేఔట్లు పేరుతో వైకాపా నాయకులు దోచుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతి పేదవాడికి కనీస అవసరాలు అయినా సంక్షేమ పథకాలన్నీ టిడిపి అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని, ఆ పథకాలను ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతో పలు ఐటి కంపెనీలు విశాఖకు రానున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రలో ఉన్న నిరుద్యోగులకు పలు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి వార్డుకు పైపులైన్ ద్వారా త్రాగునీరు అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో అర్హులందరికీ పెన్షన్‌తో పాటు, ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం 296 మంది లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేశారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, రాష్ట్రకాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, బోర గోవిందరావు, బోయిన సునీత, మొదలవలస రమేష్, సిమ్మ మాధవి, చాపల విజయలక్ష్మి బాయ్, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యోగేష్‌ను అభినందిస్తున్న హెచ్ఎం వీరభద్రరావు



కవిటి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం నియోజకవర్గం గ్రిక్స్ పోటీలలో విద్యార్థులు పాల్గొని షాట్ పుట్ విభాగంలో ఎస్.యోగేశ్వరరావు ద్వితీయ స్థానం సంపాదించాడు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో హెచ్ఎం వీరభద్రరావు మెమెంటోతో యోగేశ్వరరావును అభినందించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల గెలుపొందడంతో పాటు సర్టిఫికెట్స్ ప్రస్తుతం విద్య ఉద్యోగాలలో రెండు శాతం స్పోర్ట్స్ కోటా కింద తీసుకోవడం జరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం బాబురావు మాట్లాడుతూ క్రీడలు అనేవి సరదా కాకుండా ప్రొఫెషనల్‌గా రాణించాలని విద్యార్థులు చెబుతూ, ఈ మధ్యకాలంలో మన రాష్ట్ర దేశ నలుమూలల నుండి ఎంతోమంది క్రీడాకారులు దేశానికి మంచి పేరు తెస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులందరూ క్రీడలపై మెలకువలు తెలుసుకొని ముందుకు సాగాలని కోరారు. శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగుదాం



### -సమస్యల పరిష్కారానికి నడుం కడదాం

ఆమదాలవలస, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

సమకాలీన సమాజంలో జర్నలిస్టులు ఒక వర్గంగా ప్రత్యేక ముద్రపడి సమిధులు అవుతున్నారని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయ పడ్డారు. ఆమదాలవలస ప్రింట్ మీడియా జర్నలిస్ట్ సమావేశం ఆమదాలవలస హై స్కూల్ మైదానం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాపక్షమే అని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, పాత్రికేయులపై కొంతమంది తప్పుడు ప్రచారాన్ని చేపడుతున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలను వారు ఖండించారు. నేడు జర్నలిస్టు కొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. వార్తలను సకాలంలో పాఠకులకు చేరవేయడంలో జర్నలిస్టులు పాత్ర మరింత పెరిగిందన్నారు. సమాజంలో ఉన్న సమస్యలు వెలికి తీసే వారందరూ జర్నలిస్టులే అని అభిప్రాయపడ్డారు. ఎన్ని సంవత్సరాలు గడిచిన పాత్రికేయల జీవన విధానంలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులంతా ఐక్యతగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నడుం కడదాం అన్నారు. పాత్రికేయలంటే కొంతమందిలో చులకన భావన ఏర్పడిందని ఇటువంటి భావన తొలగిపోయే విధంగా మీడియా ప్రతినిధులు అందరూ ముందుకు సాగుదామన్నారు. పాత్రికేయుల ఆధ్వర్యంలో ఈనెల 21న ఆదివారం సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గం ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు జి.ప్రసాదరావు, కె.వి రమణ, శంకర్, టి.అప్పలనాయుడు, వై.శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, జి.రమణారావు, అన్నెపు రమేష్ అన్నెపు మోహనరావు, ఎల్.దుర్గారావు పి.వాసుదేవరావు ఢిల్లీ, జగ్గునాయుడు, మురళి సనపల చంద్ర, పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలకు ఏర్పాట్లు

సరుబుజ్జిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:




మండలంలో గల వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించి శనివారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ బి.బేతన స్వామి తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థి హాల్ టికెట్‌తో పాటు ఆధార్, రెసిడెన్షియల్, జనన ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకటి తీసుకొని గంట ముందుగా నీలి రంగు లేదా నలుపు రంగు బాల్ పెన్‌తో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. పరీక్షకు 7936 మంది దరఖాస్తు చేసుకున్నారని 35 కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు సంబంధించి 35 మంది సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, బ్లాక్ లెవెల్ అబ్జర్వర్లను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు వైద్య సదుపాయాలతో పాటు ఎలాంటి అశాంతి భద్రతలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

# శ్రీకాకుళం వార్త



## ధాన్యం కొనుగోళ్లలో రైతుల ఇబ్బందులకు తక్షణ చర్యలు చేపట్టాలి

### - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



కొత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితి నేడు ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, అన్యాయాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అన్నదాతలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ రైతులతో కలిసి కొత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అకాల వర్షాలు, ఇతర సహజ కారణాల వల్ల రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి,మిల్లర్లు రైతుల నుండి అధిక వసూళ్లు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఈ దోపిడీని ఆపడంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, కనీస మద్దతు ధరకు అన్ని రకాల ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు తక్షణం జోక్యం చేసుకోవాలని సిర్ల ప్రసాద్ కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మన్మధరావు, సింహాచలం, సోమేష్, శివ, చిరంజీవి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు గిరిజన సమస్యలపై జనసేన నాయకులు వినతి



మెళియాపుట్టి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే లెటర్ పాడ్‌తో గిరిజన సేన నాయకులు లక్ష్మీపురం కిరణ్‌కుమార్ మండలంలో గల పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. అందులో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన డి.ఆర్ డిపో భవనాలు, రైతుకు ఉపయోగపడే చెక్ డ్యామ్‌లు, తాగు నీటి సమస్యలు మొదలగునవి ప్రజా ధర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే ప్రతి సమస్యకు స్పందించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే ఆ హోదాలో ఉన్న అధికారాలకు ఫిల్డ్‌కి వెళ్లి అంచనా వేసి పనులు ప్రారంభించాలని చెప్పారు. చాలా చక్కగా ప్రతి సమస్య క్షుణ్ణంగా విని పరిష్కారం అందే దిశగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సవర రాజు, సింహాద్రి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే సహించేది లేదు : ఎమ్మెల్యే రవికుమార్



బూర్జ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించకపోతే సహించబోనని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం బూర్జ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కర్నేన దీప నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగులు బాధ్యతలు లేకుండా వ్యవహరిస్తున్నారని, దీనివలన సమయపాలన పాటించడం లేదని అన్నారు. వీఆర్వోలు సచివాలయాల్లో ఉండకుండా తమ సొంత పనులపై తిరగడం సరికాదన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది కూడా ఆలసత్వం వహిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. దీని వల్ల ప్రజలకు అనుకున్న సేవలు అందడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సిబ్బంది తమ పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తృతంగా అందించవలసిన అవసరం ఉందన్నారు. వైద్య సిబ్బంది వైద్యాధికారులు తప్పకుండా గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలను అందజేయాలని సూచించారు. తోటవాడ గ్రామంలో హోమియో వైద్యం అందడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చారని హోమియో వైద్యులు రాకపోవడానికి కారణం ఏమిటో ఆరా తీయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కూడా బాల్యవివాహాలు జరుగుతున్నాయని అన్నారు. దీనిపై ఐసిడిఎస్ సిబ్బంది అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాల వలన జరిగే అనగాలను వివరించి బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ కర్నేన దీప, జడ్పిటిసి బెజ్జిపురం రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనపు రామకృష్ణ నాయుడు, పిల్ల కన్నం నాయుడు వైస్ ఎంపీపీ సూర్యరావు, ఎంపీడీవో తిరుపతిరావు, తహసిల్దార్ పద్మావతితో పాటు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్



జలుమూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జెడ్పీహెచ్ఎస్ యలమంచిలి పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు ఉపాధ్యాయులు రాము మాస్టారు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు పేర్కొన్నారు. పాఠశాలలోని చదువుతున్న 29 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్‌ను అందజేశారు. అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ డైరెక్టర్ జుత్తు సింహాచలం ముందుగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. వీరికి పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు తెలిపారు.

## దాతలు విరాళంతో శరవేగంగా అభివృద్ధి పనులు



పాతపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్నం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ ఆవరణలో భక్తులు నడిచేందుకు వీలుగా చుట్టూ దాతలు అందించిన విరాళంతో సీసీ రోడ్ పనులు ఆలయ కమిటీ చైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా ప్రహరీ గోడలపైన పలు దేవతా మూర్తుల చిత్రాలను ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా కళాకారులచే చిత్రీకరించారు. భక్తులు అందరూ ఆలయ అభివృద్ధి పనులకు సహకరించి అమ్మవారి సేవలో పాలుపంచుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఈవో వాసుదేవరావు, సిబ్బంది సుధాకర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, మహేంద్ర విద్యాసంస్థల చైర్మన్ శాసనపురి మధుబాబు, ఆర్ చలపతి, దాసరి గోపి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గున్నారు.

## అథ్లెటిక్స్‌లో కేకే రాజపురం విద్యార్థులు సత్తా



బూర్జ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఆముదాలవలస హై స్కూల్లో జరిగిన నియోజకవర్గస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బూర్జ మండలం కె కె రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ పరుగు పందాలు, కోకో, తదితర ఆటల పోటీల్లో 17 విభాగాలలో ప్రథమ స్థానంలోనూ, 18 విభాగాల్లో ద్వితీయ స్థానంలోనూ, 17 విభాగాల్లో తృతీయ స్థానంలోనూ మొత్తం 52 స్థానాలలో విజేతలుగా నిలిచారు. బాలుర జూనియర్ అథ్లెటిక్స్‌లో ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన అటల పోటీలలో తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, పాఠశాల హెచ్ఎం వై.మాలతి, గ్రామ సర్పంచ్ కొరికాన సీతారామరాజు, ఎస్ఎంసి చైర్మన్ ఆర్.జనార్ధన్ రావు, పిడి సునీత, పిఈటి ఈ అప్పన్న, మేరీ ప్రసాద్‌లు అభినందించారు.

## ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

### -మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు



పాతపట్నం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ఇకనుంచి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందుతాయని మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొరసవాడ, బూరగాం, పాతపట్నం 1,2,3 సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బందితో పాటు ఆయన పాల్గొని వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన వారు వాట్సాప్ యాప్‌లో 9552300009 నెంబర్ కు హాయ్ అని మెసేజ్ చేస్తే సుమారు 300లకు పైగా ప్రభుత్వం అందించే సర్వీసుల జాబితా చూపిస్తుందన్నారు. ఇందులో ప్రజలకు అవసరమైన వాటిని ఎంపిక చేసుకొని సబ్మిట్ చేస్తే ఇంటి వద్దనే సర్వీసులు పొందవచ్చన్నారు. రైతులకు 1బిలు, ఇతర రైతాంగ సర్వీసులు, హౌస్ టాక్స్‌లు, కరెంట్ బిల్లులు, పౌర సేవలు, టిటిడి సర్వీసులు, జననమరణ ధృవీకరణ పత్రాలు, రెవెన్యూ మరియు పంచాయితీ సర్వీసులు ఇలాంటివి చాలా సర్వీసులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు. ప్రజలందరూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివితేనే గొప్ప ఫలితాలు వస్తాయి..



కురుపాం,డిసెంబర్12,ప్రభాతవార్త

విద్యార్థులు ఆత్మ విశ్వాసం తో చదివినప్పుడే గొప్ప ఫలితాలు సాధిస్తారని కురుపాం తహసీల్దార్, జెడ్పి హై స్కూల్ కురుపాం నోడల్ ఆఫీసర్ కె.జయ అన్నారు. శుక్రవారం కురుపాం హైస్కూల్ పరిశీలించిన తహసీల్దార్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ నూరు శాతం ఫలితాలుతో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమం, మధ్యాహ్న భోజనం ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శంకర్రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ సమస్య పరిష్కరించాల్సిందే..ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి..

శృంగవరపుకోట, డిసెంబర్12,ప్రభాతవార్త



ప్రజల నుంచి వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారించాల్సిందేనని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.శుక్రవారం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొన్నారు. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీలోని చెరువులు, బందలు, గెడ్డలు,రస్తాలు ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ఎకరాలు ఆక్రమించారని వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పలు ఆర్జీలను పలువురు ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన అన్ని సమస్యలను ప్రతీ ఒక్కటికి పరిష్కారం చేయాలని అది మన బాధ్యతని ఆమె అధికారులకు ఆదేశించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,తహశీల్దార్ శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్లకు అభినందన సభ



బలిజిపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించినటు వంటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు విభాగాలు శుక్రవారం ముగిసినందుకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ టి.మాధవి మాట్లాడుతూ ఈఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో పనిచేసిన విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు కనబరిచి మంచి రిజల్ట్స్ మా కళాశాలకు తీసుకురావాలని పిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు ఆకాంక్షించారు గ్రామంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో పనిచేయాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు ప్రోగ్రామింగ్ ఆఫీసర్ బి మురళీధర్ టిపి వాసు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంతో విజయం ఈ కార్యక్రమం ఎంత విజయవంతమైనదని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక బృందం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సీతమ్మ నాయుడు గోపికృష్ణ రామారావు మోహన్రావు వాసు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళికి నోటరీగా కొనసాగింపు

కురుపాం,డిసెంబర్12 ప్రభాతవార్త



కురుపాం ప్రాంతంలో గత 15 సంవత్సరాలగా నోటరీ సేవలంది స్తున్న సీనియర్ న్యాయవాది బరాటం చంద్రమౌళీశ్వర రావుకు మరో ఐదు సంవత్సరాలు నోటరీగా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తరవులు జారీ చేసింది. ఈ మేరకు 2030 వరకు అమలు అయ్యేటట్లు సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ సిఓపిను ప్రభుత్వం జారీ చేసిందని లాయర్ చంద్రమౌనేశ్వరరావు తెలిపారు. దీంతో కురుపాం ప్రాంతీయులకు మెరుగైన నోటరీ సేవలు అందుతున్నాయి.

## సరిహద్దులలో ఎక్సైజ్ పోలీసులు దాడి



కురుపాం, డిసెంబర్12, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై ఒడిస్సా ఎక్సైజ్ పోలీసులతో సంయుక్త దాడులు నిర్వ హించినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కురుపాం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ బి.శ్రీనాథుడు ఆదేశాలు మేరకు ఏఇఎస్ సంతోష్, ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలైన సందు బడి, తంబలబై, రేగలపాడు గ్రామాలలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించగా నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 8,900 లీటర్ల పులిసిన బెల్లపు ఊట, రవాణాకు సిద్ధంగా ఉంచిన 70 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శేఖర్‌బాబు, బోర్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ వెంకటరాజు, రాజాం, చీపురుపల్లి, పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ ఐ రాజేశ్వరి, కురుపాం ఎస్ఐ.రాజశేఖర్ పాల్గొన్నారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాటు సారాపై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామనిన్నారు. ఈ క్రమంలో ప్రజలు నాటు సారా తయారీ - రవాణా- అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్‌కు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సమ న్యాయం లేదు... సమన్వయం అస్సలు లేదు..

### సమయ పాలన అంతకంటే లేదు..!! : చిన్న శ్రీను ఆక్షేపణ

విజయనగరం, డిసెంబర్ 12 (ప్రభాతవార్త ప్రతినిధి):



కూటమి ప్రభుత్వ పాలనది ఓ ఫెయిల్యూర్ స్టోరీ అని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆక్షేపించారు. పాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరుని దుయ్యబట్టారు. వైద్యం అనేది ప్రజల ప్రాథమిక హక్కు అని, దీన్నే కూటమి ప్రభుత్వం కాల రాస్తోందని ఆరోపించారు. కూటమి చెబుతున్న వన్నీ అవస్తవాలేనని, అందులో ఈ పిపిపి ఒకటని అన్నారు. పిపిపి అంటేనే ప్రైవేట్ పరమని చెబుతూ ఇండిగో ఉదంతాన్ని చిన్న శ్రీను ఈ సందర్భంగా ఉదహరించారు. ఇంత కంటే సాక్ష్యం ఏం కావాలని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చెయ్యాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ఉద్యమం చేపట్టిందన్నారు. దీనికి ప్రజల నుంచి, ఇతర రాజకీయ పార్టీల నుంచి కూడా అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. అన్ని మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల నుంచి వచ్చిన సంతకాల ప్రతులను పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు త్వరలో రాష్ట్ర గవర్నర్ కు అందచేస్తామన్నారు. ఇదే క్రమంలో ఈనెల 15వ తేదీన జిల్లా కేంద్రంలో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని చిన్న శ్రీను చెప్పారు. పలువురు వైసీపీ నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కమిషనర్ ఇతర సిబ్బంది అవినీతిపై ధర్నా

బొబ్బిలి డిసెంబరు 12 ప్రభాతవార్త



బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ సిబ్బంది అవకతవకులకు పాల్పడు తున్నారని అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మున్సిపాలిటీలో ఏడవ వార్డు చాకలి వీధిలో ఒక లక్ష ఇరవై వేలు రూపాయలతో బోరు వేసినట్లు చూపిస్తూ అక్రమాలకు దారి తీశారు కాలువలు కూడికలు తీయకుండా ఎనిమిది లక్షలు డ్రా చేసుకున్నారని అన్నారు కమిషనర్ సొంత కారుకు మున్సిపల్ డ్రైవర్ను ఉపయోగించు కుంటున్నారని అన్నారు అనేక అవినీతి కార్యక్రమాలు చేస్తున్నారని వారు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. సిపిఐ కార్యదర్శి కోట అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజానికి యువత కృషి చేయాలి



గరివిడి డిసెంబర్,12 ప్రభాత వార్త

మాధకద్రవ్యాల రహిత సమాజానికి యువత కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. డ్రగ్స్ తో సమాజం లో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు పాతిక మంది పోలీసులు చేపట్టిన సైకిల్ యాత్ర గరివిడి చేరుకున్న సందర్భంగా శ్రీరాం నగర్ ఎస్ డి ఎన్ స్వయం ప్రతిపత్తి కళాశాలలో మాధకద్రవ్యాల వ్యతిరేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎస్పి దామోదర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. గంజాయిని అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు. చీపురుపల్లి డిఎస్పీ సూరాద రాఘవులు, సి.ఐ శంకరరావు, గరివిడి ఎస్.ఐ బి.లోకేశ్వరరావు, చీపురుపల్లి, గుర్ల, బుధరాయవలస ఎస్.ఐలు, కళాశాల ప్రిన్సిపాల్, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్లా వెంకట గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయన నేత్రాలు సజీవం..

చీపురుపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణానికి చెందిన కర్రోతు అప్పారావు (73,) అనే రిటైర్డ్ ఉద్యోగి శుక్రవారం నాడు గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించడంతో చీపురుపల్లి రెడ్ క్రాస్ డివిజన్ చైర్మన్ బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో కార్నియాలను సేకరించారు. విజయనగరం డిస్ట్రిక్ట్ రెడ్ క్రాస్ బ్రాంచ్ నుంచి హైటెక్నీషియన్ రమణను రప్పించి నేత్రదానం చేయించి ఎల్వి ప్రసాద్ హాస్పిటల్కు పంపించడం జరిగినది. మృతుడు అప్పారావు కుటుంబ సభ్యులు, మాజీ జెడ్పిటిసి వరహాల నాయుడు, గవిడి సురేష్, కరోతు రమణ గ్రామ పెద్దలు, అధ్యక్షులు బివి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## చందులూరు మాజీ సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని చందులూరు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి దేముడమ్మ (85) శుక్రవారం ఉదయం అకాల మరణం చెందారు. ఈమె టీడీపీ పార్టీ మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి తల్లి ఈమె రెండు సార్లు మొత్తం 10 ఏళ్ళు గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక అయ్యి చందులూరు గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామస్థుల అభిమానం చొరగొన్నారు అనారోగ్యంతో కొన్ని నెలలుగా మంచం పట్టిన దేముడమ్మ శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు ఈమె మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పలువురు టీడీపీ నాయకులు ఆమె భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు.

## ఏపీ ఎన్జీవో బొబ్బిలి శాఖ ఏకగ్రీవం ఎన్నిక



బొబ్బిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఏపీ ఎన్జీవో అధికారుల సంఘం బొబ్బిలి శాఖ బి.బలరాం నాయుడు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఎన్జీ హోమ్‌లో నిర్వహించిన ఎన్ నాగేశ్వరరావు బి పద్మలత అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. అసోసియేటెడ్ ప్రెసిడెంట్గా కె రామారావు ఎన్నికయ్యారు పి పార్థసారథి రావు. పివి రాజు పీవీ రాజు పి శంకర్రావు ఎన్నికయ్యారు కార్యదర్శిగా చుక్క శ్రీనివాసరావు శ్రీ విక్రమ ధర్మ తేజ ఏ రాజేష్ ఎం భానుమూర్తి బి ప్రసాద్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీహరి మహిళా కే రమణమ్మ కే సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికల పరిశీలకులుగా ఏ ప్రవీణ్ కుమార్ వ్యవహరించారు అనంతరం ఉద్యోగులతో రాలి నిర్వహించి ఈ కార్యక్రమానికి ఆ రామ్మూర్తి నాయుడు తొక్క మొహం దాన నాయుడు టి శ్రీధర్ బాబు ఏ సురేష్ కిషోర్ కేవీ శ్రీనివాసరావు విద్యాసాగర్ డివి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం స్మశానానికి మౌలిక సదుపాయాలు కల్పించండి

నెల్లిమర్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని రామతీర్థం గ్రామంలోని స్మశాన వాటికకు కనీస వసతులు కల్పించాలని ఆ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీదేవికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గతం లో కేటాయించిన నిధులతో షెడ్డు, కొద్ది భాగము ప్రహరి గోడ నిర్మిం చారని, స్మశానవాటిక లోపలికి శవమును తీసుకుని వెళ్ళుటకు సరైన రహదారి లేదని వారు వివరించారు. శవ దహన సంస్కారములకు కనీస సౌకర్యములు లేక చాలా ఇబ్బందులు పడుతుతున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ కంచరపు రాముతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## సచివాలయ కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి టి.విమలారాణి



దత్తిరాజేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని కే.కృష్టాపురం గ్రామ సచివాలయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి టి.విమలారాణి శుక్రవారం సందర్శించారు. కేంద్రంలో పనిచేసిన సిబ్బంది హాజరు రికార్డు స్పందన శానిటేషన్ రికార్డులను పరిశీలించారు సిబ్బంది సమయపాలన పాటించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ప్రజా వినతలును ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణరావు కార్యదర్శి పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి :ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం,డిసెంబర్12, ప్రభాతవార్త



ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా ఎన్.సి.డి అండ్ ఆర్.బి.ఎస్.కె అధికారి డా.టి.జగన్ మోహనరావు అన్నారు. చిలకాం గ్రామంలో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సంచార చికిత్సా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. చికిత్సా వివరాలు రికార్డులో పరిశీలించారు. బిపి, షుగరు మొదలగు దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం ఏమేరకు ఉంటుందో వైద్య పరీక్షల నివేదికలు పరిశీలించి హెచ్చు, తగ్గులు ఉన్నవారిని మందులు వేసుకున్న తీరు, ఆహార నియమావళిపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ కె.కీర్తి, ఎపిడెమిక్ ఈఓ వాసుదేవరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు : పశువైద్యాధికారిణి గాయత్రి



వేపాడ, డిసెంబరు 12, ప్రభాతవార్త

విశాఖ గ్రామీణ బ్యాంకు ద్వారా పాడి రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు చేసినట్టు మండల పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధి, పాల ఉత్పత్తి పెంపుతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన పశు కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద శుక్రవారం మండలంలోని పాడి రైతులకు ఋణాలు మంజూరు చేశారని తెలిపారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పాడి రైతులు తక్కువ వడ్డీ రేటుతో సులభంగా రుణాలు పొందుతున్నారని సూచించారు. బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ గోకాడ అరుణ్ గోపాల్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేతో రోగాలు మాయం..

కొమరాడ,డిసెంబర్ 12, ప్రభాతవార్త



ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంతో రోగాలకు చెక్ పెట్టవచ్చునని కొమరాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రమేష్ అన్నారు. శుక్రవారం గుణదతీలేసు గ్రామ పంచాయతీ పరిధిలో గల బిన్నిడి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలోనే కాకుండా ఇంటి వద్ద కూడా నిల్వ నీరు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే రోగాలు దరిచేరమన్నారు. మీరు నిల్వ ఉన్నచోట దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుందని తద్వారా జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ కోటమి నాయకులు బలరాం శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులను ఆదుకున్న రెడ్ క్రాస్ సొసైటీ



శృంగవరపుకోట,డిసెంబర్12,ప్రభాతవార్త

మండలంలోని తిమిడి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన కారుకొండ రాముకు చెందిన తాటాకుల ఇళ్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో కుటుంబం సర్వం కోల్పోయింది. ఈసమాచారం తెలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం జిల్లా ఎస్.కోట బ్రాంచ్ చైర్మన్ డా.వరలక్ష్మీ,వైస్ చైర్మన్ ఎ.మల్లేశ్వరరావు, మెంబర్ డి.సూర్యారావు శుక్రవారం తిమిడి గ్రామానికి చేరుకుని బాధితులకు వంట పాత్రలు, రగ్గు పంపిణీ చేశారు. అలాగే ఒక నెలకు సంబంధించి నిత్యావసర సరుకులు అందజేస్తామని వారు బాధితులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ బి.స్వామినాయుడు, మాజీ సర్పంచ్ రవిశంకర్ రెడ్ పాల్గొన్నారు.

## సహకార సంఘ ఎన్నికల్లో సత్తా చాటాలి.. దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు

చీపురుపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



రానున్న జిల్లా కోపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో చీపురుపల్లి నియోజకవర్గం నుంచి సత్తా చాటాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికినాయుడు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పిఎసిఎస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్లు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 పిఎసిఎస్ ల పాలన చీపురుపల్లి మండలంలో ఉందన్నారు. రానున్న సహకార సంఘాల ఎన్నికల్లో 15 పీఏసీలను దేశం పార్టీ కవిత్వం చేసుకొని సహకార బ్యాంకు ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. ఇప్పటినుండి ఎన్నికలకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని విజయాన్ని సాధించుటకు కృషి జరపాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, విసనగిరి శ్రీనివాసరావు, కోట్ల మోతిలాల్ నాయుడు, మేరకు ముదుదాం సన్యాసినాయుడు, గొర్ల మండలం వన్నె సన్యాసినాయుడు, తుమ్మగంటి సూర్య నాయుడు, పాల్గొన్నారు.

## చందులూరులో స్నేహ స్వచ్ఛంద సేవ సంస్థ రగుల వితరణ



లక్కవరపుకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఎల్ కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్.కోటకు చెందిన స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ వారు శుక్రవారం ఉదయం పాఠశాల నైట్ వాచ్మెన్ రమణ, ఆయా పైడమ్మ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ చేతుల మీదుగా చలికాలం దృష్టిలో పెట్టుకుని వారికి రగ్గులను పంపిణీ చేశారు. వీరి గురించి చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు డా.పొట్నూరు శ్రీరాములు స్నేహ సంస్థ అధ్యక్షులు అట్లూరి వెంకట్రావు కార్యదర్శి మంథ సుబ్బారావులకు వీరిగురించి తెలియజేసిన వెంటనే వారు స్పందించి ఈ రగ్గులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శివరామకృష్ణ స్నేహ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదములు తెలియజేశారు.

## వేపాడ బిఎంగా ఎర్నిబాబు నియామకం

వేపాడ, డిసెంబరు12, ప్రభాతవార్త



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వేపాడ బ్రాంచ్ మేనేజర్‌గా వి.ఎర్నిబాబు బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఎస్.కోట నుండి బదిలీపై వేపాడకు వచ్చారు. వేపాడలో బిఎంగా పనిచేసిన జిబి రవి కిరణ్ పదోన్నతి పై అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. ఎర్నిబాబు శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ బ్రాంచ్ పరిధిలోని ఖాతా దారులందరికీ మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని అందుకు మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## శంబర ఆలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

మక్కువ డిసెంబర్ 12 ప్రభాతవార్త:



సంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానాలను పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. చదురు గుడి, వనం గుడి అమ్మవార్లను ఆమె దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం సబ్ కలెక్టర్కు దుస్సాల్వతో ఆలయ అధికారులు సత్కరించిఅమ్మవారి ఫోటోను బహూకరించారు. అమ్మవారి ఆలయ చరిత్రను స్థానిక ఈవో శ్రీనివాసును ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నైదాన చిన తిరుపతిరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర గిరిజన జాతరగా సంబర పోలమాంబ సంబరాన్ని ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిపించాలని అట్టి విధంగా ఇప్పటినుండే కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ చరిత్ర సోషల్ మీడియాలో ప్రచారం అయ్యేంతగా జాతర జరగాలన్నారు.అమ్మవారి చరిత్ర అర్థమయ్యేటట్లు ఆలయ గోడల పైన అమ్మవారి చరిత్ర బొమ్మలు లిఖించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ, తహసిల్దార్ భరత్ కుమార్, ఎంపీడీవో ఎన్ అర్జునరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



పార్వతిపురం, డిసెంబర్13, ప్రభాతవార్త:

ఎన్సిపిఎల్ వంటి పెద్ద కంపెనీ ద్వారా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని పుట్టూరు గ్రామంలో ఎన్సిపిఎల్ కంపెనీ ఆధ్వర్యాన సిఎస్ఆర్లో భాగంగా అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ ఎన్సిపిఎల్ జిల్లాకు ఆరు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అందులో నాలుగు కేవలం మన నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి నాయకులు, ఎన్సిపిఎల్ కంపెనీ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గరివిడి డిసెంబర్,12 ప్రభాతవార్త



గరివిడి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ నేతృత్వంలో శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగ పాఠశాలలో శుక్రవారం వికలాంగ విద్యార్థుల సమక్షంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేకు కట్ చేసి వేడుకలను ఆనందకర వాతావరణంలో నిర్వహించారు. క్రిస్మస్ ప్రాధాన్యతను ఫాస్టర్ దాసుబాబు వివరించారు. క్రీస్తు లోకానికి దేవుడని ఆయన్నారు. కార్యక్రమంలో కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, కొండపాలెం 4 ఎంపిటిసి ప్రతినిధి బొంపల్లి వెంకట రావు, మాజీ ఉప సర్పంచ్ సాగి భాస్కరరాజు ,చర్చ్ కార్యదర్శి వై.ప్రసాదరావు, కోశాధికారి కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు బాబి, కెకె కిరణ్ కుమార్, నతానీల్, సండే స్కూల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.

## పక్షపాతంతో వైసిపి వారికి ఇండ్లకు అడ్డుకట్ట



రామభద్రపురం, డిసెంబర్,12 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల నాయుడు వలస గ్రామస్తులు ఈదినం ఎంపిడివో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైసిపి వారి ఆరోపణ ఎంపిడివో దరఖాస్తు సమర్పిస్తూ 106 ఇల్లు మంజూరు కాగా 32 రెండు మంది టిడిపి వారు ఇండ్లకు జియో టాపింగ్ చేశారు వైసిపి వారికి మిగతా ఇండ్లకు జియ టాపింగ్ చేయలేదని ఆరోపణ సర్పంచ్ నడిమింటి లక్ష్మి మిగతా భాధిత ప్రజలు ఎంపిడోవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు ఇలాంటి పక్షపాతం ఎవరు చేయకూడదని వైసిపి పార్టీ కుటుంబకులకు తక్షణమే న్యాయం వినతిపత్రం అందించారు. ఈ ధర్నా సర్పంచ్ లక్ష్మి గ్రామస్తులు హాజరు అయ్యారు.

## నేడు జాతరపై సమీక్షా సమావేశం :హాజరుకానున్న మంత్రి గుమ్మిడి

మక్కువ డిసెంబర్ 12 ప్రభాతవార్త:



మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత రాష్ట్ర ప్రభుత్వ జాతరగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి 2026 సంవత్సరం జాతర మహోత్సవములు సిరిమాను సంబరాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా వారి సమక్షంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం పోలమాంబ అమ్మవారి ఆలయం చదురుగుడి ప్రాంగణంలో జరుగుతుందని ఆలయ కార్య నిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు.

## సాయి గౌతమి హైస్కూల్‌కు అరుదైన గౌరవం..జాతీయ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక

గజపతినగరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని మధుపాడ గ్రామంలో గల సాయి గౌతమి హైస్కూల్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదుకు చెందిన ఈడు...టెక్ అండ్ బ్రెయిన్ ఫీడ్ అనే ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో అందజేసే నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డుకు స్థానిక సాయి గౌతమి హైస్కూల్‌ను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆ హైస్కూల్ ప్రిన్సిపల్ ఎస్.ఎస్.నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సంస్థలు నడుపుతూ, ఉత్తమ విలువలతో కూడిన ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్ అందిస్తున్న స్కూళ్లను ఈ అవార్డుకు ఎంపిక చేస్తారని, అందులో భాగంగా తమ హైస్కూల్ ఆ గుర్తింపుని పొందడంతో ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డును శుక్రవారం హైదరాబాదులోని హైటెక్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అందుకున్నట్లు తెలిపారు. తమ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఇంతటి గౌరవం దక్కిందని ప్రిన్సిపల్ ఎస్.ఎస్.నాయుడు ఆనందం వ్యక్తం చేశారు.

## కలెక్టరేట్‌కు వెళ్లకుండా అంగన్వాడీల నిర్బంధం అన్యాయం

సాలూరు, డిశంబర్ 12, ప్రభాతవార్త



అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కు వెళ్లాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కదిలి వస్తున్న అంగన్వాడి ఉద్యోగులను పోలీసులు నిర్బంధించడం అన్యాయమని సిఐటీయు నాయకులు కోరాడ ఈశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాసరావు విమర్శించారు. వారు మాట్లాడుతు జనన మరణాల నుండి ఎన్నో ప్రభుత్వ సేవలు అందిస్తున్న టువంటి అంగనవాడి ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని అన్నారు.అంగన వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్దఎత్తున ఆందోళన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అంగన్వాడి యూనియన్ నాయకులు బంగారమ్మ,శృతి,దేవరత్నం, జ్యోతి, తెరీసమ్మ పాల్గొన్నారు.

## ఇంచార్జీ ఎంపీపీగా సింగిరెడ్డి భాస్కరరావు బాధ్యతలు స్వీకరణ



బాడంగి,డిశంబర్ 12, ప్రభాతవార్త

బాడంగి మండల ఇంచార్జీ ఎంపీపీగా సింగిరెడ్డి భాస్కరరావు శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. వైసీపీ ఎంపీపీ గౌరి, వైస్ ఎంపీపీ రమేష్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటించిన తర్వాత పంచాయతీ రాజ్ శాఖ ఎంపీపీ వైస్ ఎంపీపీ తొలగిస్తున్నట్లు జీవో జారీ చేసింది.ఇంచార్జీ ఎంపీపీగా బాధ్యతలు సీకరణ చేయాలని ఆదేశించడంతో సింగిరెడ్డి భాస్కరరావు ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీ లు శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై సేకరించిన కోటి సంతకాలు నిరశన ర్యాలీకి తరలిరావాలి

గరివిడి డిసెంబర్,12 ప్రభాతవార్త



రాష్ట్రంలో 17 ప్రభుత్వ కళాశాలలను కూటమి సర్కారు ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాలు ప్రతులతో ఈ నెల 15న విజయనగరంలో చేపట్టిన నిరశన ర్యాలీకి ప్రజానీకం తరలి రావాలని జిల్లా వైకాపా అధ్యక్షుడు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. గరివిడి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో గరివిడి, గుర్ల మండలాల వైకాపా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి సర్కారు పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందకుండా, పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య పొందకుండా చేయడం దారుణ మన్నారు. గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాస రావు, మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయుడు, వైకాపా యువ నేత డాక్టర్ బొత్స సందీప్, యువ నాయకురాలు డా.బొత్స అనూష, కెవి సూర్యనారాయణ రాజు, గుర్ల మండల వైకాపా అధ్యక్షుడు పొట్నూరు సన్యాసి నాయుడు, వైఎస్సార్ నాయకులు పి.కుమార్,బెల్లాన వంశీకృష్ణ, యలకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు గణేష్ ఎంపిక



నెల్లిమర్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల విద్యార్థి బి.గణేష్ రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని కస్తూరి తెలిపారు. చింతపల్లి బీచ్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో గణేష్ మంచి ప్రజలు కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 19 నుంచి రెండు రోజులు పాటు బాపట్ల సూర్యలంక బీచ్ లో జరుగుతాయని ఆమె తెలిపారు. ఆ పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కస్తూరి, ఫిజికల్ డైరెక్టర్లు ధర్మారావు, మహేశ్వరరావు, ఉపాధ్యాయులు గణేష్‌ను అభినందించారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్.. కేసుల పరిష్కార వేదిక..

గజపతినగరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణలో భాగంగా శనివారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెజిస్ట్రేట్ ఏ.విజయ్‌రాజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కక్షిదారులు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఇది చక్కని అవకాశం అని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాజీయే రాజమార్గమని, పంతాలకు, పట్టింపులకు పోకుండా కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనీ సూచించారు.




## నూతనంగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్‌కు ఘన సత్కారం

**అరకులోయ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త**



నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్‌లను శుక్రవారం అరకు పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ జి గోపాల్ ఘనంగా సత్కరించారు. అరకు సర్కిల్ పరిధి లోని అరకులోయ మండలం నుండి 12 మంది, డుంబ్రిగుడ మండలం నుండి 8 మంది, అనంతగిరి మండలం నుండి 4 గురు మొత్తం 24 మంది నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో సర్కిల్ కార్యాలయం లో సర్కిల్ సీఐ ఎల్ హిమగిరి, ఎస్ఐ జి గోపాల్ రావు లు నూతన కానిస్టేబుల్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐలు మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఉన్న యువతి, యువకులు నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. చెడు మార్గాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును పొందాలన్నారు. ప్రభుత్వం అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉజ్వల భవిష్యత్తుతో తల్లి, దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గా ఎంపికైన వారి కుటుంబ సభ్యులు, అరకులోయ ప్రధానోపాధ్యాయుడు తాంగుల మోహన్ రావు, రామారావు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్లకు కట్టబెడితే సహించం సిపిఐ పార్టీ జాతీయ నాయకులు: జేవి సత్యనారాయణమూర్తి

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి పేరుతో ప్రైవేటు కంపెనీల కార్పొరేట్లకు అప్పచెపితే సహించబోమని సిపిఐ పార్టీ జాతీయ నాయకులు: జేవి సత్యనారాయణమూర్తి హెచ్చరించారు. అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం మోదకొండమ్మ గుడి వద్ద సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ జాతీయ సమితి నాయకులు జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి పేరుతో ప్రైవేటు కంపెనీల కార్పొరేట్లకు అప్పచెపితే సహించబోమని పి పి పి పేరుతో జరుగుతున్న ప్రైవేటీకరణను ఆపాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతుంటే వాటిపై మాట్లాడకుండా పార్లమెంటులో అనవసరమైన చర్చ జరుగుతుందని, ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగము మారుస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారని, భారత రాజ్యాంగం మార్చి మనుధర్మం ప్రజలకు రుద్దే కుటీలో ప్రయత్నాలు చేస్తున్నారని వారన్నారు. అదేవిధంగా ఇండిగో విమానాయ సంస్థ రద్దు చేస్తూ సామాన్య ప్రజానీకానికి అనేక ఇబ్బందులు పెడుతున్నారని, మరియు ఆదివాసీ ప్రాంతంలో ఖనిజ సంపద దోచుకొని పోవడానికి , మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను చంపుతున్నారని, మావోయిస్టు అగ్రనేత హిడ్మా ను కూడా పట్టుకొని హత్య చేశారని ఇది కేవలం ఆదివాసి ప్రాంతం అడవులన్నీ అంబానీ, అదానికి కట్టబెట్టడం కోసమే ఇలాంటి అత్యలు కొనసాగిస్తున్నారని, ఈ దేశంలో నిరుద్యోగ సమస్య, పేదవాడికి విద్య వైద్యం అందించాలని ఒక డెడ్ లైన్ పేరుతో ప్రభుత్వ పాలన సాగిస్తే మంచిది తప్ప ఆదివాసులను అడవుల నుండి గెంటివేయాలనే కుటిల ప్రయత్నాలు మానుకోవాలి. ఏ ప్రభుత్వమైనా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి నాయకులు బాలేంపల్లి వెంకటరమణ, సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు, కుంజ రామ్మోహన్, కూడా రాధాకృష్ణ, కుమార్, సింహాచలం,రాజు బాబు, అమర్. వివిధ మండలాల నుండి సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ అమ్మ భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కల్పవల్లి పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు డోకులూరు వాస్తవ్యులు కీర్తిశేషులు తమర్భ సింహాచలం నాయుడు భార్య కాంతమ్మ వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు మరియు ఆలయ కమిటీ చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు చంద్రమోహన్ కుమార్ పలాసి రమణమ్మ తమ్మరబ యమునా కుమార్ మోద స్వరూప జంపారంగి సత్తిబాబు కిల్లు వరలక్ష్మి అమ్మవారి సేవకులు పి సత్యవతి డిపి వెంకటలక్ష్మి ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## బస్కి లో ఉత్సాహంగా మెగా బి పి ఎల్ టోర్నమెంట్

**అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని మారుమూల బస్కి పంచాయతీ కేంద్రంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరుగుతుంది. ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్ ప్రారంభించిన ఈ మెగా టోర్నమెంట్ నియోజకవర్గ స్థాయిలో జరుగుతుంది. శ్రీ శ్రీ శ్రీ రామ ఉయ్యాల పండుగ సందర్భంగా సంక్రాంతి ప్రత్యేకంగా టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. బి.పి.ఎల్ మెగా టోర్నమెంట్ గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరుగుతుండగా, విజేతలకు టోర్నమెంట్ చివరి రోజున బహుమతులను అందజేయనున్నారు.

## కిల్లోగుడ పి హెచ్ సిని సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం


**అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగూడ మండలం కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం సందర్శించారు.పి హెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ కుమార్ రత్నం, డాక్టర్ నజీ ముల్లలు పి హెచ్ సీ ని సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాంను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం సాయిరాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వార్డులను పరిశీలించారు. అలాగే ఆసుపత్రి లో ప్రాంగణం మొత్తం పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని ఈ సందర్భంగా సూచించారు. గిరిజన ప్రాంతంలో చలి తీవత్ర ఎక్కువ ఉండటం వలన ప్రజలు కు సలహాలు, సూచనలు అందివ్వాలన్నారు. అదేవిదంగా రోగులు తో ప్రత్యేకంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి కి కొత్త అంబులెన్సు ను కోరగా ఈ సమస్యను ఎస్ టి కమిషన్ చైర్మన్ కు వివరించి, తన వంతు పరిష్కరిస్తాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరులు, మోహన్ దాస్ పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలిపంజా

- పడిపోతున్న ఉష్ణోగ్రత - చలికి వణుకుతున్న మన్యం ప్రజలు
- ఐస్‌లా గడ్డ కడుతున్న మంచునీరు - పడిపోయిన ఉష్ణోగ్రత
- అరకువ్యాలీ: 3.9 ఉష్ణోగ్రత: జి.మాడుగుల:3.2 ఉష్ణోగ్రత: డంబ్రిగూడ:3.6 అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు



**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ రాజు జిల్లా ఏజెన్సీలో గణనీయంగా చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రత పడిపోవడంతో ఏజెన్సీలో ఉన్న ప్రజలు గజ గజ వణుకుతున్నారు. ఏజెన్సీలో గత రెండు రోజులుగా చలి తీవ్రత ఎక్కువైంది.పాడేరు మండలం సంగోడి పరిసర ప్రాంతాల్లో చలి తీవ్రత కారణంగా చెట్టు నుంచి కారి మంచు నీరు ఐస్ ముక్కల్లా గడ్డ కట్టాయి.పొలాల్లో ధాన్యం తడకుండా ఉండేందుకు టార్పాలిన్‌పై మంచు కురవడంతో నీరు అంతా గడ్డ కట్టి ఐస్ లా మారాయి. జి.మాడుగుల మండలం సోలభం గ్రామ పొలాల్లో చలి మంచు నీరు ఐస్ ముక్కల్లా గడ్డకట్టాయి. ఏజెన్సీలో ఎముకలు కొరికే చలి వేస్తూ ఉండటంతో ప్రతిరోజు సాయంత్రం అయితే చాలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ప్రజలు చలికి భయపడుతున్నారు. ఏజెన్సీలో మధ్యాహ్నం మూడు గంటల నుంచే చలిగాలులు వీస్తూ చలి ప్రారంభం అయి ప్రజల్లో వణుకు పుట్టిస్తుంది.సాయంత్రం అయితే చాలు మన్యంలో ఉన్న ప్రతి ఒక్కరు జర్కినీలు,స్వెట్టర్లు ధరించి ప్రజలు వారి దినసరి పనుల నుంచి బయటకు వచ్చే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.మన్యంలో వారి స్తోమతకు మించి హీటర్,లేదా బొగ్గులు పొయ్యి పెట్టుకొని ఇళ్లలో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఏజెన్సీలో రాత్రి అయితే ఎక్కడ చూసినా చలి మంటలు వేసుకుంటూ ప్రజలు శరీరాలను వేడిచేసుకునే పరిస్థితులు ఉన్నాయి. రాత్రి పూట లేదా ఉదయం పూట బయటకు వస్తే చేతులు,కాళ్ళు చలికి తిమ్మిర్లు ఎక్కుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.చలి తో పాటు రాత్రి పది గంటల నుంచి మంచు కురవడం ప్రారంభం అయి ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు కురుస్తూ ఉండటంతో వాహన చోదకులకు రోడ్డు క్లియరెన్స్ లేక ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఈ మాత్రం మంచులో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలకు గురికావలసి వస్తుంది. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా ఉష్ణోగ్రత దారుణంగా పడిపోతూ వస్తుంది.ఏజెన్సీలో ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్ కు పడిపోతూ వస్తుండటంతో చలి తీవ్రత ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ నీ ప్రతి రోజు మంచు కమ్మేస్తూ ఉండటంతో మంట ప్రజలకు అలవాటుగా ఉన్నా ఏజెన్సీలో ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు వచ్చిన పర్యాటకులకు మాత్రం చలి..కురుస్తున్న మంచు దృశ్యాలు ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. అల్లూరి జిల్లా ఏజెన్సీలో శుక్రవారం నమోదు అయిన ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏజెన్సీలో సింగిల్ డిజిట్‌కు అత్యల్పంగా పడిపోయిన ఉష్ణోగ్రత నమోదు మండలాలు: అరకు వ్యాలీ లో 3.9 అత్యల్ప డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా డుంబ్రిగూడ 3.6,జి.మాడుగుల 3.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట లో5.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 6.7, ముంచంగిపుట్టు 4.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 7.1 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యల్పంగా నమోదు అయ్యాయి.చింతపల్లి 6.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు 11.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వై.రామవరం 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మారేడిమిల్లి 9.4,రాజవొమ్మంగి లో 12.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా చింతూరు లో 13.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా అడ్డతీగల లో13.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా ఎటపాక 13.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా రంపచోడవరం 13.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి.ఈ చలికాలం సీజన్ పూర్తయ్యే లోగా ఉష్ణోగ్రత మరింత పడిపోయి జీరో ఉష్ణోగ్రత నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా చలి తీవ్రత కారణంగా పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామంలో వృద్ధురాలు మృతి చెందినట్టు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లిమెట్లలో రగ్గులు పంపిణీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల గ్రామ రామాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ధానధర్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తాము సూరిబాబు 20 గిరిజన కుటుంబాలకు రగ్గులను పంపిణీ చేశారు. చలితీవ్రత పెరుగుతున్నా రీత్యా మండలంలో 100 కుటుంబాలకు రగ్గులు అందించనున్నామన్నారు.కార్యక్రమంలో తాము సూరిబాబు,బొరగా రామ కృష్ణ, ఈకా ఆదినారాయణ,ఈకా గాంధీ, శ్రీను, తాము రాము, మిరియాల బాబూరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటీ 48 లక్షల వ్యాయంతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**గూడెం కొత్త వీధి డిసెంబర్ 12, ప్రభాతవార్త**



ఎన్నో రోజుల కల నేటికి నెరవేరిన వేళ, తారు రోడ్డు లేక ఆ గ్రామాల బాధలు వర్ణనాతీతం . నేడు ఆ గ్రామాలకు రెండు కిలోమీటర్ల తారు రోడ్డు మంజూరు కావడంతో పరిసర గ్రామాల ప్రజలు ఆనందానికి అవధులు లేవు.మండలంలోని గూడెం కొత్త వీధి పంచాయతీ పరిధిలోని చేరుకుంపాకల గ్రామానికి ఎట్టకేలకు తారు రోడ్డుకు నోచుకుంది.సుమారు 1.48 కోట్ల వ్యయంతో గూడెం కొత్త వీధి సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ లు నాగమణి, రాజేశ్వరి వైసీపీ నాయకులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రెండు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజేశ్వరి,నాగమణి,వైసిపి నాయకులు కృపానందం, వైసిపి మండల ఉపాధ్యక్షులు అరుణ్,యూత్ అధ్యక్షులు బాబీ,బిజెపి నాయకులు పాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమిప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ర్యాలీ

### - మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు

**కొయ్యూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈనెల 15న జిల్లా కేంద్రం పాడేరులో జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో చేపట్టనున్న భారీ ర్యాలీకి భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు పిలుపునిచ్చారు.మెడికల్ విద్యను సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మంచి నిర్ణయం తీసుకుంటే, కూటమి ప్రభుత్వం మాత్రం ప్రైవేటీకరణ విధానాన్ని తీసుకు వచ్చి సామాన్యులకు మెడికల్ విద్యను దూరంచేసే ఆలోచనలో ఉందని ఈ విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని అయన కోరారు.

## ఘాట్ రోడ్లపై రాత్రిపూట భారీ వాహనాల ప్రయాణం నిషేధం

### - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు

**పాడేరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని ఘాట్ రోడ్డు వంతెనలపై పొగమంచు పరిస్థితులు తీవ్రమయ్యే సమయంలో ప్రయాణీకుల భద్రతను దృష్ట్యా రాత్రి 10:00 గంటల నుండి తెల్లవారు ఝాము 5:00 గంటల వరకు, జిల్లాలోని అన్ని ఘాట్ రోడ్డు లపై అన్ని రకాల భారీ వాహనాలు (హెవీ గూడ్స్ వెహికల్స్) మరియు భారీ ప్రయాణిక వాహనాలు (హెవీ పాసెంజర్ వెహికల్స్) అనుమతించకుండా నిషేధిస్తున్నట్టు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు జారీ చేశారు.రాత్రి పూట వాహనాలు నిషేధం నిర్ణయానికి ప్రధాన కారణం ప్రస్తుతం జిల్లాలో ఆయా ప్రాంతంలో పొగమంచు సాంద్రత అధికంగా ఉండటం. ఘాట్ రోడ్లు/వంతెనలు స్వభావతః ప్రమాదకరమైనవి కావడంతో, పొగమంచు వలన దృశ్యమానత మరింత తగ్గి, ప్రమాదాల అవకాశం గణనీయంగా పెరుగుతుందనీ ఎస్పీ పేర్కొన్నారు. ప్రయాణీకుల భద్రత, జీవితాలను రక్షించడమే ఈ పరిమితి విధించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ఆదేశాలు ఉల్లంఘించే వారు ఎవరైనా భారీ వాహనాలు చట్టబద్ధ చర్యలను ఎదుర్కొంటాయని ఎస్పీ హెచ్చరించారు.ఈ సమయంలో ఇతర చిన్న వాహనాల డ్రైవర్లు కూడా అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని, వేగాన్ని తగ్గించాలని మరియు అవసరమైన లైట్లను ఉపయోగించాలని అయన కోరారు. ఈ నిషేధం ప్రస్తుత పొగమంచు పరిస్థితులు మెరుగుపడే వరకు కొనసాగుతుందనీ ఎస్పీ స్పష్టం చేసారు. ఇంకా వివరాలు అవసరమైన ప్రయాణీకులు సంబంధిత పోలీసు స్టేషన్లను సంప్రదించవచ్చునీ అయన సూచించారు. అన్ని ప్రయాణీకులను ఈ భద్రతా ఏర్పాటును పాటించి తమ ప్రయాణ ప్రణాళికలను తదనుగుణంగా మార్చుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో గురుకుల కళాశాల విద్యార్థి ప్రతిభ

**కొయ్యూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త**



చిత్తూరు టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ సీనియర్ మేట్ అండర్ 23 రెజ్లింగ్ పోటీల్లో కొయ్యూరు టిడబ్ల్యూ గురుకుల కళాశాల(కాకరపాడు)కు చెందిన ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థి టి.భూషణం ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. దీనితో విజేత విద్యార్థి టీ భూషణం ను, అలాగే కోచ్ అంబటి నూకరాజును కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ అచ్చన్న, పిడి ఉదయ్, ఇతర కళాశాల సిబ్బంది అభినందించారు.

## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి..

- సత్వర పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి..
- ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్: పిజిఆర్ఎస్ కు 127 అర్జీలు

**పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 127 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐటీడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐటీడిఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి తో పాటు.. పాడేరు ఆర్డీవో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్థనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని , త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు. అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని , అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని: హుకుంపేట మండలం మ్నత పంచాయతీ బొందల మామిడి గ్రామానికి చెందిన తమర్ప . శైలజ , టి . చిలకమ్మ గ్రామంలో బోరు పాడైనందున కొత్త బోరు వేయాలని, కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయనీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు

## నెల్లిమెట్ల గ్రామాన్ని పంచాయితీగా చేయాలంటూ గ్రామసభ

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



లబ్బర్తి పంచాయితీలో నెల్లిమెట్ల గ్రామాన్ని ప్రత్యేకంగా పంచాయితీ చేయాలంటూ శుక్రవారం నెల్లిమెట్ల గ్రామ రామాలయం వద్ద గ్రామసభ సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతన జరిగింది. నెల్లిమెట్ల, నెల్లిమెట్ల కాలనీ గ్రామాలను కలిపి పంచాయితీ కావాలని కోరారు. ప్రజలు తెలిపిన వివరాలను పంచాయితీ తీర్మానంలో పేర్కొన్నామని కార్యదర్శి వరహాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల సత్యవతి, పంచాయితీ కార్యదర్శి వరహాలు, వార్డుమెంబర్లు ఈకా ఆదినారాయణ, ఈకా చిన్నమ్ములు, పీసా ఉపాధ్యక్షులు తాము సూరిబాబు, పీసా కార్యదర్శి కౌసల్య, బొరగా రామకృష్ణ,వి. ఓ లీడర్ పూసం లింగమ్మ, ఈకా గాంధీ, ఈకా శ్రీను, మిరియాల బాబూరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి కిషోర్, పశువైద్య సహాయకులు వెంకటేష్, 300 మంది గిరిజనులు పాల్గొన్నారు.

## జిల్లాలో 32 నూతన పంచాయితీ భవననిర్మాణ పనులు.. డి.పి.ఓ చంద్రశేఖర్

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో 32 పంచాయితీ భవనాలు రూ. 10. 24 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని జిల్లా పంచాయితీ కె. పి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామంలో రూ. 32 లక్షలుతో చేపట్టిన పంచాయితీ భవన నిర్మాణ పనులను అయన పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని. సర్పంచ్ బొజ్జమ్మ కు తెలిపారు. పంచాయితీ భవనాల నిర్మాణంలో రూ. 20 లక్షలు రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకంలో కేంద్ర నిధులను ఇస్తున్నట్లు వెల్లడించారు. రూ. 12 ఉపాధి హామీ నిధులను అన్నారు. పంచాయితీ భవనాలు వేరని అన్నారు. పంచాయతీ భవనాల్లో సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపు రేటర్ ఉంటారన్నారు. సచివాలయ భవనాల్లో సచివాలయ ఉద్యోగులు ఉంటారన్నారు. ఇంటి పన్నులు వసూళ్ళల్లో జిల్లా రాష్ట్రంలో 27.53 శాతం ముందుందని అన్నారు. జిల్లాలో 13.56 కోట్లకు రూ. 3.90 కోట్ల వసూలు జరిగిందన్నారు. ప్రతీ మండల కేంద్రాన్ని మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో అభివృద్ధి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ మండల కేంద్రంలో ఒక డిప్యూటీ ఎం. పి. డి. ఓ, ప్లానింగ్ ఆఫీసర్, ఇంజనీరింగ్ ఆఫీసర్, హెల్త్ ఆఫీసర్ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్రా బొజ్జమ్మ, బొర్రా నరేంద్ర, డివిజన్ అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి మురళి, డిడి ఓ సిబ్బంది తమన్న దొర, పృద్వి, సచివాలయ ఉద్యోగులు అశోక్ కుమార్, రామరాజు, రత్నరాజు పాల్గొన్నారు.

## లాగరాయిలో త్రాగునీటి ఇబ్బందులు..

### - సమస్యను పరిస్కరిస్తామని సర్పంచ్ వెల్లడి

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో గల మన్నెదొరవీధి, కోయ దొర వీధిల్లో త్రాగునీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం భారత్ ఆదివాసీ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గుమ్మడి లోవ ప్రసాద్, పీసా కమిటీలు కలిసి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మీకి వినతిపత్రం ఇచ్చారు. జలజీవన్ మిషన్ లో నీటి సౌకర్యం కోసం పనులు చేసినా ఉపయోగపడలేదని పీసా కార్యదర్శి పాము మాధవన్ అన్నారు. జలజీవన్ పథకంలో అధికారులు సరిగా పని చేయక నీటి ఇబ్బంది వచ్చిందని సర్పంచ్ అన్నారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ గణలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల గణలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి మురళి, భారత్ ఆదివాసీ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గుమ్మడి లోవప్రసాద్, గోకిరి గంగరాజు, పీసా కార్యదర్శి పాము మాధవన్, ఆదివాసీ జె. ఏ సి కమిటీ సభ్యులు గుమ్మడి లోవరాజు, పూసం శివ పాల్గొన్నారు.